

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 220, పేజీలు : 12 వెల : 6.50


కేసులన్నీ చట్టపరంగా ఎదుర్కొంటా: ఉదయనిధి

చంద్రుడిపై ఎకరం స్థలం రూ. 10 వేలు

5లో



## నేడు రానున్న బైడెన్, సునాక్, ట్రూడో, హసీనా

**దేశాధినేతలకు కనీవినీ ఎరుగని ఏర్పాట్లు**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** జి20 సమావేశాలకు భారత్ ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఢిల్లీలో ఈ సమావేశాలను ఈ నెల 9, 10 తేదీల్లో జరగనున్నాయి. జి20 సమ్మిట్ కోసం కనీవినీ ఎరుగని ఏర్పాట్లు జరుగుతున్నాయి. జి20 దేశాధినేతలకు, వారి సిబ్బందికి పలు చోట్ల వసతిఏర్పాట్లనుచేశారు. ఎవరెవరికి ఎక్కడెక్కడ వసతిఏర్పాటుచేశా రంటే.. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సమా ≫2



## భద్రతా వలయంలోకి దేశ రాజధాని

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జి20 శిఖరాగ్రసదస్సుకు దేశ రాజధాని నగరం భద్రతా వలయంలోకి వెళ్లింది. 9,10 తేదీల్లో జరిగే ఈ సదస్సుకు ప్రపంచదేశాలనుంచి మొత్తం 40మందికిపైగా అధినేతలు, అత్యంత ప్రముఖులు, ప్రతినిధులు హాజరవుతున్నారు. ఢిల్లీ ≫2



గురువారం జకార్తాలో జరిగిన ఆసియాన్-ఇండియా సదస్సులో వివిధ దేశాధినేతలతో ప్రధాని మోడీ

# ఇది ఆసియా శకం

## ఆసియాన్-ఇండియా సదస్సులో ప్రధాని మోడీ

### పరస్పర సహకారానికి పన్నెండు సూత్రాలు

**జకార్తా, సెప్టెంబరు 7:** ఈ శతాబ్దం ఆసియా శకమని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. నియమాల ఆధారిత కొవిడ్ అనంతర ప్రపంచ క్రమాన్ని నిర్మించాలని పిలుపునిస్తూ స్వేచ్ఛాయుత ఇండో, పసిఫిక్ పురోగతి, గ్లోబల్ సౌత్ గొంతుకను పెంచడం అందరి ఉమ్మడి ప్రయోజనాల కోసమే నని వ్యాఖ్యానించారు. ఇండోనేషియా రాజధాని జకార్తాలో నిర్వహించిన ఆసియాన్, భారత్ సదస్సుతోపాటు తూర్పు ఆసియా సదస్సులో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు. ఆసియాన్ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నందున 10 దేశాల ఆసియాన్ కూటమిని వృద్ధికి కేంద్రంగా అభివర్ణించారు. భారత్ ఇండో పసిఫిక్ ఇనిషియేటివ్‌లో ఆసియాన్ ప్రముఖ స్థానాన్ని కలిగి ఉందన్నారు. భారత్ యాక్ట్ ఈస్ట్ పాలసీకి మూల స్తంభంగా పేర్కొన్నారు. ఆసియాన్ కేంద్రీయతకు, ఇండో పసిఫిక్‌పై దాని వైఖరికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు పునరుద్ఘాటించారు. డిజిటల్ పరివర్తనం, వాణిజ్యం, ఆర్థిక ఒప్పందాల పరంగా ≫2

## కీలక ఆలయాలకు

# ప్రత్యేక భద్రత

**● విజయవాడలోని దుర్గామల్లేశ్వర దేవస్థానం అభివృద్ధి పనులకు రూ. 75 కోట్లు ● శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు రూ. 75 కోట్లు: సిఎం జగన్**




**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని కీలకాలయాలకు ప్రత్యేక రక్షణను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. దేవాలయాల ఆస్తుల పరిరక్షణ కోసం ఎండోమెంట్స్ యాక్ట్‌కు సవరణ చేసేందుకు చర్యలు తీసుకుంది..దేవాదాయ చట్టం సెక్షన్ 83లో మార్పులు చేర్పులతో దేవాలయ ఆస్తుల పరిరక్షణ జరుగుతుంది.దేవాలయాల భూములు ఆక్రమణలను అడ్డుకోవడం కోసం రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసారు. ఆలయాల్లో మౌలిక వసతులను కల్పించడంతో పాటుగా, భక్తులతో పాటుగా వివిధ దేశాలకు చెందిన పర్యాటకుల ఆకర్షించే దిశలో కార్యచరణను సిద్దం చేసింది. ఇందుకు సంబంధించి దేవాదాయ శాఖ అధికారయంత్రాంగం సమాచారాన్ని అనుసరించి ముఖ్యమంత్రి రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధి, భద్రత, భక్తుల సౌకర్యం కోసం ప్రత్యేక ఆదేశాలను జారీ చేసారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయంలో ఆలయాల అభివృ ≫2

# కిలో టమాటా రెండున్నర!

## కర్నూలు టోకు మార్కెట్‌లో ధరలు భారీగా పతనం

### గిట్టుబాటుకాకపోవడంతో రోడ్డుపై పారబోస్తున్న రైతులు



**ప్యాపిలి సెప్టెంబరు7, ప్రభాతవార్త:** మొన్నటి వరకు ధరల మోతను మోగించిన టమాటా ప్రస్తుతం రైతులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. పంట దిగుబడి సరిగ్గా లేనప్పుడు కిలో రెండు వందల రూపాయలు దాటిన టమాటా ప్రస్తుతం విస్తారంగా పండిన పంట చేతికి వచ్చే సమయంలో ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. కనీసం పంట కోత ఖర్చులు కూడా రాని పరిస్థితి నెలకొంది. కర్నూలు జిల్లాలోని పలు హోల్‌సేల్ మార్కెట్‌లలో టమోటాను కొనేవారే కరవయ్యారు. దీనితో 30 కేజీల బస్తా 80 రూపాయలు పలికింది. కనీసంతమకు రవాణాఖర్చులుకూడా రావడం లేదని రైతులు వాపోయారు. ప్యాపిలి వద్ద ≫2

## శేషాచలం నడక మార్గంలో

# మరో చిరుత బందీ

### జూపార్కుకు తరలింపు



**తిరుమల, సెప్టెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అటవీ ప్రాంతంలో కాలినడకమార్గంలో భక్తులను భయపెడుతున్న చిరుత పులుల పట్టివేతకు మొదలుపెట్టిన ఆపరేషన్ చిరుత కొనసాగుతోంది. కాలినడక మార్గాలతోబాటు ఘాట్‌రోడ్డు ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న చిరుతలను గుర్తించి పట్టి ≫2


ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా, నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా.. స్టాంప్స్& రిజిస్ట్రేషన్ వ్యవస్థకు ఆధునిక సాంకేతికతను జోడించి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం...



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

# ఆన్‌లైన్‌లో స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ సేవలు

ఆధునిక సాంకేతికతతో కార్డ్ ప్రైం సాఫ్ట్‌వేర్, ఈ-స్టాంపింగ్,
గ్రామ/వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలతో ప్రజలకు మరింత సులభతరమైన రిజిస్ట్రేషన్ వ్యవస్థ..
పైలట్ ప్రాజెక్టుగా ఇప్పటికే 23 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో సేవలు అందుబాటులో.. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా సేవలు..

**కార్డ్ ప్రైం ద్వారా సులభతరమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియ..**

- రిజిస్ట్రేషన్ దస్తావేజులు ఇకపై ఆన్‌లైన్ ద్వారా సమర్పించే వెసులుబాటు..
- కార్డ్ ప్రైం అప్లికేషన్ ద్వారా వినియోగదారులు తమ దస్తావేజులు తామే స్వయంగా రూపొందించుకోవడంతో పాటు రిజిస్ట్రేషన్ ఛార్జీలు సైతం సొంతంగా కాలిక్యులేట్ చేసుకుని ఆన్‌లైన్ ద్వారా చెల్లించే సదుపాయం...
- అనుకూలమైన సమయాల్లో రిజిస్ట్రేషన్ టైం స్లాట్ బుక్ చేసుకునే సౌలభ్యం.. వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి .. ఈ-సైన్ సౌకర్యంతో డాక్యుమెంట్స్‌కు మరింత భద్రత..
- ఎటువంటి అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ..
- వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే రెవెన్యూ రికార్డుల్లో పేరు మార్పు..
- ఆధునిక సాంకేతికత వినియోగం ద్వారా ఫోర్జరీ, నకిలీ డాక్యుమెంట్ల నిర్మూలన..

**ఈ-స్టాంపింగ్‌తో వేగవంతం కానున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ..**

- స్టాంపు డ్యూటీ, ఇతర ఛార్జీలు ఆన్ లైన్ ద్వారా చెల్లించే వెసులుబాటు..
- స్టాంపుల కృత్రిమ కొరత, నకిలీలు, పాత తేదీల స్టాంపులకు చెల్లు చీటీ..
- స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ (SHCL) బ్రాంచీలు, స్టాంపు వెండార్లు, కామన్ సర్వీస్ సెంటర్లలో (CSC) ఈ-స్టాంపింగ్ సేవలు..
- రాష్ట్రవ్యాప్తంగా 2500 సెంటర్ల ద్వారా ఈ-స్టాంపుల విక్రయం..

**గ్రామ/వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు..**

- దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ/వార్డు సచివాలయాల్లో సైతం పూర్తి స్థాయిలో రిజిస్ట్రేషన్ సేవలు..
- తొలి విడతగా 1680 గ్రామ/వార్డు సచివాలయాలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా అప్ గ్రేడ్..
- త్వరలో మిగిలిన గ్రామ/వార్డు సచివాలయాల్లో కూడా సేవల విస్తరణ.. తద్వారా ప్రజల చెంతకే అన్ని రిజిస్ట్రేషన్ సౌకర్యాలు..
- ముఖ్యంగా స్టాంపు విక్రయ సేవలు, ఇ.సి (ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్), సి.సి, హిందూ మ్యారేజ్ రిజిస్ట్రేషన్ మరియు మార్కెట్ వాల్యూ అంచనా వంటి అన్ని సేవలు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి..

**అపోహలు వద్దు.. దుష్ప్రచారాలను నమ్మవద్దు...**

- రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్ ద్వారా జనరేట్ అయ్యే రిజిస్ట్రేషన్ దస్తావేజుకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ - 2000 మేరకు పూర్తి స్థాయి చట్ట భద్రత..
- అందుబాటులోకి రానున్న డిజిటల్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్.. ఫిజికల్ డాక్యుమెంట్ తో సమానంగా డిజిటల్లీ రిజిస్టర్డ్ డాక్యుమెంట్‌కు గుర్తింపు.. ఈ-సైన్ ద్వారా మరింత భద్రత..
- ఆన్‌లైన్‌లోనే డాక్యుమెంట్ ఒరిజినాలిటీ వెరిఫై చేసే అవకాశం.. ఆన్‌లైన్ వెరిఫికేషన్‌తో నకిలీ డాక్యుమెంట్లకు చెక్..
- బ్యాంకులు, ఇతర సంస్థలు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో వెరిఫై చేసుకునే సదుపాయం..
- నూతన విధానంలో అత్యంత సెక్యూరిటీ ప్రమాణాలతో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రూపొందించబడుతుంది..
- నూతన విధానంలో సాక్షులు లేకుండా రిజిస్ట్రేషన్లు అనేది పూర్తి 'అవాస్తవం'.. ఈ-ఆధార్ ద్వారా సాక్షుల సంతకాల సేకరణ 'వాస్తవం'..
- నూతన రిజిస్ట్రేషన్ విధానంలో ఫిజికల్ డాక్యుమెంట్ ఇవ్వరనేది పూర్తి అవాస్తవం.. ఫిజికల్ డాక్యుమెంట్ కావాలన్నవారికి ఈ-స్టాంప్ పేపర్ పై డిజిటల్ సిగ్నేచర్‌తో ప్రింట్ చేసి ఇవ్వబడుతుంది..




పారదర్శకతకు పెద్దపీట.. సత్వర సేవలకు రాచబాట..

శ్రీ. ధర్మాన ప్రసాదరావు, రెవెన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



గురువారం జకార్తాలో ప్రవాస భారతీయులతో ప్రధాని మోడీ

# ఇది ఆసియా శకం

ప్రధానిమోదీ ఆసియాన్ దేశాల కూటమికి 12 సూత్రాల ప్రతిపాదనను ఉంచారు. వీటితోపాటే ఆసియా దేశాల్లో విస్తరిస్తున్న ఉగ్రవాద నిర్మూలన, పూర్వోత్తర భాగస్వామ్యాలను పెంపొం దించుకునే అంశాలపై దృష్టిసారించాలని కోరారు. 20వ ఆసియాన్ ఇండియా సదస్సు జకార్తాలో నిర్వహించారు. కూటమి సెక్రటరీ జనరల్ డా.కావో కిమ్ హోర్న్ ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు. జలవనరులపై సహకారం, ఆహారభద్రత వంటి వాటిపై సదస్సులో ఏకగ్రీవ తీర్మానాలుచేసారు. ఆసియాన్ భాగస్వామ్య ప్రతినిధులతో ప్రధాని మోదీ విస్తృత చర్చలుజరిపారు. ఆసియా పసిఫిక్ ప్రాంత భద్రత, రక్షణ వాతావరణానికి ఆసియాన్ దేశాలు తమ ప్రాధాన్యతలను పెంచుకోవాలని, అలాగే ఆగ్నేయాసియా దేశాలతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని నిర్దిష్ట క్రమంలో పూర్తిచేసు కోవాలనికూడా సూచించారు. ఆసియాదేశాల్లో సహ కారం, కనెక్టివిటీ, డిజిటల్ పరివర్తన, వాణిజ్యం, ఆర్థిక ఒప్పందాలు, ఎదురవుతున్న సవాళ్లు, ప్రజలతో అనుసంధానం, పూర్వోత్తర భాగస్వామ్య ఒప్పందాలు మరింతగాపెంపొందించుకోవాలంటూ మొత్తం 12సూత్రాలను ప్రధాని ఆసియాన్ సద స్సులో వివరించారు. ఇందుకు సంబంధించి పశ్చి మాసియా యూరోప్; ఆగ్నేయాసియా ఇండియా లమధ్య ఆర్థిక కారిడార్ ఒకటి అత్యవసరమని, అన్ని దేశాలతో కనెక్టివిటీ పెంచుకోవాలని సూచిం చారు. ఇందుకోసం భారత్ అమలుచేస్తున్నడిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఆసియాన్ భాగస్వాములకు అందిస్తామని ప్రకటించారు. డిజిటల్‌భవిష్యత్తుకోసం ప్రధానిమోదీ ఆసియాన్ ఇండియా ఫండ్‌ను ప్రకటించారు. డిజిటల్‌పరివర్తన వరంగా పరస్పర సహకారం, ఆర్థిక కనెక్టివిటీని పెంచుకోవాలని సూచించారు.

12 సూత్రాల ప్రతిపాదనల్లో ప్రధాని ఉగ్రవాదంపై ఉమ్మడిగా పోరాటంచేయాలని, ఉగ్రవాదులు, సంస్థలకు సాయం అరికట్టడం, సైబర్ దాడులు వంటి వాటికి సమాచార లోపంలేకుండా సహక రించుకోవాలనిసూచించారు. ఇందుకోసం ఆసియాన్ తూర్పు ఆసియా ఆర్థికపరిశోధన సంస్థను పునరుద్ధ రించాలని, దక్షిణాదిప్రపంచం అంతర్జాతీయవరంగా ఎదురవుతున్న సమస్యలను సమిష్టిగా చర్చించి పరిష్కరించుకోవాలన్నారు. భారత్‌లో ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపించిన సాంప్రదాయ వైద్య అంతర్జాతీయ కేంద్రంలో ఆగ్నేయాసియా దేశాలు పాలుపంచుకోవాలని సూచించారు. అలాగే భారత్ అందుబాటుధరల్లో నాణ్యత కలిగిన మందులను ఔషధాలను జనౌషధి కేంద్రాలద్వారా ఎలా అంది స్తున్నదీ వివరించారు. ఉపద్రవ నివారణకోసం ఆగ్నేయాసియా దేశాలకూటమి సమిష్టిగా ముందు కువెళ్లాలని, జలవనరులపైభద్రత, రక్షణ, ఈ పరివాహకప్రాంతంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలనిసూచించారు. ఆగ్నేయాసియా దేశాలతో పాటు ఈసారి టిమోర్ లెస్టే దేశం కూడా పరిశీలక హోదాలో హాజరయింది. వచ్చే ఏడాదికాలంలో ఆసియాన్ కూటమి దేశాల్లో శాంతి, ప్రగతి, సామ రస్య వాతావరణం పెంపొందించుకునేందుకు కార్యాచరణను సమీక్షించుకోవాలని మోదీ సూచించారు.



గురువారం భోపాల్‌లో జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

# మరో చిరుత బందీ

వేయడానికి 300కుపైగా ట్రాప్ కెమెరాలు, 30వరకు బోనులు ఏర్పాటుచేసిన విషయం విదితమే. ఈ ఆపరేషన్ చిరుతలో తాజాగా బుధవారం అర్ధరాత్రి ఏడవమైలు దాటిన తరువాత ఏనుగుల ఆర్చిమధ్య అడవిలో ఏర్పాటుచేసిన బోనులో మగచిరుత బందీ అయ్యింది. దీన్ని గురువారం ఉదయం తిరుపతి ఎస్వీజంతుప్రదర్శన శాలలోని క్వారంటైన్‌కు అటవీఅధికారులు తరలిం చారు. ఇప్పటికే నెలరోజుల వ్యవధిలో ఐదు చిరుతలు బం కావడంతో వీటి కదలికలపై టిటిడి, అటవీశాఖ, పోలీసు, విజిలెన్స్ వర్గాలు నిరంతరం నిఘా ఉంచారు. ట్రాప్ కెమెరాల ద్వారా వీటి సంచారం గమనిస్తూ భద్రత సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. శేషాచలంలో వందకుపైగా చిరుతలు ఉన్నట్లు అటవీవర్గాల గణాంకాలు. అయితే కాలినడక మార్గాల్లో సంపర్కం కోసం సెప్టెంబర్ నెలాఖరు వరకు ఇవి సంచరిస్తున్నట్లు కూడా అటవీవర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో భక్తులపై దాడి చేయకుండా ఉండేందుకు గట్టి చర్యలు తీసుకున్నారు. నడచివచ్చే భక్తులకు ఊతకర్ర కూడా అందించి రక్షణగా ఆత్మస్థైర్యం కల్పిస్తున్నారు. నడకమార్గంలో చిరుతలు, ఎలుగుబంట్లు కదలికల భయంతో నడచివచ్చే భక్తుల సంఖ్య కూడా తగ్గింది.

దీనికి తోడు ప్రతిరోజూ ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకే 12 ఏళ్లలోపు పిల్ల లను అనుమతించడం, ఆ తరువాత వందమంది భక్తులను గుంపుగా పంపుతుండటం చేస్తున్నారు. నడకమార్గాల్లో చిరుతలను పట్టివేయడానికి టిటిడి కృతనిశ్చయంతో ఉంది. ఈ విషయంగా ఇప్పటికే టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, సిసిఎఫ్ నాగేశ్వరరావు, డిఎఫ్ఒ సతీశ్‌రెడ్డి, టిటిడి డిఎఫ్ఓ శ్రీనివాసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అటవీప్రాంతంలో క్రూరమృగాల కదలికలను గమనించేలా అధునాతన సాంకేతికత వినియోగిస్తున్నట్లు డిఎఫ్ఒ సతీశ్‌రెడ్డి తెలిపారు. ఎలుగుబంటి కదలికలు గత పదిరోజులుగా లేదని చెప్పారు.

అలిపిరి నడకమార్గంలో ప్రస్తుతం క్రూరమృగాల సంచారం పెద్దగా లేదని ,తిరుమలలోని స్పెషల్ టప్ కాటేజీల ప్రాంతం, ఏడవమైలు వద్ద రెండు చిరుతలు సంచరిస్తున్నట్లు ట్రాప్ కెమెరాల ద్వారా కనుగొన్నామన్నారు. వాటి సంచారంపై బోనులు ఏర్పాటుచేయడం జరిగిందని, వాటిని త్వరలోనే పట్టుకుంటామన్నారు. అయితే గతనెలలో నెల్లూరు జిల్లాకు చెందిన చిన్నారి లక్షితపై దాడిచేసి చంపితి నిన చిరుత నమూనాలు నివేదిక వచ్చిన తరువాత గుర్తించి మిగిలిన వాటిని జూపార్కులోనే ఉంచాలా. లేక అడవిలో వదలిపెట్టాలా అనేది నిర్ణయిస్తామని అటవీశాఖ వర్గాల వివరణ. గురువారం ఉదయం చిరుత బంధీ అయిన ప్రాంతాన్ని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, జెఇఒ వీరబ్రహ్మాం,డిఎఫ్ఒ సతీశ్‌రెడ్డి పరిశీలించారు. భక్తుల భద్రత విష యంలో టిటిడి పటిష్టమైన చర్యలు తీసుకుందని తెలిపారు. అటవీశాఖ వర్గాలు అనుక్షణం ఆపరేషన్ చిరుత కొనసాగిస్తోందని చెప్పారు.

# నేడు రానున్న బైడెన్, సునాక్,

వేశాలకు ఒకరోజు ముందుగానే భారత్ వస్తున్నారు. ప్రధాని మోడీతో ఆయన రేపు ప్రత్యేకంగా సమావేశమై చర్చలు జరపనున్నారు. హోటల్ మౌర్యలో బైడెన్‌కు వసతి కల్పించారు. భారత్ మూలాలు కలిగిన రుషి సునాక్ ప్రధాని హోదాలో తొలిసారి ఇండియాకు వస్తున్నారు.

43 ఏళ్ల రుషి షాంగ్రిలా హోటల్‌లో బస చేయనున్నారు. కెనడా ప్రైమ్ మినిస్టర్ జస్టిన్ ట్రూడో ప్రస్తుతం ఇండోనేషియాలో ఉన్నారు. అక్కడ జరుగుతున్న ఏసియన్ సమ్మిట్‌లో ఆయన పాల్గొంటున్నారు. ఇక్కడి నుంచి ఆయన నేరుగా ఢిల్లీకి చేరుకుని ది లలిత్ హోటల్‌లో స్టే చేస్తారు. ఇండోనేషియా పర్యటను ముగించుకుని భారత్‌కు వస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ ఢిల్లీలోని ఇంపీరియల్ హోటల్‌లో బస చేస్తారు. ఈ సమావేశాలకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరు కావడంలేదు. జి20 సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఈ సమ్మిట్‌కు చైనా అధ్యక్షుడు గైర్హాజరు కానుండటం ఇదే తొలిసారి. లి కియాంగ్ నేతృత్వంలో చైనా బృందం సమావే శాలకు హాజరుకానుంది. తాజ్ హోటల్‌లో వీరికి వసతి ఏర్పాట్లు చేశారు.

# కిలో టమాటా రెండున్నర!

టమోటాలను రోడ్డు పక్కన పడేసి వెళ్లిపోయారు. పత్తికొండ మార్కెట్‌లో కొనేవారు లేక బస్తాలు అలాగే వదిలివేశారు. మొన్నటి వరకు సెక్యూరిటీతో టమోటాల రవాణా జరగ్గా ప్రస్తుతం పట్టించుకునే వారులేకుండా పోయారు. కర్నూలులో పత్తికొండ, డోన్, ప్యాపిలిలో టమోటాలు అధికంగా విక్రయాలు జరుగుతాయి. అదేవిధంగా కడప జిల్లా మదనపల్లిలో కూడా అతిపెద్ద హోల్‌సేల్ మార్కెట్ ఉంది. సుమారు ఆరేడు నెలల క్రితం వర్షాభావ పరిస్థితుల వల్ల టమోటా పంట దిగుబడి లేకుండా పోయింది. డిమాండ్‌కు సరిపడా టమాటా ఉత్పత్తి కాకపోవడంతో ధరలు ఆకాశాన్నంటాయి. రికార్డు స్థాయిలో 250 రూపాయలకు వరకు కిలో టమా టాను విక్రయించారు. లారీలకు సెక్యూరిటీలను ఏర్పాటుచేయాల్సి వచ్చింది. అదేవిధంగా పంటచేల వద్ద రైతులు గస్తీ తిరుగుతూ టమాటాలు చోరీకి గురికాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. టమాటా పంట వేసిన చాలా మంది రైతులు లక్షాధికారులు అయ్యారు. మదనపల్లెలో ఒక రైతు సుమారు కోటి రూపాయల లాభాన్ని ఆర్జించాడు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా టమాటాను సాగుచేయడం ప్రారంభిం చారు. వర్షాలు విస్తారంగా కురియడంతో ఒక్క సారిగా పెద్ద సంఖ్యలో టమాటా ఉత్పత్తి జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని మార్కెట్‌లకు పెద్ద సంఖ్యలో టమాటా లోడ్‌లు వచ్చి చేరుతున్నాయి. అయితే ఉత్పత్తి పెరగడంతో ఒక్కసారిగా ధర పడిపోయింది. ఎంతగా పడిపోయిందంటే కనీసం కోత ఖర్చులు కూడా రైతులకు రావడం లేదు. వారం క్రితం వరకు కిలో టమాటా కనీసం 25 నుంచి 30 రూపాయలు పలికింది. అయితే బుధ, గురువారాల్లో ఒక్కసారిగా ధరలు పడిపోయాయి. ఇవి మరింతగా పడిపోయే అవకాశం ఉందని మార్కెట్‌లో వర్తకులు చెబుతున్నారు. రైతు వద్ద సుమారు రెండున్నర రూపాయలు పలుకుతున్న టమాటాను నగరాల్లో మాత్రం ఇంకా 20 నుంచి 25 రూపాయలకు విక్రయిస్తున్నారు. ధరలు పెరిగి నప్పుడు వినియోగదారులు, తగ్గినప్పుడు రైతులు నష్టపోవడం పరిపాటిగా మారింది. మధ్యదళారులు మాత్రం తెలివిగా వ్యవహరిస్తూ ఎటువంటి పరిస్థితులు ఎదురైనా సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు రైతుల పరిస్థితి అర్థం చేసుకుని పంట చేల నుంచి నేరుగా మార్కెట్‌కు సరుకును తరలించి విక్రయిస్తే కొంత ప్రయోజనం ఉంటుందని రైతులు కోరుతున్నారు.

# ఆలయాలకు ప్రత్యేక భద్రత

ద్దిని నిర్లక్ష్యం చేసిందన్నారు.రూ.400కోట్లతో విజయవాడలోని శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి,శ్రీశైల భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానాల అభివృద్ధి పనులకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.విజయవాడలోని శ్రీదుర్గా మల్లేశ్వర దేవస్దానం రూ.225 కోట్లును కేటాయిం చారు. శ్రీశైల శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి దేవస్దానం అభివృద్ధి పనులకు రూ.175 కోట్లు నిధుల కేటాయించారు.సనాతన హిందు ధర్మం యొక్క ప్రాముఖ్యతను, ప్రాశస్త్యాన్ని నేటి తెలియజేయాలనే లక్ష్యంతో అక్టోబరు నుండి మార్చి వరకు 175 6(ఏ) దేవాలయాల్లో సనాతన హిందు ధర్మ ప్రచారం చేసేదిశలో దేవాదాయశాఖ నిర్ణయం తీసుకుంది.దేవాలయాల భద్రత,అభివృద్ధికి అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో అంతర్వేదిలో రథాన్ని కాల్చివేసిన శక్తులు భక్తుల మనోభావాలను దెబ్బతీసాయన్నారు. ప్రభు త్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిం చాయన్నారు.తరువాత దశలో ఎన్నో దుశ్చర్యలకు ఈ శక్తులు పాల్పడ్డాయన్నారు.ఈ చర్యలను తమ ప్రభుత్వ సమర్ధవంతంగానే ఎదుర్కొందన్నారు. అంతర్వేదిలో నిర్దిష్ట వ్యవధిలో నూతన రథాన్ని నిర్మించామన్నారు.రామతీర్ధంలోను ఆలయ పునరు ద్ధరణ, నూతన విగ్రహాల ఏర్పాటు విషయంలోను ప్రభుత్వం సత్వర ఏర్పాట్లు చేసిందన్నారు. ఆల యాల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఎంతో అంకితభావంతో పనిచేస్తుందన్నారు.ప్రతి ఆలయం వద్ద నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భద్రతా చర్యల్లో భాగంగా సిసి కెమారాలు, ఇతర సాంకేతిక చర్యలను తీసుకుందన్నారు. నూతనంగా అందుబాటులోకి తీసుకుని వచ్చిన టెంపుల్ మెనేజ్ మెంట్ వ్యవస్థ ఆలయాల కార్యనిర్వాహణల్లోను, భక్తులకు సేవలు అందించడంలోను సమర్ధ వంతంగా పనిచేస్తుందన్నారు. ఆలయాల్లో కార్య నిర్వాహణ సజావుగా సాగేదిశలో అధికార యంత్రాంగం బాధ్యతగా వ్యవహరించా లన్నారు. నూతనంగా అమలులోకి తీసుకుని వచ్చిన వ్యవస్థను సద్వినియోగం చేసుకునే దిశలో భక్తు లకు అవగాహన కల్పించాలన్నారు.ఆన్‌లైన్ సేవ లను వినియోగించుకునే దిశలో వారికి అవసర మైన సమాచారాన్ని అందివ్వా లన్నారు.ఆన్‌లైన్ చెల్లింపులకు సంబంధించిన అంశాలపైన భక్తులను అవగతమయ్యే దిశలో సమాచారాన్ని ఇవ్వా లన్నారు.ఆలయాలను సమగ్రంగా అభివృద్ధి చేసుకోవడం వలన ఆయా ప్రాంతాల్లో మంచి అభివృద్ధిని సాధిస్తాయన్నారు.ఆలయాల అభి వృద్ధితో పాటు,ప్రసిద్ద దేవాలయాలున్న ప్రదేశాల్లో ఆధ్యాత్మికతతో కూడిన పర్యాటక అభివృద్ధి జరగాల న్నారు దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదా యాలకు, అత్యున్నత భావజాలానికి వారసత్వ సంపదలన్నారు.

వీటి విశిష్టతను కాపాడు కోవడంతో పాటుగా మరిం తగా అభివృద్ధి చేయాల్సి వుందన్నారు. ఆధ్యాతికత చింతనకు,అలౌకిభావనానంద చింతనకు ఇవి నిలయాలన్నారు. వీటి అభివృద్ధితోపాటుగా కార్యని ర్వాహణ ఎంతో ముఖ్యమన్నారు. దేవాల యాలకు సంబంధించిన సమాచారంలో పారదర్శకత ఉండా లన్నారు.ఎక్కడా అవినీతికి అవకతవ కలకు అవకాశం ఉండకూడదన్నారు.ఆలయాలకు వచ్చే ఆదాయం,అక్కడ దైవ పరమైన అన్ని సేవలు, దేవాయాల సమాచారం,ఆన్‌లైన్ సర్వీ సులు, యాత్రికులకు అవసరమైన సేవలు, దేవాలయాల ప్రొఫైల్స్,ఆస్తుల నిర్వహణ, క్యాలెండరు, అర్జిత, ఇతర సేవలు, పర్వదినాల నిర్వహణ, ఆదాయం, ఖర్చుల వివరాలు, డాష్‌బోర్డు,సిబ్బంది వివరాలు అన్నికుడా టెంపుల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలో ఉంటాయని తెలిపారు.ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు,సమాచారశాఖ అధికారులు అందించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్మోహనరెడ్డి ప్రతి దేవాలయానికి ప్రత్యేక భద్రత కల్పించాలని కీలకాదేశాలు జారీచేసారు. దేవాదాయ శాఖాధికారు లకు ఇందుకు సంబంధించి సీఎం జగన్మోహనరెడ్డి మార్గదర్శకాలను అందిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం. రాష్ట్రంలోని మొత్తం 11 ప్రధాన దేవాలయాల్లో ఆన్‌లైన్ పేమెంట్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది.భక్తులరద్దీ అధికంగా ఉండే ఆలయాల్లో ఈ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వస్తోంది.ఇదే సందర్భంగా దేవాలయాల్లో అవినీతిని నియంత్రించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన టెంపులు మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పటిష్టంగా అమలు చేస్తోంది .ఇప్పటికే ప్రారంభించిన మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ఫలితాలను అప్డేట్‌గా నివేదికల రూపంలో తెలుసు కుంటున్నారు. భక్తులు ఇ-హుండీ కానుక లను సమర్పించే అవకాశం లభిస్తోందన్నారు. ఆన్‌లైన్ పెమెంట్ వ్యవస్థను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించనున్నదన్నారు.. ఈ విష యంలో కార్యచరణ ప్రణాళిక అవసర మన్నారు.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:07/09/23

| DAY - SINGAM SERIES Dr No:203 | DAY - KUIL SERIES Dr No:203 |
|---|---|
| 1st Prize Rs.100000/- 645773 | 1st Prize Rs.100000/- 719928 |
| 2nd Prize Rs.7000/- 29023 | 2nd Prize Rs.7000/- 35128 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13585 13795 22242 51882 55824 | 06199 11905 18273 20076 60038 |
| 67199 68693 81041 89527 91628 | 65231 71936 83984 84653 86093 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2187 2568 2916 3201 3671 4045 5190 | 0890 1120 1585 3022 3351 6407 7381 |
| 7296 7897 8313 | 7547 8027 8835 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0626 0989 1894 2609 3405 3409 3717 | 0437 1204 2038 2094 3924 4453 6577 |
| 6295 8089 9282 | 6730 8577 9687 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0340 2278 3929 5165 6514 7424 9357 | 0010 2035 3435 5076 6454 7436 9107 |
| 0617 2349 3944 5167 6529 7481 9362 | 0022 2316 3601 5082 6531 7502 9494 |
| 0740 2378 4022 5269 6584 7547 9544 | 0061 2325 3860 5172 6589 7692 9526 |
| 0789 2660 4034 5296 6627 7864 9649 | 0144 2335 3935 5296 6614 7767 9545 |
| 0852 2707 4327 5477 6651 7909 9655 | 0227 2368 3965 5356 6778 7917 9604 |
| 1497 2711 4364 5652 6762 7923 9660 | 0432 2645 4121 5370 6840 7958 9660 |
| 1843 2792 4389 5734 6786 7981 9711 | 0456 2706 4163 5534 6848 7983 9768 |
| 1883 2816 4430 5916 6844 8150 9837 | 0638 2759 4348 5597 6874 8025 9807 |
| 1939 2964 4518 5985 6941 8368 9911 | 0736 2815 4523 5933 6993 8142 9883 |
| 1953 3114 4688 6038 7026 8397 9934 | 1327 2825 4587 5995 7155 8197 9891 |
| 2074 3395 4862 6165 7037 8628 | 1422 2965 4631 6166 7178 8274 |
| 2122 3421 4868 6328 7156 8730 | 1483 3094 4722 6168 7183 8294 |
| 2145 3442 5016 6332 7317 8960 | 1657 3260 4920 6220 7185 8336 |
| 2191 3739 5052 6339 7357 9049 | 1706 3333 4945 6240 7212 8581 |
| 2213 3797 5076 6373 7404 9280 | 1941 3363 4986 6392 7239 8833 |

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:07/09/23

| DAY - ROSA SERIES Dr No:203 | DAY - DEAR SERIES Dr No:203 |
|---|---|
| 1st Prize Rs.100000/- 961497 | 1st Prize Rs.100000/- 257108 |
| 2nd Prize Rs.7000/- 86512 | 2nd Prize Rs.7000/- 76593 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10857 16266 20422 27018 45141 | 11891 12268 17918 19678 21043 |
| 59352 68305 68951 69299 82859 | 29604 44174 68201 73449 77825 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0107 0875 1861 2129 2497 4483 6982 | 1536 1702 1923 2253 2361 3653 5565 |
| 7910 8651 9490 | 6095 7361 9967 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0997 1539 1573 2937 4098 6300 8243 | 0200 1035 1064 1156 3940 6395 8984 |
| 8354 8489 8617 | 9244 9698 9996 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0018 1087 2163 3790 5917 6823 8937 | 0065 1465 3015 3939 5344 7705 9548 |
| 0150 1111 2175 3900 6035 6914 9033 | 0079 1554 3107 4055 5384 7801 9580 |
| 0213 1221 2286 4135 6138 7075 9087 | 0315 1718 3128 4172 5515 8081 9622 |
| 0275 1439 2335 4555 6143 7160 9120 | 0490 1848 3222 4173 5528 8132 9653 |
| 0302 1446 2544 4613 6275 7311 9188 | 0515 1930 3228 4393 5567 8255 9671 |
| 0305 1547 2768 4663 6277 7485 9190 | 0525 1991 3234 4499 6039 8500 9697 |
| 0340 1594 2863 4699 6282 7532 9247 | 0687 2166 3239 4569 6210 8518 9726 |
| 0432 1733 3005 4781 6308 7731 9353 | 0823 2356 3399 4655 6689 8577 9747 |
| 0446 1750 3019 4983 6482 7943 9466 | 0863 2371 3430 4717 7085 8850 9802 |
| 0463 1795 3116 5211 6499 8204 9685 | 0953 2424 3464 4800 7258 8880 9986 |
| 0507 1798 3134 5248 6511 8375 | 1087 2486 3501 4830 7358 8990 |
| 0532 1839 3250 5266 6643 8550 | 1088 2528 3639 4891 7461 9096 |
| 0761 1857 3531 5328 6680 8657 | 1241 2557 3711 4939 7487 9337 |
| 0878 1981 3622 5597 6681 8663 | 1335 2697 3790 5078 7623 9417 |
| 0936 2030 3780 5643 6798 8772 | 1443 2968 3821 5277 7627 9451 |

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:07/09/23

| DAY - THANGAM SERIES Dr No:203 | DAY - VAIRAM SERIES Dr No:62 |
|---|---|
| 1st Prize Rs.100000/- 186400 | 1st Prize Rs.50000/- 681235 |
| 2nd Prize Rs.7000/- 45704 | 2nd Prize Rs.7000/- 08537 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10013 13912 18255 20480 60457 | 01486 02122 13775 17517 21366 |
| 60577 67328 67343 85667 96577 | 47856 53896 60621 66887 93123 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1566 1978 2330 2386 4190 4315 6775 | 1357 1935 2267 3106 3139 4047 4845 |
| 7678 8537 9484 | 5033 5986 9253 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0117 0316 1508 1517 2007 2987 3295 | 1452 2666 4740 4829 7023 8362 8496 |
| 6015 6229 7731 | 8844 9141 9883 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0045 1641 2699 3620 5076 6847 8528 | 0024 2097 3468 5095 6436 8160 9139 |
| 0077 1741 2727 3743 5197 7113 8764 | 0108 2214 3500 5097 6444 8174 9274 |
| 0197 1751 2749 3812 5199 7205 8835 | 0248 2356 3510 5157 6628 8227 9421 |
| 0257 1808 2765 3874 5234 7216 8873 | 0579 2458 3589 5238 6642 8304 9437 |
| 0278 1844 2946 3999 5238 7422 9060 | 0657 2514 3692 5284 6724 8426 9444 |
| 0412 1957 2968 4012 5429 7703 9458 | 0814 2536 3811 5300 6934 8452 9512 |
| 0606 1982 3030 4149 5476 7778 9673 | 1096 2544 3822 5409 7511 8495 9642 |
| 0651 2019 3089 4171 5602 7867 9756 | 1101 2589 4020 5590 7615 8540 9814 |
| 0670 2057 3117 4242 5824 7970 9901 | 1106 2655 4208 5614 7627 8670 9943 |
| 0758 2141 3136 4284 5943 8034 9917 | 1298 2710 4437 5662 7726 8842 9977 |
| 0765 2263 3412 4399 6008 8075 | 1392 2795 4488 5820 7783 8856 |
| 0871 2301 3431 4482 6200 8281 | 1520 2883 4585 5863 7915 8998 |
| 0930 2312 3441 4606 6232 8284 | 1793 2894 4616 5893 7937 9070 |
| 1193 2347 3445 4675 6610 8334 | 1825 2910 4834 6167 8044 9074 |
| 1549 2606 3491 4917 6774 8364 | 1872 3201 5022 6234 8074 9117 |

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:07/09/23

| DAY - NALLANERAM SERIES Dr No:203 | DAY - MANI SERIES Dr No:62 |
|---|---|
| 1st Prize Rs.50000/- 326914 | 1st Prize Rs.50000/- 276122 |
| 2nd Prize Rs.7000/- 99564 | 2nd Prize Rs.7000/- 08949 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02902 32167 33108 33554 77743 | 07626 07670 23815 25493 28822 |
| 79944 80181 84164 91476 91933 | 36438 36974 49336 67981 77856 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2347 5022 5509 5916 6508 6893 7451 | 0884 2825 2923 3819 4766 5189 6601 |
| 7906 9383 9450 | 6960 7656 9983 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0270 1816 4193 7926 8228 8379 8467 | 0822 1875 3047 3415 4177 4704 4825 |
| 8661 8847 9047 | 6485 7954 9440 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0054 1694 3202 4132 5498 7141 8281 | 0090 1374 2278 3766 5204 6525 8164 |
| 0148 1959 3230 4232 5552 7155 8490 | 0208 1406 2282 3820 5237 6641 8700 |
| 0208 1993 3258 4303 5672 7205 8535 | 0263 1502 2461 3844 5364 6690 8944 |
| 0485 2053 3362 4463 5762 7318 8834 | 0639 1504 2550 3865 5379 6811 9064 |
| 0535 2172 3392 4650 5875 7393 8971 | 0787 1520 2575 4097 5647 6973 9310 |
| 0675 2335 3553 4760 5921 7397 9087 | 0812 1549 2621 4383 5709 7022 9631 |
| 0750 2358 3673 5098 6022 7471 9416 | 0828 1579 2838 4462 5713 7039 9842 |
| 0833 2405 3681 5151 6475 7499 9419 | 0843 1599 3023 4477 5886 7100 9855 |
| 0910 2474 3701 5165 6563 7506 9876 | 0879 1871 3070 4509 5939 7216 9914 |
| 0999 2545 3774 5168 6630 7507 9972 | 0889 1911 3117 4593 5996 7270 9965 |
| 1136 2684 3951 5258 6749 7759 | 0956 2145 3213 4817 6262 7484 |
| 1148 2766 3960 5296 6986 7946 | 0970 2152 3237 4944 6267 7529 |
| 1177 2872 4094 5415 7000 7947 | 0975 2162 3457 5008 6285 7567 |
| 1291 2880 4120 5447 7063 7979 | 1139 2207 3520 5022 6446 7721 |
| 1365 3017 4123 5464 7118 7991 | 1267 2256 3589 5148 6474 7784 |

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:07/09/23

| DAY - KUMARAN SERIES Dr No:203 | DAY - VISHNU SERIES Dr No:203 |
|---|---|
| 1st Prize Rs.50000/- 124447 | 1st Prize Rs.50000/- 145595 |
| 2nd Prize Rs.7000/- 55721 | 2nd Prize Rs.7000/- 36832 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02378 05609 11750 22983 27459 | 01348 10599 32913 44465 45747 |
| 30856 53825 68195 71735 88668 | 53377 56241 77312 83729 87388 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0531 2632 3095 4117 5720 7075 7282 | 0065 2549 2677 4488 6807 7588 7802 |
| 8320 9627 9981 | 8038 8889 9726 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0413 0540 1205 3450 4095 4439 7412 | 0253 1088 1263 1840 2683 4543 4877 |
| 7936 8046 9967 | 4923 5599 8660 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0106 1259 2045 3846 5240 6882 8269 | 0038 2053 4406 5424 6558 7763 9155 |
| 0322 1264 2357 3921 5292 6894 8597 | 0043 2254 4477 5570 6566 8124 9175 |
| 0349 1322 2456 4168 5422 6962 8659 | 0237 2337 4512 5594 6578 8274 9225 |
| 0728 1338 2522 4248 5662 6969 8823 | 0297 2664 4528 5676 6686 8370 9359 |
| 0824 1349 2542 4293 5692 7062 8949 | 0699 2870 4574 5690 6726 8384 9520 |
| 1013 1406 2657 4294 5756 7221 9115 | 0713 2957 4708 5698 6815 8438 9616 |
| 1017 1447 2724 4297 5807 7285 9480 | 0809 3271 4709 5704 6997 8496 9651 |
| 1028 1497 3104 4371 6239 7355 9567 | 0831 3274 4796 5708 7260 8548 9770 |
| 1121 1549 3110 4411 6243 7509 9725 | 0910 3316 4859 5883 7278 8657 9812 |
| 1154 1601 3251 4527 6291 7528 9946 | 0920 3666 4873 5963 7415 8702 9825 |
| 1157 1622 3314 4570 6412 7625 | 0957 3710 4914 6086 7437 8723 |
| 1190 1766 3482 4571 6494 7628 | 1162 3740 5030 6113 7500 8746 |
| 1213 1918 3565 4693 6711 7767 | 1253 4009 5095 6245 7503 8766 |
| 1217 1931 3581 4706 6756 8091 | 1574 4193 5188 6295 7551 8852 |
| 1238 1947 3779 4764 6786 8111 | 1602 4200 5291 6433 7678 8975 |

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:07/09/23

| SWARNALAXMI SERIES Dr No:203 | DAY - LION SERIES Dr No:62 |
|---|---|
| 1st Prize Rs.50000/- 625262 | 1st Prize Rs.50000/- 135965 |
| 2nd Prize Rs.7000/- 47261 | 2nd Prize Rs.7000/- 79502 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14237 25541 36313 47741 58707 | 13628 24503 35467 46582 57143 |
| 69607 71105 71941 82830 93721 | 57805 68251 68977 81236 81489 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0822 1075 3074 5015 5918 6734 7201 | 0166 2451 3155 3513 4343 5468 6335 |
| 7819 8114 8309 | 8414 8875 9419 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0033 0485 2178 2954 3692 3943 4500 | 0867 1751 1788 2260 3684 4701 4818 |
| 5078 5771 8969 | 7706 8426 9512 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0266 1761 3505 4542 5923 7710 8717 | 0028 1642 2929 4549 6034 7099 9107 |
| 0302 1786 3560 4625 5938 7751 8742 | 0274 1949 3001 4640 6165 7253 9149 |
| 0310 1938 3760 4641 6161 7797 8966 | 0309 1950 3017 4806 6204 7293 9157 |
| 0317 2150 3804 4644 6360 7874 9022 | 0404 2082 3048 4903 6239 7514 9243 |
| 0359 2498 3807 4724 6441 8004 9163 | 0593 2169 3489 4931 6269 7582 9290 |
| 0769 2725 3997 4795 6580 8209 9237 | 0676 2190 3534 4992 6382 7950 9528 |
| 0871 2789 4035 4824 6599 8244 9297 | 0801 2203 3606 5064 6441 7957 9534 |
| 0924 2806 4084 5012 6666 8261 9322 | 0815 2245 3659 5197 6525 8039 9584 |
| 1081 2923 4172 5097 6731 8336 9892 | 0827 2498 3669 5335 6622 8224 9806 |
| 1106 2960 4178 5487 6794 8376 9988 | 0926 2592 3984 5402 6714 8294 9988 |
| 1116 3038 4320 5579 7096 8479 | 0967 2609 4003 5521 6715 8528 |
| 1144 3100 4339 5605 7450 8520 | 0997 2792 4174 5615 6989 8651 |
| 1169 3192 4459 5700 7593 8603 | 1036 2841 4178 5673 7014 8732 |
| 1221 3251 4465 5818 7616 8613 | 1284 2907 4252 5794 7016 8903 |
| 1279 3325 4531 5836 7676 8703 | 1481 2921 4433 5925 7097 8910 |

# భద్రతా వలయంలోకి దేశ రాజధాని

లోని ప్రగతిమైదాన్ భారత మండపంలో ఈ సదస్సు జరుగుతుంది. అమెరికా అధ్యక్షుడు బైడెన్, బ్రిటన్ ప్రధాని రిషిసునక్‌తోపాటు ఫ్రాన్స్, సౌదీ యువరాజు వంటి అగ్రనేతలందరూ ఈ సదస్సులో పాల్గొంటున్నారు. మొత్తం 1.40 లక్షలమందిని బందోబస్తుకు వినియోగిస్తే కేవలం ప్రగతి మైదాన్ పరిసరాల్లోనే 40 వేలమంది సిబ్బంది రక్షణవలయంగా ఉంటారు. కర్తవ్యపథ్, ఇండియాగేట్ లాంటి కీలకప్రాంతాల్లోరాకపోకలన్నీ నిషేధించారు. మెట్రోరైళ్లు, విమానాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వప్రైవేటు కార్యాలయాలు, స్విగ్గీ, జొమాటో వంటి సరఫరాసేవలపైనా ఆంక్షలు ప్రకటించారు. ఒకవిధంగా అప్రకటిత అత్యవసర స్థితిగా నెలకొంది. వచ్చే మూడురోజుల్లో ఢిల్లీ విమానాశ్రయంనుంచి 160 దేశీయ విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. ఛార్టర్ విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌లకు అనుమతి నిరాకరించారు. నిబంధనల దృష్ట్యా ప్రయాణీకులు తొందరగా విమానాశ్రయానికి చేరుకోవాలని చెక్ఇన్‌కౌంటర్లు గంటముందే మూసివేస్తామని స్పైస్‌జెట్ వివరించింది. మూడురోజులపాటు మొత్తం 207 రైళ్లనురద్దుచేస్తున్నట్లు ఉత్తర రైల్వే ప్రకటించింది. మరో 36 రైళ్ల మార్గాన్ని బదలాయించారు. సుప్రీంకోర్టు, పటేల్‌చౌక్, ఆర్కే ఆశ్రమ్‌మార్గ్ మెట్రోస్టేషన్లలో 8వ తేదీ ఉదయం నాలుగునుంచి 11వ తేదీ మధ్యాహ్నం వరకూ పార్కింగ్‌లు నిషేధించారు. బస్సు, క్యాబ్‌ప్రయాణాలపైనా ఆంక్షలున్నాయి. ప్రజలు ఉద్యోగులు మెట్రోరైళ్లనే వినియోగించుకోవాలని సూచించారు. 8 నుంచి 10వ తేదీవరకూ దేశరాజధాని అన్ని విద్యాసంస్థలు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయా లకు సెలవులు ప్రకటించారు. ప్రైవేటు కార్యాలయాలకు వర్క్‌ఫ్రంహోం చేసుకోవాలనిసూచించారు. విదేశీ అతిథులకు ఎలాంటి ఆరోగ్య పరిస్థితి తలెత్తినా తక్షణసేవలకోసం వివిఐపిల కాన్వాయ్‌ల వెంట 130 అంబు లెన్సులు, 80 వైద్యబృందాలు వెళ్లేలా ఏర్పాట్లుచేసారు. వివిఐపి కాన్వాయ్‌ల వెంట 130 అంబులెన్సులు 80 వైద్యబృందాలు వెళ్లేలా ఏర్పాట్లుచేసారు. ఢిల్లీలోని ముఖ్యకూడళ్లలో 35 అగ్నిమాపక వాహనాలతోపాటు 500 మంది సిబ్బందిని మొహరించారు.

జి-20 శిఖరాగ్ర సదస్సు వేదిక ముందు దేశ సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే 28 అడుగు ఎత్తయిన నటరాజ విగ్రహం ఏర్పాటుచేసారు. ప్రపంచ మంతా భారత్‌కు వస్తున్న వేళ మన దేశ కళాత్మకత, సాంప్రదాయాలకు ఇది నిదర్శనం అని ప్రధాని మోడీ స్వయంగా చెప్పారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన అష్టధాతు విగ్రహాలను తయారుచేసిన పద్ధతిలో రూపొందించారు. వెండి, బంగారం, జింకు రాగి, సీసం, తగరం, పాదరసం, ఇనుము మిశ్రమంతో తయారయిన విగ్రహాలను అష్టధాతు విగ్రహాలుగా పిలుస్తారు. చోళుల కాలంనుంచి నాటిమైనపు కాస్టింగ్ అనే శిల్పపద్ధతిని ఉపయోగించి దీన్ని నిర్మించారు. అంటే ఎక్కడాకూడా అతుకులులేని విగ్రహంగా నటరాజ విగ్రహాన్ని రూపొందించారు.

## వారం - వర్జ్యం

8-9-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పుబ్బ
నవమి రా.07-42; మృగశిర మ.03-34
వర్జ్యం రా.12-26 ల 02-07
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**వృషభం:** రుణాలు తీరుస్తారు. భూ, గృహ వసతి ఏర్పాటు చేసుకుంటారు.

**మిథునం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు.

**సింహం:** బంధు, మిత్రులను కలుసుకుం టారు. వ్యాపారులకు లాభాలుంటాయి.

**కన్య:** ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది. విద్యార్థులకు విజయం లభిస్తుంది.

**తుల:** కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం. ప్రశాంతత కరువవుతుంది. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** బంధువులతో మనస్పర్థలు. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**ధనుస్సు:** ఉద్యోగులకు ఉత్సాహంగా గడుస్తుంది. అన్ని వ్యవహారాల్లో విజయం.

**మకరం:** వృత్తి ఉద్యోగులకు ఆశాజనకం. భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** రుణాలు తీర్చి ఊరట పొందుతారు. ప్రయాణ సూచన.

**మీనం:** వ్యాపారులకు సామాన్యం. ముఖ్యమైన చర్చలు ఫలిస్తాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 'ఆరోగ్య ఆంధ్ర'గా తీర్చిదిద్దేందుకు 'జగనన్న సురక్ష'

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి



**విజయవాడ,సెప్టెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా నిర్వహించనున్న జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం సచివాలయంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఆరోగ్యశ్రీ ట్రస్టు,పాఠశాల విద్య, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం,పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని లైన్ డిపార్టుమెంటు అధికారులు అందరు సమన్వయంతో వ్యవహరిస్తూ మంచి ఫలితాలను సాధించేలా కృషిచేయాలన్నారు.జగనన్న ఆరోగ్య సురక్షను లైన్ డిపార్ట్మెంటు అధికారులు అందరు సమన్వయంతో వ్యవహరిస్తూ మంచి ఫలితాలను సాధించేలా కృషి చేయాలన్నారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ నెల 15 నుండి వాలంటీర్లు ఇంటింటి ప్రచారం, ఈ నెల 16 నుంచి ఏఎన్ఎం/సిహెచ్ఓల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో అవసరమైన శిక్షణను, ప్రచార సామాగ్రిని టెస్టింగ్ కిట్లను, ఔషధాలను, అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖ్యా తిరుమల కృష్ణ బాబుకు సీఎస్ జవహర్‌రెడ్డి సూచించారు.ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు. గర్భిణీలు, బాలింతలు తగిన బరువులేని పిల్లలు, క్షయ,కుష్టు సంక్రమించని,సంక్రమించే వ్యాధులతో బాధపడేవారిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు. ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో సికిల్‌సెల్ అనీమియా, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పట్టణ ప్రాంతాల్లోని మురికివాడ ప్రజలకు పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు.వారిలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే తగిన వైద్యసేవలు అందజేయాలని పట్టణాభివృద్ధి శాఖ కమీషనర్ కోటేశ్వరరావును ఆదేశించారు.

ముఖ్యంగా శిశువులు,బాలలు, యుక్త వయస్సుల్లోని బాలికలు, మహిళలు,గర్భిణీలు,బాలింతలు ఎటువంటి రక్తహీనతకు గురికాకుండా తగు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేయాలని మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి కి ఆయన సూచించారు.అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ వైద్యపరీక్షలు నిర్వహించి వ్యాధులతో బాధపడే విద్యార్థులను గుర్తించి, వారికి కుడా తగు వైద్య సేవలు అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్‌కు ఆయన సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా నున్న మహిళా పొదుపు సంఘాల సభ్యులు అందరిని ఈ కార్యక్రమంలో విస్తృత స్థాయిలో భాగస్వామ్యులను చేసి,ఈ వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకునేలా వారిని మోటివేట్ చేయాలని సెర్పు సిఇఒ ఇంతియాజ్‌ను సిఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు.

ఈ నెల 30 నుండి ప్రతి మండలంలో రోజుకీ కనీసం ఒక వైద్య శిబిరం చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 685 మండలాల్లో ప్రణాళికా బద్ధంగా ఈ శిబిరాలు నిర్వహించేందుకు పటిష్టమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించాలని ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ అధికారులకు ఆయన సూచించారు.ఈ శిబిరాల్లో సాధారణ వైద్యులతో పాటు ఆర్థో, గైనకాలజీ, పీడియాట్రిక్స్ తదితర విభాగాల వైద్యనిపుణులు పాల్గొనేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు, ప్రతి మండలంలోను నిర్వహించే ఈ వైద్యశిబిరాల్లో సంబంధిత మండల ఎంపీడీవో, ఎమ్మార్వో, స్థానిక ప్రాథమిక ఆరోగ్య వైద్యులు తప్పని సరిగా పాల్గొనే విధంగా చూడాలన్నారు.ఈ శిబిరాలకు వచ్చే రోగులకు అవసరమైన మందులు వెంటనే అందజేయాలన్నారు. అందుకు అనుగుణంగా ముందుగానే మందుల నిల్వ చేసుకోవాలన్నారు.

అందుకు తగ్గట్లుగా ముందుగానే తగిన పరిమాణంతో మందులను కొనుగోలు చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన అనుమతులు,నిధులను సమకూర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

ఈ కార్యక్రమ నిర్వహణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ నివాస్, ఆరోగ్యశ్రీ ట్రస్టు సిఇఒ హరేంద్రప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వెంకన్న ఆలయంలో వేడుకగా

# గోకులాష్టమి ఆస్థానం

**తిరుమల, సెప్టెంబరు 7ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీకృష్ణజన్మాష్టమి పర్వదినాన్ని గురువారం ఉదయం కలియుగవైకుంఠం వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం వేడుకగా నిర్వహించారు. తిరుమలేశుని ఆలయంలోని బంగారువాకిలిలో రాత్రి 8గంటలనుండి 10గంటల వరకు ఉగ్రశ్రీనివాసమూర్తి,శ్రీదేవిభూదేవి సమేత శ్రీకృష్ణస్వామికి ఏకాంతంగా తిరుమంజనం, ద్వాదశ ఆరాధన నిర్వహించారు. అనంతరం ప్రబంధ శాత్తుమొర, గోకులాష్టమి ఆస్థానం జరిపించారు. ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయపేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

**కాళీయమర్ధనుడికి విశేష అభిషేకాలు:**

శ్రీకృష్ణజన్మాష్టమిలో భాగంగా ఉదయం గోగర్భం డ్యామ్ వద్దవున్న ఉద్యానవనంలోని కాళీయ మర్ధనుడు శ్రీకృష్ణునికి పంచాభిషేకాలు చేశారు. అక్కడ ఉట్లోత్సవం జరిపించారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది. ఉద్యానవనవిభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, విజిఒ బాలిరెడ్డి దంపతులు, అధికారులు పాల్గొన్నారు. నేటి సాయంత్రం స్వామిఅమ్మవార్ల సమక్షంలో ఆలయ మాఢవీధుల్లో ఉట్లోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది.

# గురువుకు హోమాలు, గోపాలునికి పూజలు



**శ్రీకాళహస్తి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతిగాంచిన శ్రీకాళహస్తి లో గురువారం గురుదక్షిణామూర్తికి విశేష హోమాలు నిర్వహించారు.అలాగే ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న గోకులంలో గోవులకు, గోపాలునికి పూజలు నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న గోశాలలో ఉన్న కృష్ణుని విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. దీపధూప నైవేద్యాలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరు కాగా ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్,ఉప కార్యనిర్వాహణాధికి ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, జె.వెంకట సుబ్బయ్య, ఇఇ నూకారత్నం గోశాల ఇన్‌చార్జి సురేష్‌రెడ్డిలు హాజరయ్యారు.

**దక్షిణామూర్తికి షోడశాభిషేకాలు**

చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు.ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతు దోష నివారణ పూజలకుకూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**ఆకట్టుకున్న అలంకరణలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయం భువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు.

అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వ హించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణా మూర్తి ఆలయం వద్ద భక్తులు వరుసకట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయంఎదుట కలశస్థాపన గావించారు.తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు.

## తిరుమలేశుని ఆలయం మీదుగా విమానాలు

### అభ్యంతరాలను పట్టించుకోని విమానయానశాఖ




**తిరుమల, సెప్టెంబరు 7ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలలోని ఆనందనిలయం మీదుగా విమానాలు, హెలికాప్టర్లు ప్రయాణించడం, చక్కర్లు కొట్టడం నిషేధం. అయితే ఈ నిబంధనలను అతిక్రమించి తరచూ ఇటీవల విమానాలు ఆలయం మీదూగా ప్రయాణిస్తున్నాయి. ఇదీ వైఖానస ఆగమానికి విరుద్ధమని ఆగమసలహామండలి ఆందోళన వ్యక్తం చేస్తున్నా విమానయానశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు తిరుమల ఆలయం మీదూగా విమానాలు వెళ్లడం నిషేదించింది. ఆ తరువాత గత నాలుగేళ్లుగా తరచూ విమానాలు ఆలయం మీదుగా వెళుతున్నా అభ్యంతరాలను విమానయానశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని శ్రీవారి భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా గురువారం ఉదయం ఓ విమానం ఆలయంమీదుగా వెళ్లింది. బుధవారం సాయంత్రం 6గంటల సమయంలో విమానం ఆలయంపైనే వెళ్లడంతో భక్తులు, అర్చకులు ఆందోళన చెందుతున్నారు. సాక్షాత్తు దేవదేవుడు ఏడుకొండలవాడు విమాన వేంకటేశ్వరస్వామిగా కొలువై ఉన్నాడు. ఆనందనిలయంపై విమానాలు వెళ్లడం నిషేధం. టిటిడి అధికారులు కూడా ఇదే అభ్యంతరం తెలిపారు.

అయినా అటు విమానయానశాఖ గానీ, ఇటు టిటిడి అధికారులుగానీ కఠినంగా వ్యవహరించలేకపోతున్నారు. అయితే తిరుపతి రేణిగుంట విమానాశ్రయం అధికారుల సమాచారం మేరకు ఎటిసి నుండి సంబంధిత విమాన పైలెట్లుకు సమాచారం అందిస్తున్నా ఆలయంమీదుగానే నడుపుతున్నారని చెబుతున్నారు.

## భక్తులకు ఇతోధిక సేవలు

### తెలంగాణా స్థానిక ఆలయాల సలహామండలి ఛైర్మన్ రవిప్రసాద్



**తిరుమల, సెప్టెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని ఆలయాలకు విచ్చేసే భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించి, మెరుగైన సేవలందించేందుకు కృషి జరుగుతుందని తెలంగాణారాష్ట్ర టిటిడి స్థానిక ఆలయాల సలహామండలి ఛైర్మన్ వై.రవిప్రసాద్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థానిక ఆలయాల సలహామండలి ఛైర్మన్‌గా నియమితులైన ఆయన గురువారం ఉదయం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నియమాక ఉత్తర్వులను భూమన అందజేశారు.

## మందుల హోల్‌సెల్ దుకాణాలపై డ్రగ్స్ కంట్రోల్ అధికారుల దాడులు

### విజయవాడలో భారీగా బయటపడిన నాసిరకం మందులు, ఇద్దరిపై కేసు నమోదు

### వివిధ జిల్లాల్లోను మెడికల్ షాపులపై దాడి



పట్టుబడిన నాసిరకం మందుల్లో కొన్ని

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో పలు మందుల దుకాణాలపై ఔషధ నియంత్రణ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో భారీగా కాలం చెల్లిన,నాసిరకం మందులను గుర్తించి స్వాధీనంచేసుకున్నారు.మందులను,దుకాణాలను సీజ్ చేసారు.విజయవాడలో నాసిరకం మందుల దందా యధేచ్ఛగా సాగుతుంది. బ్రాండెడ్, జనరిక్ మందుల ముసుగులో వీటిని విరివిగా విక్రయిస్తున్నారు.ఈ అంశంపై ఔషదాల వినియోగదారులనుంచి భారీగా విమర్శలు వెల్లువెతున్నాయి.ఈ నాసిరకం మందులను భారీ ధరలకు తెలివిగానమ్మించి రిటైలర్స్ అమ్ముతున్నారు.ఇవి రోగనియంత్రణకు ఉపకరించని పరిస్థితి నెలకుని ఉంది.దీనిపై ఔషద నియంత్రణశాఖకు ఫిర్యాదులు అందాయి.విజయవాడకు మందులు తెలంగాణా ప్రాంతం నుంచి తీసుకుని వస్తున్నారనే అభియోగాలు వచ్చాయి.దానికి తగినట్లుగానే తెలంగాణలో నాసిరకం మందులు కుంభకోణం ఇటీవల వెలుగులోకి వచ్చింది.ఈ క్రమంలో వన్‌టౌన్(పాతబస్తీ),గొల్లపూడిలోని వాసవీ ఫార్మా కాంప్లెక్స్‌ల్లోని దుకాణాల్లో ఔషధ నియంత్రణ అధికారులు ఆకస్మిక తనిఖీలు జరిపారు, ఏ మాత్రం అనుమానం రాకుండా ఏకకాలంలో అధికారులు జరిపిన తనిఖీల్లో రూ.లక్షలు విలువ చేసే నాసిరకం మందులను పట్టుకున్నారు.మందులను హోల్‌సెల్‌లో విక్రయించే వ్యాపారులు హైదారాబాద్ నుంచి ఎటువంటి బిల్లులు లేకుండా ఈ ఔషదాలను కొనుగోలు చేసి,విజయివాడ నగరంతో సహా ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు తదితర జిల్లాల్లో రిటైల్ మందుల వ్యాపారులకు విక్రయిస్తున్నారు.వీరి నుంచే విజయవాడతో సహా పలు నగరాల్లో శాఖలున్న కొన్ని కార్పోరేట్ వైద్యశాలల ఫార్మావిభాగాలు మందులు కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం.ఈ మందుల్లో గుండె సంబంధిత వ్యాధులకు, క్యాన్సర్, మధుమేహంకు, రక్తపోటుకు వినియోగించే ఔషదాలను సైతం డ్రగ్స్ కంట్రోల్ అధికారులు గుర్తించినట్లు సమాచారం.

ఔషధాలకు సంబంధించి నమునాలను ల్యాబ్స్‌కు పంపించినట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన మందుల్లో ఎక్కువ మందులను జనరిక్ మందులు పేరుతో అమ్ముతున్నారు.కొన్నింటిని బ్రాండెడ్ కంపెనీ మందుల పేరుతోమ అమ్ముతున్నారు.విజయవాడలో దాడులు జరుగుతున్న నేపథ్యంలోనే కర్నూలు, గుంటూరు, నెల్లూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలో డ్రగ్స్ కంట్రోలు అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో రూ.లక్షలు విలువ చేసే మందులు డ్రగ్స్ నియంత్రణాధికారులు స్వాధీనం చేసుకున్నారు.డ్రగ్స్ కంట్రోలు అధికారుల ఫిర్యాదును అనుసరించి ప్రస్తుతానికి విజయవాడ భవానిపురం పోలీసులు ఇద్దరు హోల్‌సెల్ మందుల వ్యాపారులపై కేసులు నమోదు చేసారు.

## వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లలో దేశంలోనే ఫస్ట్

### ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

### నిర్దేశిత లక్ష్యానికి మించి 1,24,311 కనెక్షన్లు మంజూరు

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరులో మన రాష్ట్రం దేశంలోనే తొలిస్థానంలో నిలిచింది, 2022-23 ఆర్థికసంవత్సరంలో దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వనన్ని అత్యధి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చింది.ఇంధన శాఖ ప్రత్యేకకార్యాదర్శి కె.విజయానంద్ మీడియాకు తెలిపారు. 20 సూత్రాల అమలు కార్యక్రమం, 2022-23 ఫలితాల నివేదికను కేంద్రం విడుదల చేసిందని తెలిపారు. ఈ నివేదికను అనుసరించి వ్యవసాయ విద్యుత్తుకనెక్షన్లు మంజూరులో రాష్ట్రం దేశంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.గత ఆర్థిక సంవత్సరంలో 24,852 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు మంజూరు చేయాలని ఇంధన శాఖ లక్ష్యమన్నారు. అయితే 1,24,311 కనెక్షన్లను రైతులకు మంజూరు చేసామని వివరించారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి,ఇంధనశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిల ప్రోత్సహం,సహకారంతోనే ఇది జరిగిందన్నారు..దేశవ్యాప్తంగా 4,54,081 వ్యవసాయ పంపుసెట్లును విద్యుదీకరించాలని లక్ష్యం నిర్దేశించుకోగా 7,35,338 కనెక్షను మంజూరు చేసినట్లు నివేదికలో పేర్కొన్నారన్నారు. అందులో 1.24 లక్షలు ఏపీలోనే ఉన్నాయన్నారు. ఇది మనరాష్ట్రం సాధించిన ప్రగతి అంశాల్లో ఒక్కటన్నారు. రాజస్థాన్ 44,770 కనెక్షన్లలక్ష్యంగా పెట్టుకోగా 99,137 కనెక్షన్లు మంజూరు చేసి ద్వితీయ స్థానంలో, తెలంగాణ 25,148కిగాను 89,183 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు మంజూరు చేసి తృతీయ స్థానంలో ఉందన్నారు.పంజాబ్ కేవలం 524 కనెక్షన్లు మాత్రమే ఇచ్చిందన్నారు. పాండిచ్చేరి 45 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చి చివరి స్థానంలో నిలిచిందన్నారు.

# అతిసారతో 50 మందికి అస్వస్థత

## పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స

### గ్రామాలకు కదలివచ్చిన అధికారులు



అతిరాసవ్యాధిగ్రస్తులను పరిశీలిస్తున్న అడిషినల్ డిఎం ఆండ్ హెచ్ఒ

**పగిడ్యాల, సెప్టంబరు 7,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం అంజనేయనగర్, బీరవోలు, పగిడ్యాల గ్రామాలలో అతిసార విజృంభించడంతో 50మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రెండురోజులుగా చికిత్సపొందుతున్నారు. కొందరు నందికొట్కూరు పిహెచ్‌సిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలియడంతో గురువారం జిల్లా అధికారులు తరలివచ్చారు. బుధవారం రాత్రి నంద్యాల జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ వెంకటరమణ బీరవోలుగ్రామాన్ని సందర్శించి అతిసార రావడానికి కారణాలపై అరాతీశారు. తాము అప్రమత్తం చేసేవరకు సమాచారం ఎందుకు ఇవ్వలేదనీ ఆశాకార్యకర్త, ఎఎన్ఎంపై డిఎంఅండ్‌హెచ్ఓ అసహనం వ్యక్తం చేశారు.అతిసరా అదుపులోకి తెచ్చేందుకు జూపాడుబంగ్లా, బ్రహ్మణకొట్కూరు, పారుమంచాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను నుంచి వైద్యులను, సిబ్బందిని పిలిపించాలనీ ప్రాథమిక అరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మోహన్‌ను అదేశించడంతో తెల్లవారేసరికి ఆయా ప్రాథమిక అరోగ్యకేంద్రాల నుండి వైద్యులు, అరోగ్యసిబ్బంది వచ్చి చికిత్సలు నిర్వహిస్తున్నారు. సిబ్బంది అయా గ్రామాలకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. తాగునీటివల్ల అతిసార వచ్చిందనీ అర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచిండంతో అప్రమత్తమై తాగునీటి కారణంగా అతిసార వచ్చిందాలేకా మరేమైనా కారణాలు ఉన్నాయాఅనీ నీటిని పరీక్షల నిమిత్తం లేరేటరీకి పంపారు. అంతటితో అగకుండా నీటిసరఫారాను పూర్తిగా నిలిపివేసి ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేపట్టాలనీ డిఎంఅండ్ హెచ్ఎం సూచనమేరకు నీటిసరఫరా నిలిపివేసి ప్రత్యామ్నయ ఏర్పాట్లు సర్పంచ్ శేషన్న, పిఎస్ ఉపేంద్రారెడ్డిచేపట్టారు.

గ్రామపంచాయతీ సిబ్బంది వీధులను శుభ్రం చేయించడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా అరోగ్యసిబ్బంది వీధుల్లో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. నీటిని కాచి చల్లార్చి తాగాలనీ సూచిస్తున్నారు. అనారోగ్యాల బారిన పడిన వారికి వారి ఇంటివద్దనే మందులు అందజేస్తూన్నారు. సమాచారం తెలియడంతో ఎంఎల్‌ఏ ఆర్థర్ ప్రాథమిక అరోగ్యకేంద్రాన్ని సందర్శించి అతిసార సోకిన బాధితులతో మాట్లాడారు. అదేవిధంగా వైద్యాధికారి డాక్టర్ మోహన్‌తో మాట్లాడి వైద్యులు సిబ్బంది అవసరమైతే జిల్లా వైద్యాధికారితో మాట్లాడుతాను అతిసరా అదుపులోకి తెచ్చేందుకు తగిన చర్యలుతీసుకోవాలనీ ఎంఎల్‌ఏ సూచించారు.

జిల్లా అడిషినల్ డిఎంఅండ్ హెచ్ఎం కాంతారావు నాయక్ ప్రాథమిక అరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. 24గంటలు అందుబాటులోవుంది వైద్య సేవలు అందించాలనీ డాక్టర్ మోహన్‌కు సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి మంజుల వాణి అంజనేయనగర్, బీరవోలు గ్రామాలను సదర్శించారు. అంజనేయనగర్‌లో నీటిని సరఫరాచేసే విద్యుత్‌మోటర్ వద్ద, ట్యాంక్‌లవద్ద పైపులైన్ లీకేజి వల్ల నీటికారణంగా అతిసరావచ్చిందనీ గ్రామస్తులు చెపుతున్నారనీ పైపులైన్ లీకేజిలేకుండా ట్యాంక్‌ల వద్ద పరిశుభ్రంగా వుండేవిధంగా చూసుకోవడంతో పాటు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ ఎంపిడిఓ బి.వి.రమణకు సూచించారు.

నీటిసరఫరాలో సమస్య ఎక్కడ ఉత్పన్నం అవుతుందో తెలియడంలేదనీ నిశితంగా పరిశీలిస్తున్నామనీఎంపిడిఓ బి.వి.రమణ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యధికారి మోహన్ అతిసారా అదుపులోకి వస్తుందనీ తెలిపారు.

## అనంత కోర్టు ఉద్యోగిని హేమలత నిజాయితీ

### తమిళనాడు భక్తుల బంగారు గొలుసు అప్పగింత



**తిరుమల, సెప్టెంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ క్యూలైన్‌లో వెళుతున్న అనంతపురంకు చెందిన హేమలత,తలారి రామాంజనేయులు దంపతులకు బంగారు గొలుసు కనిపించింది. ఈ బంగారు గొలుసును దంపతులు నిజాయితీగా అక్కడి సెక్యూరిటీ సిబ్బందికి అప్పగించి బాధిత భక్తులకు అందించేలా చూశారు.

గురువారం ఉదయం అనంతపురం జిల్లా కోర్టులో స్టెనోగా పనిచేస్తున్న హేమలత, భర్త రామాంజనేయులు శ్రీవాణిబ్రేక్ దర్శనంలో క్యూలైన్‌లో వస్తుండగా 2.5తులాల బంగారు చైను కనిపించింది. ఈ చైనును భర్త సహకారంతో అక్కడ విదుల్లో ఉన్న భద్రత సిబ్బందికి అప్పగించారు. సిసిటివి పుటేజీ ఆధారంగా తమిళనాడుకు చెందిన భక్తులు పోగోట్టుకున్నట్లు గుర్తించారు. వెంటనే బాధిత భక్తులకు ప్రసారసాధనం ద్వారా తెలియజేశారు.

ఆలయం వెలుపల దర్శనానంతరం ఈ బంగారు చైనును హేమలత దంపతుల సమక్షంలోనే భద్రత సిబ్బంది బాధిత భక్తులకు అప్పగించారు. తమ గొలుసును నిజాయితీగా తెచ్చి ఇచ్చినందుకు ఆ దంపతులకు తమిళనాడు భక్తులు, భద్రత సిబ్బంది అభినందించారు.

వార్త

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.

-రమణ మహర్షి


# అమలుకాని చట్టాలతో అభాసుపాలు!

జాగ్రత్తలు తీసుకోవడానికి, భయపడడానికి చాలా వ్యత్యాసం ఉంది. జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏ మాత్రం సమంజసంకాదు. యావత్ మానవాళి జీవనాన్ని ఛిన్నాభిన్నం చేసిన కరోనా రక్కసి ఛాయలు ఇంకా వదిలిపోలేదనే చెప్పొచ్చు. అక్కడక్కడ రకరకాల రూపంలో కన్పిస్తూనే ఉన్నది. మరొకపక్క సీజన్ మారినప్పుడల్లా వచ్చే వ్యాధులు విజృంభిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా డెంగ్యూ దేశవ్యాప్తంగా లక్షలాది మందికి సోకింది. వీటన్నింటి కంటే మించి కేన్సర్ వ్యాధి విస్తరించడం పట్ల ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అసలు భారత్‌లో ప్రజారోగ్యం కాపాడడంలో ఎంత సమర్థవంతంగా వైద్యవ్యవస్థ ఉందో మొన్న కరోనా టైమ్‌లో బయటపడింది. ఎందుకోఏమోకానీ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వైద్యరంగానికి పాలకులు అవసరం మేరకు నిధులు కేటాయించడంలో, మౌలిక వసతులు కల్పించడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. కరోనా రక్కసి విజృంభణ సమయంలో కనీస వసతుల సంగతి దేవుడెరుగు. ప్రాణవాయువు అందక ఎందరి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయంటే మన వైద్యవ్యవస్థ ఎలావుందో చెప్పకనే చెబుతుంది. వైద్యం సంగతి దేవుడెరుగు. కనీస వ్యాధులు సోకకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారు. సాధారణ ప్రజలకన్నా నిత్యం సిగరెట్లు, బీడీలు, గుట్కా తదితర పొగాకు ఉత్పత్తులను వినియోగించేవారిలోనే కేన్సర్ లాంటి వ్యాధులు వేగంగా వ్యాప్తి చెంది ప్రాణాలు హరిస్తున్నాయని వైద్యనిపుణులు స్పష్టం చేస్తున్నారు. పొగతాగే వారేకాదు వారు పీల్చివదిలేసిన బీడీ, సిగరెట్ పొగలను పీల్చినవారు కూడా అధిక సంఖ్యలో రోగాలబారినపడి మరణిస్తున్నారు. ఇలా పరోక్షంగా దాదాపు పదిలక్షల మందికిపైగా యేటా అసువులు బాస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కలు వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పొగాకు, దాని ఉత్పత్తులు ఏ రూపంలో తీసుకున్నా ఊపిరితిత్తుల్లో రకరకాల వ్యాధులు సోకుతున్నాయి. ఈ పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగుతున్నా అవి ఆచరణకు నోచుకోవడం లేదు. ఇందుకు ప్రధాన కారణం పాలకుల్లో త్రికరణశుద్ధి లేకపోవడమే. అలాని పొగాకు ఉత్పత్తుల నిషేధం విషయంలో చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలుగూర్చి పట్టించుకోవడం లేదు. అసలు చట్టాలు చేసే ముందు ఇలాంటి విషయాల్లో సమగ్రమైన అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి నష్టం? మరెవరికి ఉపయోగం? నష్టపోయినవారిని ఎలా ఆదుకోవాలి? ఆ అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలు, అసలు ఆ చట్టాన్ని అమలు చేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నిషేధిస్తూ కేంద్రప్రభుత్వం ఏనాడో చేసిన చట్టం నేటికీ అమలుకు నోచుకోలేదు. ప్రపంచవ్యాప్తంగా ధూమపానంలో దాదాపు 130 కోట్ల మందికిపైగా మునిగితేలుతున్నారు. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటుపడుతున్నారు. ఇందులో బీడీలు తాగే వారే ఎక్కువమంది ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. ఒక్క భారత్‌లోనే 2030 నాటికి ఇరవైఐదు లక్షల మందికిపైగా ఈ వ్యసనానికి బలికాకతప్పదని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సిగరెట్ పొగలో 4,500 ప్రమాదకరమైన విషవాయువులు ఉన్నట్లు గుర్తించారు. దీనిని పారద్రోలేందుకు చట్టాలు చేసినా అందువల్ల ఉపాధికోల్పోయేవారి గూర్చి పట్టించుకోకపోవడంతో ఆ చట్టాలు కాగితాలకే పరిమితమయ్యాయి. వాస్తవంగా చూసినా బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నది. అడవుల్లో ఉన్న లక్షలాది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకు సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా పొగాకు ఉత్పత్తులను, వినియోగాన్ని తగ్గించాలనుకోవడం అవివేకమే అవుతుంది. పొగాకు మూలంగా సంభవిస్తున్న అర్థాంతర మరణాల వల్ల కోటిముప్పైరెండు లక్షల కోట్ల వరకు దేశం నష్టపోతున్నదని అంచనా. విషతుల్యమైన ఈ పొగాకు సాగులో భారత్ ప్రపంచంలోనే రెండోస్థానంలో ఉంది. ఇప్పటికీ దేశంలో పదకొండు లక్షల ఎకరాల్లో పొగాకును పండిస్తున్నారు. దాదాపు ఆరువేలఐదువందల కోట్ల రూపాయలకుపైగా విదేశీ మారకద్రవ్యాలను సంపాదిస్తున్నదని పొగాకు బోర్డే చెప్పుకుంటున్నది. మరొకపక్క ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వమే లైసెన్సులు ఇచ్చి వ్యాపారాన్ని ప్రోత్సహిస్తూ మరొకపక్క నిషేధిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి. దేశంలో మంచినీరు దొరకని ప్రదేశాలు ఉన్నాయేమో కానీ సిగరెట్లు, బీడీలు దొరకని గ్రామాలు,ప్రదేశాలు లేవు. పొగాకుపై ఆధారపడి ప్రత్యక్షంగానో, పరోక్షంగానోదాదాపు నాలుగున్నర కోట్ల మంది జీవిస్తున్నారు. వీరిలో పొగాకు పండించే రైతులు అరవైలక్షల మందికిపైగా ఉండగా మరో రెండు కోట్లమంది కూలీలు పొగాకు సాగులో పని చేస్తున్నారు. ఈ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. అమలు చేయలేని, ఆచరణ సాధ్యం కానీ చట్టాలు చేస్తే నవ్వులపాలవుతారు.



నీతిలేని వాణిజ్యం, కృషిలేని సంపద, శీలంలేని విద్య, త్యాగం లేని ఆరాధన, మానవతలేని శాస్త్రవిజ్ఞానం, నియమనిష్ఠలు లేని రాజకీయం ఇవి సామాజిక దురాచారాలు.


మహాత్మాగాంధీ



గొప్ప మేధ నలుగురు నడిచిన దారిలో నడవదు. అది ఇంతవరకూ ఆవిష్కరించని మార్గాలను అన్వేషిస్తుంది.

అబ్రహాం లింకన్

# ప్రజావాక్కు



### పోటాపోటీ పథకాలు వద్దు

శాసనసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందుగానే రాజకీయ పార్టీలన్నీ గెలుపుకోసం అడ్డదారులు తొక్కడం ఆందోళన కలిగిస్తోంది. అధికార పార్టీకి చెక్‌పెట్టాలన్న ఉద్దేశ్యంతో ఇటీవల కాంగ్రెస్ పార్టీ పెన్షన్ డబ్బుల్ని నాలుగువేలకు పెంచుతాం అనగానే దివ్యాంగుల పెన్షన్ నాలుగువేల పదహారుకు పెంచుతున్నట్టు కెసిఆర్ ప్రకటించడం, ఆ వెంటనే అమలు చేయడం ఆశ్చర్యం కలిగించింది. తాజాగా దళితబంధు రూపాయలు పది లక్షల్ని కాంగ్రెస్ 12 అనగానే 15 లక్షలకు మేము రెడీ అన్నట్లుగా బిఆర్‌ఎస్ ఆలోచనలు గుప్పుమన్నాయి. కేవలం ఓట్ల కోసమే బిఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆసరా, రైతుబంధు పథకాలవల్ల రాష్ట్రం దివాలా తీసిన విషయం తెలియనిది కాదు. పైగా ప్రతిసంక్షేమ పథకంలో అర్హుల కన్నా అనర్హులే అధికంగా ఉన్నారు. ప్రజలు కూడా సంక్షేమ పథకాలకు బానిసకావడం ఆందోళన కలిగిస్తోంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### అందరూ మోసగాళ్లే

తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన సోనియాగాంధీ దేవత అని ఆవిడకి కోటి దండాలు పెట్టినా తక్కువే అని టిఆర్‌ఎస్‌ని కాంగ్రెస్‌పార్టీలో విలీనం చేసి సోనియా గాంధీ రుణం తీర్చుకుంటానని విభజిత తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి నేనుండనని, దళితుడిని ఆ పదవిలో కూర్చుండబెడతానని, ఇలామాట్లాడిన కెసిఆర్ ఆ తరువాత తన మాటలను మరిచిపోయారు. రాష్ట్రం తనచేతుల్లోకి వచ్చాకసోనియాగాంధీ మొహం అయినాచూడలేదు. దళితుడిని ముఖ్యమంత్రి చేయలేదు. కానీ తనకుటుంబ సభ్యులందరికి మంత్రి పదవులిచ్చుకున్నారు. బిజెపి కూడాఎన్నోసార్లు మాట తప్పింది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### అంతరిస్తున్న జాతీయ పక్షి

దేశవ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. తిరుపతి మహానగరంలోనూ ఇస్కాన్ సారధ్యంలో అతిపెద్ద ఎత్తున కోలాహలంగా తిరునాళ్లు నిర్వహణ జరుగుతున్న సందర్భంలో నెమలి పక్షి పింఛములను మోపులు మోపులుగా, హరేకృష్ణ రహదారిపై బాహాటంగా విక్రయిస్తున్నారు. అటవీ సమీప నివాసులు తమ ఉపాధి నిమిత్తం ఈ పక్షిజాతి అంతరింపునకు దోహదపడుతూ, పూజించతగ్గ జాతీయ పక్షి విలువ తెలియక తమ ద్రవ్య సంపాదనకు, వేటకై ఆరాటపడుతూ సంచరిస్తున్నారు.

-ఉ.ప్రభాకర్, తిరుపతి

### ప్రశ్నలకు జవాబు చెప్పగలరా?

బిజెపి నాయకుల్లారా ఎన్నికల ముందు రాష్ట్రాలలో సుడిగాలి పర్యటనలు చేస్తూ భారీ ఎత్తున ప్రారంభోత్సవాలు చేస్తున్నది, సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నది మీరు కాదా! ధరలను అమాంతం పెంచేసి ఎన్నికల సమయంలో వాటిని తగ్గిస్తున్నది మీరుకాదా? అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇలా చేస్తున్నది మీరు కాదా!తాజాగా వంటగ్యాస్ ధరలను రూ.200 తగ్గించింది. ఎందుకు? మహిళలపై ప్రేమతోనా? మహిళలపై మీకు నిజంగా అంత ప్రేమ ఉన్నట్టయితే ఈ పని ముందే ఎందుకు చేయలేదు? ప్రతిపక్షాల వారు నిలదీస్తే ధరలను పెంచడం తగ్గించడం మా చేతుల్లో ఉండదని గ్యాస్ కంపెనీలే ఆ పని చేస్తామని చెప్పి తప్పించుకునే మాట ఇప్పుడు మాత్రం గ్యాస్ ధరలను తగ్గించింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఇచ్చిన ఈ బహుమతిని వెనక్కు తీసుకోరని గ్యారంటీ ఏమిటి? కాంగ్రెస్ ఏం చేసినా తన స్వార్థం కోసం ఓటు రాజకీయాలు చేస్తుంటుందని ఆ పార్టీని విమర్శిస్తుంటే మీరు చేస్తున్నదేమిటి?

-మిథునం, హైదరాబాద్

### మహిళా విశ్వవిద్యాలయం పేరుమార్చాలి

శతాబ్ది ఉత్సవాల సందర్భంగా బతుకమ్మ తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంగా నామకరణ చేయాలి. మహిళా సాధికారత సాధనలోభాగంగా రవీంద్రనాథ్ ఠాగూర్ సూచన మేరకు మహిళల విద్య కోసం ప్రత్యేకంగా 1924లో అప్పటి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్‌నాంపల్లి గోల్డెన్ త్రెషోల్డ్ భవనంలోని బాలికల పాఠశాల ప్రాంగణంలో పీయూసీ హ్యూమానిటీస్ కోర్సులతో ప్రారంభించారు. తర్వాత1950లో కోఠిలోని ప్రస్తుత భవనంలోనికి మార్చారు. గతయేడాది ఈ కాలేజీని రాష్ట్రంలో తొలి తెలంగాణమహిళా యూనివర్సిటీగా రాష్ట్ర ప్రభుత్వం రూపాంతరం గావించింది. శతాబ్ది ఉత్సవాలు, బతుకమ్మ పండుగ ఒకేసారి నిర్వహిస్తునందుకు బతుకమ్మ తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంగా నామకరణం గావించుటకు విద్యావేత్తలు తోడ్పడాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### ఇల్లలకగానే పండుగ కాదు

ప్రతిపక్షాల వారు పాలకులపై కన్నెర్ర చేస్తున్నారు. వారిని ఏదో ఒకటి అంటుంటారు. ప్రతి దాంట్లో వంకలు పెడుతుంటారు. అధికారంలోంచి దింపేయాలని చూస్తుంటారు. తెలుగు రాష్ట్రాల్లోనేకాక జాతీయస్థాయిలోను ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు చేస్తున్న పనులుఇవే.ఎన్నికల తరువాత ప్రభుత్వాలు మారి ఈ పార్టీలు అధికారంలోకివస్తే వారూఇలాంటి పనులే చేస్తారు. ప్రస్తుత పరిస్థితులలో పాలనకన్నా కత్తిమీద సాము చేయడం సులభం.

-రాశి, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అక్షరాస్యత ప్రయోజనాలపై అవగాహన పెంచాలి

**ప్రజలు నేటికి కిందిస్థాయిలో ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, విధానాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. బడిబయట పిల్లలసంఖ్య ఇప్పటికీ ఆందోళనకరంగా ఉంది. ప్రపంచబ్యాంకు ప్రకారం 2020నాటికి 6,545,825 మంది ప్రాథమిక వయస్సు పిల్లలు బడిబయట ఉన్నారు. అక్షరాస్యత సాధించడంలో తల్లిదండ్రుల మద్దతులేకపోవడం, చదువుమానేయడం, అభ్యాసంలో వైకల్యాలు, ఆర్థికఇబ్బందులు, పాఠ్యపుస్తకాలలోని పాఠాలను అర్థంచేసుకోవడంలో ఇబ్బంది,ఆడపిల్లలపట్ల వివక్ష వంటి పలుఅంశాలు అడ్డంకిగా ఉన్నాయి. విద్యవల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సి ఉంది.**



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్టు

అక్షరాస్యత అంటే చదవడం,రాయడం, సంఖ్యా నైపుణ్యాల పెంచుకోవడానికే కాదు జీవితాన్ని ఫలవంతం చేసుకోవడానికి అని యునెస్కో (యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్ సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్) తొలిగా 1965లో ఆలోచన చేసింది. ఆ తర్వాత ఇరాన్‌లోని టెహ్రాన్‌లో జరిగిన నిరక్షరాస్యత నిర్మూలనపై మంత్రిత్వశాఖ ప్రపంచ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈఅంశాన్ని చర్చకు తీసుకువచ్చింది.ఆ తర్వాత 1966వ సంవత్సరంలో యునెస్కో జనరల్ కాన్ఫరెన్స్ సెప్టెంబర్ 8వ తేదీన ప్రపంచ లేదా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రకటించింది.అక్షరాస్యత అంటే చదవడం,రాయడం,సంఖ్యాశాస్త్రం తెలుసుకోవడానికే కాదు మూఢత్వం నుంచి మనిషి విముక్తి కావడానికి దోహదపడుతుందని కూడా యునెస్కో ప్రకటించింది. కాని ప్రపంచవ్యాప్తంగా ఎన్నిదేశాలు ఈ ప్రాధాన్యతను గుర్తించి ఆచరణలో పెట్టాయనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.2023 సంవత్సరంపు తాజా సమాచారం ప్రకారం 204ప్రపంచ దేశాల సగటు అక్షరాస్యత శాతం 86.3 శాతం. మొత్తం 132 దేశాలలో గ్రీన్‌లాండ్, ఉత్తరకొరియా, ఉజ్బెకిస్థాన్ అనేమూడు దేశాలలో మాత్రం నూరు శాతం అక్షరాస్యత కలిగి ఉన్నాయి. ఆ తర్వాత వరుసగా 99.97 శాతంతో ఉక్రెయిన్, 99.92 శాతంతో శాన్‌మేరినో,99.89 శాతంతో లెవియా, 999.89 శాతంతో ఎస్టోవియా, 99.83 శాతంతో జెకో రిపబ్లిక్,99.82 శాతంతో లిథియానియా, 99.80 శాతంతో తజకిస్థాన్, 99.77 శాతంతో అజర్‌బైజాన్, 99.78 శాతంతో కజికిస్థాన్ దేశాలు తర్వాత స్థానంలో ఉన్నాయి. అత్యల్ప అక్షరాస్యత రేటు కలిగిన10దేశాలు ఎక్కువగా ఆఫ్రికా ఖండంలోనే ఉన్నాయి. నైజర్,గినియా, సౌత్ సుడాన్, మాలి,సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, బుర్కినా,ఫాసో, సోమాలియా, ఆఫ్ఘనిస్థాన్, బెనిన్,చాద్ దేశాలు అత్యల్ప అక్షరాస్యత రేటును కలిగి ఉన్నాయి. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఏవిధంగా జరుపుకోవాలో కూడా యునెస్కో తెలియచేసింది.అందులో మొదటిది రీడథాన్ నిర్వహించడం.అంటే మీ స్నేహితులు, కుటుంబ సభ్యులు, పొరుగువారిని సమీ కరించి రీడథాన్‌ను నిర్వహించడం. ఇందులోపాల్గొనేవారు కొంత సమయం లేదా కొన్ని పేజీలు చదవమని నిర్దేశించడం. ఆపైవారు చదివిన వాటి గురించి చర్చించేలా వారిని ప్రోత్సహించడం.రెండో అంశం పుస్తకాలను దానం చేయడం. పుస్తక విరాళాలను అంగీక రించే మీస్థానిక లైబ్రరీలేదా కమ్యూనిటీ సెంటర్‌ను ఎక్కడఉందో తెలుసుకొని మీ పాతపుస్తకాలలో కొన్నింటిని విరాళంగా ఇవ్వడం. మీరు మీ ప్రాంతంలోని వెనుకబడిన పాఠశాలలకు కొత్తపుస్తకాలను అందించడం ద్వారా అక్షరాస్యతకు మద్దతు ఇవ్వవచ్చు.మూడో అంశం పుస్తకాల షాపును సందర్శించడం.మీకు ఇష్టమైన పుస్తకాల షాపుకు వెళ్లడం,మీకు ఆసక్తిని కలిగించే పుస్తకాలను కొనుగోలు చేయడం. అదేవిధంగా మీ ప్రాంతంలోని పుస్తక వ్యాపారాలకు మద్దతు ఇవ్వడం ప్రోత్సహించాలి. నాలుగో అంశం కొత్త భాష నేర్చుకోవడం. అక్షరాస్యత నైపుణ్యాలను మెరుగుపరచడానికి కొత్త భాషనేర్చుకోవడం గొప్పమార్గం. ఆన్‌లైన్‌లో మీరు నేర్చుకోవాలను కొనేభాషకు కోర్సుల వివరాలు తెలుసుకొని నేర్చుకోవడం ప్రారంభించాలి. మీరునేర్చుకొనే భాషలో చదవడం, రాయడం, మాట్లాడటం ప్రారంభించాలి. అయిదో అంశం లైబ్రరీలో వలంటీర్‌గా చేరడం, లైబ్రరీలకు వెళ్లి మీకుతెలిసిన భాష గురించి ఇతరులకు చెప్ప డం, పుస్తకాలు చదవాలనుకొనే వారికి సహకారం అందించడం, చదవడం, రాయడానికి సంబంధించిన ప్రాముఖ్యతను తెలియచేయడం వంటిపనులు నిర్వహించడం. ఇక భారతదేశం విషయానికి వస్తే సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు పథకాలు రూపొందిస్తున్నప్పటికీ లక్ష్యం



సాధిస్తామనే నమ్మకం కనుచూపు మేరలో కనిపించడం లేదు. భారతదేశంలో మొత్తంగా సగటున 70.3శాతం అక్షరాస్యత ఉండగా దేశంలో అత్యధిక అక్షరాస్యత కలిగిన 10రాష్ట్రాల జాబితాలో 94 శాతంతో కేరళ ప్రథమ స్థానంలో ఉంది.86.2 శాతంతో ఢిల్లీ 2వస్థానంలో, 86శాతంతో ఛండీఘర్ 3వస్థానంలో,82.8 శాతంతో హిమాచల్ ప్రదేశ్ 4వస్థానంలో 82.3 శాతంతో మహారాష్ట్ర 5వస్థానంలో, 80.1 శాతంతో తమిళనాడు 6వస్థానంలో, 78.8 శాతంతో ఉత్తరాఖండ్ 7వస్థానంలో,78శాతంతో గుజరాత్ 8వ స్థానంలో, 76.3 శాతంతో పశ్చిమబెంగాల్ 8వస్థానంలో, 75.8 శాతంతో పంజాబ్ 9వస్థానంలో, 75.6శాతంతో హర్యానా 10వ స్థానంలోఉంది. మిగి లిన రాష్ట్రాల విషయానికి వస్తే కర్ణాటకలో 75.4 శాతం, మేఘాలయలో 74.4శాతం, ఛత్తీస్‌ఘర్‌లో 70.3 శాతం, మధ్యప్రదేశ్‌లో 69.3 శాతం,ఉత్తరప్రదేశ్‌లో 67.7శాతం, జమ్మూకాశ్మీర్‌లో 67.2శాతం,ఆంధ్రప్రదేశ్‌లో 67శాతం, జార్కండ్‌లో 66.4 శాతం, రాజస్థాన్‌లో 66.1 శాతం, బీహార్‌లో 61.8 శాతంఉంది. అణగారిన వర్గాల సభ్యులను అక్షరాస్యత శక్తి ద్వారా ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడం ద్వారా కేరళ ఈ ఘనతను సాధించింది. నాలుగు సంవత్సరాల వ్యవధిలో అంటే 2016 నుండి 2020వరకు ఆ రాష్ట్రంలో 1,08,057మంది నిరక్షరాస్యులు అక్షరాస్యుల సమూహంలో చేరారు. అక్షరాస్యులుగా మారిన వారిలో గిరిజన సమాజం కూడా ఉంది. 30 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ అక్షరాస్యత ఉద్యమంలో లక్ష్యాలను సాధించగలిగింది. ఆనందించాల్సిన విషయం ఏమిటంటే కేరళవాసులేకాదు, రాష్ట్రానికి వలస వచ్చిన వారు కూడా కనీస అక్షరాస్యత స్థాయిని సాధించారు. ఢిల్లీ ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాలు, ప్రజల్లో అవగాహన ఢిల్లీలో అందరికి అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య కారణంగా86.2 శాతం అక్షరాస్యత స్థాయికి చేరుకొంది.ఢిల్లీ ప్రభుత్వం ఆన్‌లైన్ పాఠశాలను ప్రారంభించడంవంటి దూరదృష్టి కార్యక్రమాలతోపాటు విద్యావ్యవస్థలో తీసుకువచ్చిన మౌలికమార్పుల నేపథ్యంలో సానుకూల మార్పువచ్చింది.ఢిల్లీ 86.2శాతం అక్షరాస్యతతో భారత దేశంలో అత్యధిక అక్షరాస్యత కలిగిన టాప్ 10రాష్ట్రాల జాబితాలో 2వస్థానంలో ఉంది. కేంద్రపాలిత ప్రాంతమైన ఛండీఘఢ్ 100 ప్రభుత్వపాఠశాలల్లో బాల ప్రాజెక్టును ప్రవేశపెట్టింది. ఈ ప్రాజెక్టు కింద కొత్త లాంగ్వేజ్ ల్యాబ్‌లు, సోషల్ సైన్స్ ల్యాబ్‌లు, స్టడీటూర్లు,నాలెడ్జ్‌పార్కులు మొదలైన కార్యక్రమాలు విద్యార్థులలో అభ్యాస ఫలితాలను మెరుగుపరుచుకుంది. మారుతున్న ప్రపంచ పోకడలను గమనించిన కొన్నిరాష్ట్రాలు చెప్పుకోదగ్గ అభివృద్ధిని కనబరచగా, మరికొన్ని ఇప్పటికీ అక్షరాస్యత శాతం మెరుగుపర్చుకోవడానికి కష్టపడుతూనేఉన్నాయి. భారతదేశంలో బీహార్, ఆంధ్రప్రదేశ్,రాజస్థాన్‌లలో అక్షరాస్యతశాతం మెరుగుపడాల్సిన అవసరంఉంది. ప్రపంచంలో 140కోట్ల జనాభా కలిగిన భారతదేశంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడం అంత సులభం కాదు.అయినా భారతదేశం ఎప్పటికప్పుడు తనఅక్షరాస్యతా స్థానాన్ని మెరుగు పర్చుకొనే ప్రయత్నంచేస్తూనే ఉంది. అందులో భాగంగానే కేంద్రప్రభుత్వం కొత్త కేంద్రప్రాయోజిత పథకాన్ని ప్రారంభించింది. 2022-23 మొదలుకొని 2026-27 వరకు ఐదేళ్ల కాలం అమలు పరిచేలా 'న్యూఇండియా లిటరసీ ప్రోగ్రామ్' ప్రారంభించింది. మొత్తం రూ.1037.90 కోట్ల ఆర్థికవ్యయంతో దీనిని అమలు చేయనున్నారు. ఇందులో కేంద్రం వాటా రూ. 700 కోట్లు. మరో రూ.337.90 కోట్లు రాష్ట్రాలవాటాగా దీనిని అమలు చేయనున్నారు. 15ఏళ్ల అంతకంటే ఎక్కువ వయస్సుగల 500 కోట్ల మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు వీలుగా దీనిని అమలు చేయడం ఎన్.ఎల్.పి లక్ష్యం.ఈ పథకంలో ప్రాథమిక అక్షరాస్యత,సంఖ్యాశాస్త్రం, క్లిష్టమైన జీవన నైపుణ్యాలు, వృత్తినైపుణ్యాల అభివృద్ధి, ప్రాథమిక విద్య, నిరంతరం విద్య అనే ఐదు భాగాలు ఉన్నాయి. ఈపథకం లబ్ధిదారులను రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలలోని సర్వేయర్లు మొబైల్ యాప్‌లో ఇంటింటికి సర్వే చేసి గుర్తిస్తారు.అక్షరాస్యులు కాని వారు మొబైల్ యాప్ ద్వారా ఎక్కడి నుండైనా నేరుగా నమోదు చేసుకోవడం ద్వారా కూడా పథకం ప్రయోజనాన్ని పొందవచ్చు. భారతదేశంలో అక్షరాస్యత శాతం కొంత కాలంగా మెరుగుపడింది. రాబోయే సంవత్సరాల్లో ప్రభుత్వ విధానాల రూపకర్తలు దీన్నిమరింత మెరుగ్గా చేయడానికి పెద్ద ప్రణాళికలను కలిగి ఉన్నారు. ప్రభుత్వం 2025 నాటికి ప్రాథమిక పాఠశాలలో సార్వత్రిక పునాది అక్షరాస్యత.సంఖ్యాజ్ఞానాన్ని సాధించడం అత్యవసర లక్ష్యంగా జాతీయ మిషన్‌గా ప్రకటించింది. ప్రజలు నేటికి కిందిస్థాయిలో ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, విధానాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. బడి బయట పిల్లల సంఖ్య ఇప్పటికీ ఆందోళనకరంగా ఉంది. ప్రపంచ బ్యాంకు ప్రకారం 2020నాటికి 6,545,825 మంది ప్రాథమిక వయస్సు పిల్లలు బడిబయట ఉన్నారు. అక్షరాస్యత సాధించడంలో తల్లిదండ్రుల మద్దతు లేకపోవడం, చదువు మానేయడం, అభ్యాసంలో వైకల్యాలు, ఆర్థికఇబ్బందులు,పాఠ్యపుస్తకాలలోని పాఠాలను అర్థం చేసుకోవడంలో ఇబ్బంది,ఆడపిల్లలపట్ల వివక్ష వంటి పలుఅంశాలు అడ్డంకిగా ఉన్నాయి. విద్యవల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సి ఉంది. ●

# సంపద వికేంద్రీకరణే సమస్యకు పరిష్కారం!

గడీల సుధాకర్‌రెడ్డి

పేదరిక నిర్మూలనకు కృషి ఏ మాత్రం జరగకుండానే ఐదు సంవత్సరాలకోసారి ఎన్నికలు వస్తూన్నాయి, పోతూన్నాయి. పేద వాళ్లు నిరుపేదలుగా మారుతూ కటిక దారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతూ నరకప్రాయ జీవితాలను అనుభవిస్తున్నారు. సరైన కూడు, గుడ్డ,వసతి లేక జీవితాలను వెళ్లదీస్తున్నారు. అన్నమో రామచంద్రా అంటున్న అభాగ్యులకు ఈ దేశం ఆలవాలమైపోతున్నదనడానికి ఈ రోజుల్లో నగరాల్లోని, పట్టణాల్లోని అన్నదాన కార్యక్రమాలే ప్రత్యక్ష ఉదాహరణ. నిత్యాన్నదాన కేంద్రాలు ఈ దేశంలో కోకొల్లలు.చేపను పట్టివ్వడంకంటే చేపను సొంతంగా పట్టుకోవడం నేర్పాలనే చైనా సామెత స్ఫూర్తి మనదేశ రాజకీయనాయకుల మెదళ్లకు ఎందుకు ఎక్కడం లేదో? కల్తీ ఆహారంతో దేశ ప్రజలందరూ రోగగ్రస్త జీవనం వెళ్లదీస్తున్నారు.పాలకులకు అన్నిరకాల కల్తీ నివారణపై పట్టింపులేదు ఎందుకనో. మౌలిక సదుపాయాలను ఏ మాత్రం పట్టించుకోకుండా గాలికొదిలేసి అనుచిత ఉచిత పథకాలు అమలు చేయడం ఈ దేశ రాజకీయాలకు పట్టిన దరిద్రం. మొదట అది తొలగిపోతేనే ప్రజాపక్ష రాజకీయాల ద్వారా ప్రజల సంక్షేమానికి అసలైన దారులు వేయబడతాయి. మన 77యేళ్ల స్వాతంత్ర్యానికి అర్థం పరమార్థం. ఎంత వరకైతే ప్రజలు ఉచిత పథకాల కోసం ఆశపడతారో అంతవరకు ఈ దేశ అభివృద్ధి అర్థరహితంగానే మారుతుంది అనేది నగ్నసత్యం. ఇప్పుడు ఓట్లకొరకు మీ గడప దగ్గరికి వస్తున్ననాయకులను ఉచిత విద్య, వైద్య, ఉచిత మంచి నీళ్లు, ఇంకా అందరికి ఆహ్లాదకరమైన వసతి గృహాలు ఇంకెప్పుడు అని అడగాలి. ఎన్నికల దుబారా ఖర్చులను నిలిపివేసేలా ప్రజలు ముందుకొచ్చి ప్రజాసంక్షేమానికి పెద్దపీఠ వేసేలా నాయకుల్లో మార్పును తీసుకురావాలి. అప్పుడే సామాన్యునికి మేలు జరుగుతుంది. పాలకులు ధనతంత్రానికి స్వస్తి పలకాలి. జనతంత్రానికి దారులువేయాలి. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాసంక్షేమానికి నీతి నిజాయితీతో ముందుకెళ్లి పేదల గుండెల్లో నిలిచిపోవాలి. ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాల ద్వారా ప్రజల సంక్షేమానికి కృషి చేసిన దాఖలాలు లేవు. ఎంతసేపు ధన వ్యామోహంతో ప్రపంచ కుబేరులుగా మారడానికే ప్రైవేటీకరణ పెట్టుబడి విధానాలు పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరవడమే గాక అన్నదాతలను విద్యార్థులను ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. పాలకులు మారినా పాలసీలు మారకపోవడం గత మూడు దశాబ్దాలుగా కొనసాగడం ఈ దేశ సామాన్య ప్రజల దురదృష్టం. పేద, ధనిక తేడాలు హస్తిమశకాంతరంగా పెరుగుతున్నాయి. అయినా మోసకారి ధన పిపాస రాజకీయ నాయకుల స్వభావంలో ఇసుమంత మార్పు కన్పించడం లేదు. ప్రపంచ కుబేరుల సరసన చేరే దురదృష్ట రాజకీయాల వల్ల గ్రామాలు మద్యపాన వధ్యశిలకు బలవుతుండగా నగరాలు,పట్టణాలు కాలుష్య కాసారాలై ప్రకృతి విధ్వంసంతో పర్యావరణ అసమతుల్యతతో కరోనా లాంటి మరెన్నో మహమ్మారులకు మానవ జాతి బలికావడం జరుగుతుంది. సగటు మనిషి జీవనంలో అసంతృప్తి. ఎందుకు బతుకుతున్నాంరా ఈ దుష్ట ప్రపంచంలో కాలుష్యకాసార వాతావరణంలో అనేది ఆకాశానికెగసి పడుతుంది. అయినా అర్థం చేసుకుని ముందుకెళ్లే ప్రజాపక్ష, పర్యావరణ రక్ష రాజకీయాలు ఇంకెప్పుడు?వ్యక్తిగత ఆస్తులకు పరిమితి విధించే మౌలికసంస్కరణలు అత్యవసరం. రాజకీయ దుబారా ఖర్చులు అరికడితే అదే సర్వరోగ నివారిణిగా సమాజప్రగతికి సోపానమవుతుంది. పాలకులుమారాలి. ప్రజలుచైతన్యవంతులు కావాలి. అప్పుడే దేశంలో అపసవ్య పోకడలనుండి విముక్తిపొంది సవ్యదిశలో జీవనం గడపడానికి ఆస్కారం ఏర్పడి రాబోయే తరాల ఉజ్వల భవిష్యత్తుకు రహదారి వేసినట్లవుతుంది. నదులు లేనిచోట వంతెనలు నిర్మాణంచేసే రాజకీయ హామీలకు స్వస్తిపలకాలి. స్వేచ్ఛా సమానత్వ సౌభ్రాతృత్వ పునాదికై నాయకులు కృషి చేయాలి. ●

# పేరులో ఏముంది.. జాతి గౌరవం ముఖ్యం!



డాక్టర్ తిరునహరి శేషు

పేరులో ఏముంది అనుకుంటారు కానీ పేరు వ్యక్తి ప్రాంతం, జాతి,ఔన్నత్యాన్ని , ఉనికిని మూలాలను తెలియచేస్తుంది. భారతదేశంలో జరగబోతున్న జి-20 దేశాల సమావేశానికి వస్తున్న విదేశీ ప్రతినిధులకు ఆహ్వానితులకు సెప్టెంబర్ 9న భారత రాష్ట్రపతి ఇస్తున్న విందుకి ది ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అని కాకుండా ది ప్రెసిడెంట్ ఆఫ్‌భారత్ పేరుతో ఆహ్వానాలు పంపటం వివాదాస్పదం అవుతున్న నేపథ్యంలో మోడీ ప్రభుత్వం సెప్టెంబర్ 18 నుండి నిర్వహించే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలలో ఇండియా పేరుని భారత్‌గా మార్చడానికి బిల్లులేదా తీర్మానం చేయబోతున్నారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. భారతదేశాన్ని ఇండియా లేదా భారత్ రెండింటిలో ఏ పేరుతో పిలవాలనే వివాదం రాజ్యాంగాన్ని ఆమోదించే సమయంనుండి ఇప్పటివరకు కొనసాగుతూనే ఉంది. రాజ్యాంగ ముసాయిదాని ఆమోదించే క్రమంలో భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడైన హెచ్.వి కామత్ ఆర్టికల్ 1లో ప్రస్తావించిన ఇండియా దట్ ఈజ్ భారత్ అనే పదంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ రెండు పేర్లు కాకుండా భారతదేశాన్ని హిందుస్థాన్ భరతఖండం భారత్ వర్ష భారత్ అనే పేరు పెట్టాలని ప్రతిపాదించినవారు అప్పటినుండి పేరు విషయంలో వివాదం కొనసాగుతూనే ఉంది. అనేక సందర్భాలలో మన దేశాన్ని ఇండియా పేరు స్థానంలో భారత్ అనేపేరుతో పిలవాలని ప్రతిపాదనలు వచ్చినా అవి కార్యరూపం దాల్చలేదు. భారతదేశానికి జంబూ ద్వీపం,హిందుస్థాన్, ఇండియా,భారత్ అనే పేర్లు ఎలా వచ్చాయనే దానికి చాలా రకాలైన కథలు కథనాలు ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ భారతదేశాన్ని పర్షియన్లు హిందుస్థాన్ అని పిలిచేవారు. బ్రిటిష్ వలస పాలన మొదలయ్యే దాకా మనదేశాన్ని హిందుస్థాన్ అనే పిలిచేవారు కానీ భారతదేశంలో బ్రిటిష్ పాలన మొదలైన తర్వాత బ్రిటిష్ వారు మనదేశం పేరుని ఇండియాగా మార్చారు అనే అభిప్రాయం కూడా ఉంది. మెగస్తనీస్ రాసిన ఇండికా అనే గ్రంథం నుండి ఇండియాకి ఆ పేరు వచ్చిందని చరిత్ర చెబుతుంటే దృశ్యంతుని కుమారుడైన భరతుడు పరిపాలించిన దేశం కాబట్టి భరతఖండం భారత్ వర్ష భారత్ అనే పేరు వచ్చిందని పురాణాలు చెబుతున్నాయి. భారతదేశానికి ఏ పేరు ఎలా వచ్చినా ఈ 77 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో అటు భారత్ ఇటు ఇండియా అనే పేరుని ప్రభుత్వ ప్రైవేట్ కార్యక్రమాలలో విరివిగానే వాడారు అనేది వాస్తవం. కాలానుగుణంగా ప్రపంచంలో అనేక దేశాలు అలాగే దేశంలోని అనేకరాష్ట్రాలు, నగరాలపేర్లు మారిన సందర్భాలను చూస్తూనే ఉన్నాం.ఇటీవల టర్కీ తన పేరుని తుర్కియే గాను, గతంలో పర్షియా పేరు ఇరాన్‌గాను మన పొరుగుదేశాలైన బర్మా పేరు మయన్మార్‌గాను, బ్రిటిష్ అన్నవాళ్లను చెరిపిస్తూ సిలోన్ పేరుశ్రీలంకగాను, మాసిడోనియా పేరుని నార్త్ మాసిడోనియాగాను మార్చుకున్నాయి. జకోస్లేవికియా విడిపోతున్న సందర్భంలో చెక్ స్లోవేకియాగా రెండు దేశాలు కొత్త పేర్లతో ఏర్పడ్డాయి.భారతదేశంలో కూడా వివిధరాష్ట్రాలు తమ రాష్ట్రాల పేర్లను మార్చుకున్నాయి. పశ్చిమబెంగాల్ పశ్చిమబంగా గాను, ఒరిస్సా ఒడిస్సాగాను అస్సాం అసోంగాను, ఉత్తరాంచల్ ఉత్తరాఖండ్‌గాను మద్రాస్ తమిళనాడుగాను ఇటీవల కేరళ రాష్ట్రం పేరుని కేరళంగాను మార్చుకున్నాయి. తమ దేశాల సంస్కృతిని చరిత్రను ప్రతిబింబించడానికి వలసవాద బానిసత్వ భావజాలం నుండి బయటపడటానికి అనేక దేశాలు తమ దేశాల పేర్లను మార్చుకుంటున్నాయి. అదే క్రమంలో బ్రిటిష్ భావజాల బానిస మనస్తత్వం నుండి బయటపడటానికి బ్రిటిష్‌వాళ్లు పెట్టిన ఇండియా పేరుని వాడకుండా భారత్ అనే ఒకేపేరుతో పిలవాలని ప్రభుత్వం పేరుమార్పు ప్రతిపాదనలు తెలుస్తున్నట్లుగా చెబుతుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 1లో ఇండియా దట్ ఈస్ భారత్ అని పేర్కొన్నారు. అంటే భారత రాష్ట్రాల సమాఖ్య అనిఅర్థం. రాజ్యాంగంలో భారత్ ఇండియా రెండు పేర్లకి ప్రాధాన్యత దక్కిందనే చెప్పాలి. అయితే ఈ రెండు పేర్ల విషయంలో అనేక సందర్భాల్లో వివాదం ఏర్పడినప్పుడు కోర్టుల జోక్యాన్ని కోరినప్పుడు 2016లోను 2020లోనూ మనదేశం పేరుని ఇండియా నుండి భారత్‌గా మార్చాలని దాఖలైన పిటిషన్ల విషయంలో దేశాన్ని ఏ పేరుతోనైనా బేషుగ్గా పిలుచుకోవచ్చని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులైన టిఎస్ ఠాకూర్ జస్టిస్ బాబ్డేలు వ్యాఖ్యానించారు. ఇప్పుడు భారత ప్రభుత్వం రాజ్యాంగం గుర్తించిన రెండుఅధికారిక నామాలలో ఇండియాను తొలగించాలంటే ఆర్టికల్ వన్‌కి సవరణలు ప్రతిపాదించాలి. ఆ ప్రతిపాదన పార్లమెంటులో సాధారణ మెజార్టీతో కాకుండా టుథర్డ్ మెజార్టీతో (66 శాతం) ఆమోదించాలి. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పేరుమార్పు ప్రతిపాదన తెరపైకి తెచ్చారు.ఇటీవల జరిగిన పార్లమెంటు వర్షాకాల సమావేశాలలో దేశంలోని మూడుక్రిమినల్ లాల పేర్లు భారత న్యాయ సంహిత,భారత సాక్ష్యబిల్,భారతీయ నాగరిక సురక్ష సంహితలుగా మార్చిన క్రమంలోనే మనదేశం పేరుని ఇండియా నుండి భారత్‌గా అధికారికంగా మార్చేప్రతిపాదన పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో పెట్టబోతున్నారనే వార్తలు బలంగా వినపడుతున్నాయి. పేరు మార్చాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని విపక్షాలు ప్రశ్నిస్తుంటే మారిస్తే మీకు వచ్చే అభ్యంతరం ఏమిటని అధికార పక్షం ఎదురు ప్రశ్నిస్తుంది. పేరు మార్పు ప్రతిపాదన కూడా రాజకీయ రంగు పులుముకున్నట్లుగానే కనపడుతుంది. వలసవాద బ్రిటిష్ భావజాల బానిస మనస్తత్వంనుండి బయటపడటానికి పేరుమార్పు ప్రతిపాదన తెస్తున్నాం అని అధికారపక్షం చెబుతుంటే 28విపక్ష పార్టీలతో ఏర్పాటైన ఇండియా కూటమిని దెబ్బతీసే రాజకీయ వ్యూహంలో భాగంగా దేశంలో ఉన్న ప్రధాన సమస్యలను పక్కదారి పట్టించి ప్రజల ముందు చర్చకురాకూడదనే రాజకీయ వ్యూహంలో భాగంగానే పేరు మార్పు ప్రతిపాదన తెస్తున్నారని విపక్షాలు భావిస్తున్నాయి. కొన్ని అంశాల పట్ల రాజకీయ పార్టీలు రాజకీయ కోణంలో కాకుండా దేశం విశాల ప్రయోజనాల దృష్టితో ఆలోచన చేయాలి. పార్టీల ఎత్తుగడలు రాజ కీయ వ్యూహాలు ఎలా ఉన్నా ప్రజాస్వామ్యంలో మెజార్టీ ప్రజల మనోగతమే ప్రభుత్వాల ఆచరణాత్మకం కావాలి. పేరుమార్పు దేశ ప్రతిష్ట జాతి గౌరవాన్ని పెంచేది అయితే అభ్యంతరాలు ఉండాల్సిన అవసరం లేదు. ●

# దృష్టి మరల్చేందుకే సనాతన రగడ

## కేసులన్నీ చట్టపరంగా ఎదుర్కొంటా

### తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్



**చెన్నై, సెప్టెంబరు 7:** సనాతన ధర్మంపై తాను చేసిన వ్యాఖ్యలను బిజెపి వక్రీకరిస్తోందని డిఎంకె నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ అన్నారు. ఈ విషయంలో తనపై నమోదైన అన్ని కేసులను చట్టబద్ధంగా ఎదుర్కొంటానని తెలిపారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారి తీసిన విషయం తెలిసిందే. బిజెపి శ్రేణుల నుంచి తీవ్రస్థాయిలో ఆయన విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ తరుణంలో ఆయన స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోడీని ఉదయనిధి విమర్శించారు. ఆయనను ప్రపంచ యాత్రికుడు అంటూ ఎద్దేవా చేశాడు. మణిపుర్‌లో జరుగుతున్న హింసపై ప్రశ్నలను ఎదుర్కోవడానికి భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. గత తొమ్మిదేళ్లుగా బిజెపి ఇచ్చిన హామీలేవీ నెరవేర్చలేదు. ప్రజా సంక్షేమానికి మీరు ఏం చేశారన్నదే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఎదురవుతున్న ప్రశ్న. ఈ నేపథ్యంలోనే బిజెపి నేతలు నా వ్యాఖ్యల్ని వక్రీకరించారు. దీన్ని వారు తమని తాము రక్షించుకోవడానికి ఆయుధంగా వాడుకొంటున్నారు అని ఉదయనిధి అన్నారు. గౌరవప్రదమైన పదవుల్లో ఉండి ఇలా అపవాదులు మోపుతున్నందునకు నేనే మీ పై కేసులు పెట్టాలి. కానీ మీ మనుగడ కొనసాగానికి ఇదే ఆధారమని నాకు తెలుసు. బతుకుతెరువుకు మీరు మరో మార్గం తెలియదు. అందుకే మీపై కేసులు పెట్టొద్దని నిర్ణయించుకున్నా. మేం డిఎంకె వ్యవస్థాపకుడు, ద్రవిడ దిగ్గజం అన్నాదురై రాజకీయ వారసులం. మేం ఏ మతానికి వ్యతిరేకం కాదని అందరికీ తెలుసు అని ఉదయనిధి అన్నారు. ఏ మతమైనా ప్రజలను సమానత్వం వైపు నడిపిస్తూ, సౌభ్రాతృత్వాన్ని బోధించినట్లయితే నేనూ ఆధ్యాత్మికవాదినే. ఒకవేళ ఏదైనా మతం కులాల పేరిట ప్రజలను విభజిస్తూ అంతరానితనం, బానిసత్వాన్ని బోధిస్తే అలాంటి మతాన్ని వ్యతిరేకించే వారిలో నేను ముందుంటాను అని గతంలో అన్నాదురై అన్నట్లు తెలిపారు. బిజెపి వీటిని అర్థం చేసుకోకుండా కేవలం బురదజల్లే ప్రయత్నాల్లో మాత్రమే ఉందని ఉదయనిధి అన్నారు. మోడీ, ఆయన బృందం పూర్తిగా ఈ కార్యక్రమాల్లోనే నిమగ్నమైందని విమర్శించారు. తమిళనాడులో డిఎంకె తరహాలో కేంద్రంలో బిజెపి ఒక్క ప్రగతిశీల పథకమైనా ప్రవేశపెట్టిందా? అని ప్రశ్నించారు. మణిపుర్ హింస వంటి అంశాల నుంచి దేశ ప్రజల దృష్టిని మళ్లించేందుకు మోడీ, ఆయన బృందం తన వ్యాఖ్యల్ని ఆయుధంగా మలచుకుంటోందన్నారు.



# చంద్రుడిపై ఎకరం స్థలం రూ.10వేలు

## భార్యకు ఇచ్చిన కానుక

**కోల్‌కతా, సెప్టెంబరు 7:** ఇటీవల భారత్ చేపట్టిన చంద్రయాన్ 3 విజయవంతం అయిన నేపథ్యంలో జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు చంద్రుడిపైకి తమ స్పేస్ క్రాఫ్టులను పంపాలని నిర్ణయించాయి. త్వరలోనే చంద్రుడిపై ల్యాండర్లు, రోవర్ల ట్రాఫిక్ అధికమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఆ సంగతి అలా ఉంచితే ఓ భర్త తన భార్యకు చంద్రుడిపై ఎకరం స్థలాన్ని కానుకగా ఇవ్వడం ఆసక్తిగొలుపుతోంది. లూనా సొసైటీ ఇంటర్నేషనల్ అనే సంస్థ చంద్రుడిపై స్థలం అమ్మకాలు సాగిస్తోంది. పశ్చిమబెంగాల్‌లోని ఝుర్ గ్రామ్ జిల్లాకు చెందిన సంజయ్ మహతో, అనుమిక దంపతులు. వాళ్లది ప్రేమ వివాహం. చందమామను అందిస్తానని పెళ్లికి ముందు సంజయ్ మహతో అనుమికకు హామీ ఇచ్చాడట. తన భార్య పుట్టినరోజు రావడంతో లూనా సొసైటీ ఇంటర్నేషనల్ సంస్థ ద్వారా అతడు ఎకరం స్థలాన్ని రూ.10వేలకు కొని, ఆ సర్టిఫికెట్‌ను భార్యకు కానుకగా ఇచ్చాడు.


భార్య అనుమిక కళ్లలో ఆనందం చూసి సంజయ్ మహతో ముగ్ధుడయ్యాడు. కాగా చంద్రుడిపై ప్లాట్ కొనుగోలుకు ఏడాది పట్టిం దట. చంద్రుడిపై స్థలం ఎవరికీ చెందినది కాక పోవడంతో, అక్కడ ప్రైవేట్ ఓనర్ షిప్ సాధ్యం కాదు. అయితే కొన్ని సంస్థలు చంద్రుడిపై స్థలాన్ని విక్రయిస్తూ, వినియోగదార్లకు ఆ స్థలం తాలూకు సర్టిఫికెట్లను అందిస్తున్నాయి. ఇది చెల్లుబాటు అవు తుందా; లేదా అని ఆలోచించకుండా కొందరు కొను గోళ్లకు ముందుకు వస్తుండడం ఆశ్చర్యం కలిగించే అంశం.

# రాజ్యసభలో 25వరకూ పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ బిల్లులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** రాజ్యసభలో 25 ప్రభుత్వ బిల్లులు ఆమోదానికి నోచుకోకుండా పెండింగ్‌లోఉన్నాయి. పంచాయతీ ఎన్నికల కోసం 1992లో ప్రతిపాదించిన ఇద్దరుపిల్లల నిబంధన బిల్లుకూడా ఇప్పటికీ రాజ్యసభలో పెండింగ్‌లోనే ఉంది. ఇతరత్రా ఢిల్లీ అద్దె సవరణ బిల్లు 1997 కూడా ఆమోదం పొందలేదు. అద్దె, మరమ్మతులతోపాటు అద్దెకున్నవారిని ఖాళీచేయించే విధానాలను రూపొందించిన బిల్లును కూడా సవరణబిల్లు తెచ్చారు. ఇక టెలికామ్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రాయ్ చట్టంలో కూడా కొన్ని సడలింపులు తెస్తున్నారు. రెగ్యులేటర్ల నియామకానికి సంబంధించి ఈ సడలింపులు తెస్తోంది. సహజంగా బిల్లులు లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లులు సభ రద్దుకావడంతో మురిగి పోతాయి. అయితే రాజ్యసభలో మాత్రం రద్దుతో సంబంధంలేకుండా ఈ బిల్లులు ఉంటాయి. ఈ సభలో ప్రవేశపెట్టిన అన్ని పెండింగ్ బిల్లులు లైవ్ రిజిష్టరుతో ఉంటాయి. ప్రభుత్వం ఉపసంహరించుకుంటే తప్ప ఈ బిల్లులన్నీ సజీవంగానే ఉంటాయి. 1992లోని రాజ్యాంగం 79వ సవరణ బిల్లులో పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఇద్దరుపిల్లల నిబంధనను పాటించాలి. ఈ బిల్లుకు సవరణలు తెచ్చే అంశంపై ఉన్న బిల్లు పార్లమెంటులోనే పెండింగ్‌లో ఉంది. రాజకీయ పార్టీలమధ్య ఏకాభిప్రాయ సాధన లేకపోవడంతో ఈబిల్లు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. 2005లో లోక్‌సభలో సమాజ్‌వాదినేత అఃలేష్ యాదవ్ ఇచ్చిన ప్రశ్నకు లిఃతపూర్వక సమాధానం ఇచ్చింది. ఇతర బిల్లులు పరంగా చూస్తేమున్సిపాలిటీల షెడ్యూలు ప్రాంతాలకు విస్తరణ బిల్లు 2001, విత్తన బిల్లు 2004, భారతీయ వైద్యం, హోమియోపతి, ఫార్మసీ బిల్లు 2005, ట్రాయ్ సవరణ బిల్లు2008, గనులశ్శాఖ సవరణ బిల్లు 2011, అంతర్‌రాష్ట్ర వలసకార్మికుల క్రమబద్దీకరణ ఉపాధి, సేవా నిబంధనల సవరణ బిల్లు 2011 వంటివి ఇప్పటికీ రాజ్యసభలో పెండింగ్‌లోనే ఉన్నాయి. తమిళథనాడులో శాసనమండలి రద్దుబిల్లు 2012, భవనం ఇతర నిర్మాణరంగ కార్మికుల సంబంధిత చట్టాల సవరణ బిల్లు 2013, ఉపాధికల్పన కార్యాలయాలు విధిగా వేకెన్సీల ప్రకటన2013 బిల్లు, రాజస్థాన్ శాసనమండలి బిల్లు 2013, రిజిస్ట్రేషన్ 2013నాటి బిల్లుకు సవరణ తెచ్చే బిల్లు, ఢిల్లీ రెంట్ రద్దుబిల్లు 2013 వంటివి ఉన్నాయి. వీటితోపాటే 2013నాటి అస్సాం శాసనమండలి బిల్లు, 2013 నాటి ఎస్సీఎస్టీ పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాలో ్రపాతినిధ్యం, తిరిగి సర్దుబాట్లు మూడో బిల్లు, వక్ఫ్ ఆస్తులు, తొలగింపు, ఆక్ర మణలు సవరణల బిల్లు 2014, రాజ్యాంగంలోని ఎస్టీ ఉత్తర్వుల సవరణ బిల్లు 2019 అస్సాంకు సంబంధించిన బిల్లుపెండింగ్‌లో ఉంది.

# 'నిషిమురా' తోక చుక్క

## మళ్లీ 400 యేళ్లకు కానీ కనిపించదు!



**టోక్యో, సెప్టెంబరు 7:** సౌర వ్యవస్థలో ఓ అరుదైన తోక చుక్క ఈ నెల 12న కనిపించనుంది. దీని పేరు నిషిమురా. జపాన్ శాస్త్రవేత్త హిడియో నిషిమురా దీన్ని ఈ యేడాది ఆగస్టు 12న తొలిసారి కనిపెట్టారు. ఇది కిలోమీటర్‌పరిమాణంలో ఉంటుంది. భూమికి 80మిలియన్ కిలోమీటర్ల దూరం నుంచి ఈ నెల 12న ఇది వెళ్లనుంది. ఉత్తరార్ధ గోళంలోని వారికి ఇది స్పష్టంగా కనిపించనుంది. ఇప్పుడు దీన్ని చూడలేని వారికి మరో అవకాశం ఉండదు. ఎందుకంటే 400 ఏళ్ల తర్వాతే మళ్లీ ఇది భూమికి సమీపంగా వస్తుంది. నేరుగా కంటితో కాకుండా ఏదైనా పరికరం సాయంతో దీన్ని స్పష్టంగా చూడవచ్చు. ఆకాశంలో ఇది ఉన్న స్థానం దృష్ట్యా నేరుగా కంటితో చూస్తే అస్పష్టంగా అనిపిస్తుంది. తెల్లవారుజాము సమయంలో, సూర్యోదయానికి అరగంట ముందు ఈశాన్య దిక్కున నింగివైపు చూస్తే ఈ తోక చుక్క కనిపిస్తుంది. సూర్యుడికి చేరువ అయ్యే కొద్దీ ఇది మరింత ప్రకాశవంతంగా మారుతుంది. కానీ భూమి పై నున్న వారికి కనిపించదు. మంచి బైనాక్యులర్ సాయంతో కచ్చితమైన దిశలో చూస్తే ఇది కనిపిస్తుందని నాసా సెంటర్ ఫర్ నియర్ ఎర్త్ ఆబ్జెక్ట్స్ స్టడీస్ మేనేజర్ పాల్ చోడాస్ సూచించారు. సెప్టెంబర్ 17న సూర్యుడికి ఇది చేరువగా వెళుతుంది.

# మేం ఉక్రెయిన్‌కు అణు తూటాలను ఇస్తున్నాం

## బహిరంగంగా వెల్లడించిన అమెరికా

**వాషింగ్టన్, సెప్టెంబరు 7:** రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. ఉక్రెయిన్‌కు డిప్లిటెడ్ యురేనియంతో చేసిన అణు తూటాలను అందించనున్నామని అమెరికా బహిరంగంగా ప్రకటించింది. ఆ దేశానికి ప్రకటించిన బిలియన్ డాలర్ల సైనిక సాయంలో భాగంగా ఈ చర్యను చేపట్టినట్లుపేర్కొంది. ఉక్రెయిన్ ఆక్రమిత భాగాల నుంచి రష్యా దళాలను పారదోలడానికి వీటిని వినియోగించనున్నారని అమెరికా పేర్కొంది. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ కీవ్‌లో పర్యటిస్తున్న వేళ ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. ఈ ప్యాకేజీలో భాగంగా 120 ఎంఎం యురేనియం ట్యాంక్ తూటాలు ఎం1 అబ్రామ్ ట్యాంకులు, ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలు, లాంగ్ రేంజ్ రాకెట్ లాంచర్లు, శతఘ్ని గుండ్లు ఇవ్వనుంది. సాయుధ వాహనాలకు ఉండే కవచాలను చేధించడానికి వీటిని వినియోగిస్తారు. త్వరలోనే ఉక్రెయిన్‌కు 31 ఎం1 అబ్రామ్ ట్యాంకులు అందనున్నాయి. ఇవి వినియోగించేందుకు వీలుగా ఈ తూటాలను సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. కచ్చితంగా ఎన్ని యురేనియం రౌండ్లను అందిస్తోందో మాత్రం అమెరికా వెల్లడించలేదు. ఇప్పటికే ఈ రకం తూటాలను ఇస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని రష్యా హెచ్చరించింది. గతంలో ఉక్రెయిన్‌కు ఛాలెంజర్ 2 ట్యాంకులు వినియోగించేందుకు వీలుగా బ్రిటన్ యురేనియం తూటాలను అందించింది. అమెరికా ఇవ్వటం మాత్రం ఇదే తొలిసారి. అణ్వాయుధాలు తయారు చేయడానికి యురేయినం వినియోగిస్తారు. డిప్లిటెడ్‌యురేనియం అమర్చిన తూటాను పేల్చితే ఓ బలమైన ఆయుధం వలె పనిచేస్తుంది. ఈ క్రమంలో ట్యాంకులకు అమర్చే బలమైన లోహ కవచాలను కూడా చీల్చుకుని వెళుతుంది. దీనికి తోడు అది కొన్ని వందల డిగ్రీల సెంటిగ్రేడ్ వేడిని అందుకొంటే స్వయంగా మండుతుంది. అమెరికా 1970 నుంచి వీటితో కవచ ఛేదక తూటాలను తయారు చేయడం మొదలుపెట్టింది. దీంతోపాటు ట్యాంక్ కవచాలు తయారుచేసే మిశ్రమాల్లో కూడా వాడుతోంది. ఇరాక్‌లోని 300 ప్రదేశాల్లో డియూ తూటాల అవశేషాలను గుర్తించారు. వీటిని శుభ్రం చేయడానికి అప్పట్లో కనీసం 30 మిలియన్ డాలర్లు అవుతుందని అంచనావేశారు. ఇరాక్ యుద్ధంలో అమెరికా 300 టన్నుల డిప్లిటెడ్ యురేనియం వాడినట్లు ఆరోపణలున్నాయి. ఈ దెబ్బకు ఇరాక్‌లోని ఫలూజా నగరంలో హీరోషిమా, నాగసాకీ కంటే అత్యధిక రేడియేషన్ ఉందని నిపుణులు చెబుతున్నారు.



# జి20 అతిథులకు అపూర్వ ఆతిథ్యం

## మూడురోజుల పాటు ఢిల్లీలో అంతర్జాతీయ సందడి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశ రాజధాని ఢిల్లీలో మొట్టమొదటిసారిగాజరుగుతున్న జి20 దేశాల కూటమి సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసారు. ఆతిథ్యదేశాల అధినేతలు, ప్రతినిధులకు మునుపెన్నడూ చూడని విధంగా ఆతిథ్య ఏర్పాట్లుచేస్తున్నారు. ఆహ్వానాలనుంచిభద్రత, వసతులకల్పన తదితర పనులపై కేంద్రంప్రత్యేశ్రద్ధచూపిస్తోంది. ఈనెల 9,10 తేదీల్లో జరిగే సదస్సుకు ప్రపంచనేతలు ఒక్కొక్కరుగా ఇప్పటికే ఢిల్లీచేరుకుంటున్నారు. సదస్సు జరగనున్న ప్రగతి మైదాన్‌లోని భారత మండపం ప్రాంగణాన్నిర భారతీయ సంస్కృతిని చాటేలా తీర్చిదిద్దారు. విదేశీ అతిథులను ఆకట్టుకునేలా ఘనంగా ఏర్పాట్లుచేసారు. ఇక న్యూఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో సువిశాల పార్కింగ్ సదుపాయం, ప్రత్యేకారిడార్ సహా అన్ని ఏర్పాట్లుపూర్తిచేసింది. 70 మంది వివిఐపిల విమానాలు పాలం టెక్నికల్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతాయి. ఎయిర్‌ఫోర్స్ వన్ సహా కొన్ని విమానాలను పాలయం ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లోపార్క్ చేస్తారు. అత్యవసర పరిస్థితులకోసం లక్నో, జైపూర్; ఇండోర్, అమృత్‌సర్‌లలోని నాలుగు రిజర్వు ఎయిర్ పోర్టులను సిద్ధంచేసారు. సఫ్దర్‌జంగ్ ఎయిర్‌పోర్టునుంచి అత్యవసర విధులకోసం ఎయిర్‌ఫోర్స్, ఎన్ఎస్‌జి హెలికాప్టర్లను మాత్రమే టేకాఫ్, ల్యాండింగ్‌కు అనుమతిస్తారు. దేశాధినేతలకు ఆహ్వానం పలికేందుకు ఢిల్లీ ఎయిర్ పోర్టులో మూడు ఆతిథ్య లాంజ్‌లు సిద్ధంచేసారు. వీటిలో వారు తమ నిబంధనలు పూర్తిచేసు కుని వేగంగా వెళ్ళిపోవచ్చు. జి20 సదస్సు వేదికగా భారత్ డిజిటల్ రంగంలో తన సామర్థ్యానిన్ర ప్రపంచానికి చాటిచెప్పనుంది. ఆధార్,యుపిఐ సహా డిజిటల్ ఇండియా ప్రస్థానాన్ని అతిథుల కళ్లకు కట్టేలా ఏర్పాట్లుచేసారు. దేశం సాధించిన సాంకేతిక విజయాలను వర్చువల్ రియాలిటీషోతో ప్రదర్శనిస్తారు. దీనితోపాటు ఆస్క్ గీత అనే అప్లికేషన్ వినియోగించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. దీనితో ఎవరైనా జీవితానికి సంబంధించిన ప్రశ్నలకు భగవద్గీత ఆధారంగా జవాబులు తెలుసుకోవచ్చని సమాచార సాంకేతికశాఖ అధికారులు తెలిపారు. అలాగే జి20 సదస్సుకు వచ్చే విదేశీ అతిదులకు భారతీయ సాంప్రదాయ శాఖాహార వంటకాలను రుచిచూపిస్తున్నారు. ఉత్తరభారతావనికి చెందిన మొగలాయి వంటకాలతోపాటు దక్షిణాది వంటకాలు, ప్రఖ్యాత ఢిల్లీ చాందినీచౌఐక్‌నుంచి వివధ రకాల చాట్‌పదార్థాలు, తృణధాన్య వంటకాలను అతిథులకు వడ్డించనున్నారు. అలాగే ఢిల్లీలోకి వచ్చే ప్రతి ఒక్కరినీ స్కాన్‌చేసే సిసిటివిల్లో ముఖగుర్తింపు సాంకేతికతను కృత్రిమ మేధతో జోడించారు. చిత్రాలతోపాటు ఆడియో డేటాను ఇది సేకరించగలదని పోలీసులు తెలిపారు. పోలీస్ స్టేషన్లలో రికార్డయిన నేరస్థుల ఫోటోలతో ఇది సరిపోల్చుకుని అధికారులకు వెంటనే సమాచారం అంది స్తాయి. న్యూఢిల్లీమున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలో మొత్తం 16వేల స్మార్ట్ విద్యుద్దీపాలను ఏర్పాటుచేసారు. జి20 సదస్సుకు వస్తున్న దేశాధినేతలకు బంగారం వెండిపాత్రల్లో విందు వడ్డిస్తున్నారు. భారతీయ సాంప్రదాయాలు, హుందాతనం ఉట్టిపడేలా పాత్రలు సిద్ధంచేసారు. ఓసంస్థకు కాంట్రాక్టు అప్పగించి చేయించారు. ఒక్కోపాత్రకు ఒక్కో విశిష్టత ఉందని చెప్పారు. ముందు వివిధ రాష్ట్రాల్లో పర్యటించామని భారత సంస్కృతికి అద్దంపట్టేలా వీటిని తయారుచేసినట్లు తెలిపారు. దక్షిణభారతంలో పర్యటించి అరిటాకు డిజైన్ ఉన్న కంచాన్ని తయారుచేసారు. జాతీయ పక్షి నెమలి ఆకృతిలో మంచినీరు అందించే పాత్రలురూపొందించారు. పానీయ పాత్రలపై పుష్పాలు, లతలను ముద్రించారు. పండ్లు అందించేందుకు నెమలి పింఛం ఆకృతిలో ప్లేట్ సిద్ధంచేసారు. వెండి కంచంలో భారత జాతీయ చిహ్నాం మూడు సింహాలను ముద్రించారు. భారతీయ సంస్కృతికి అద్దంపట్టేలా కేంద్రం తయారుచేయించి సిద్ధంచేసింది.



# అతిథులకు స్పెషల్ మెనూ

## స్ట్రీట్ ఫుడ్స్, మిల్లెట్స్ డిషెస్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** ప్రపంచం ఇప్పుడు భారత్ వైపు చూస్తోంది. జి20 సదస్సుకు ఢిల్లీ ముస్తాబైంది. 20 దేశాల కూమటి నేతల సమావేశానికి సర్వం సిద్ధమైంది. ఢిల్లీలోని ప్రగతి మైదానంలో ఈ నెల 9, 10 తేదీల్లో జి20 నేతల సదస్సు జరగనుంది. విదేశీ అతిథుల కోసం భారతీయ సంప్రదాయ విందును అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. స్ట్రీట్ ఫుడ్‌తో పాటుగా మిల్లెట్స్‌తో చేసిన డిషెస్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. భారతీయ ప్రాంతీయ వంటకాలను మెనూలో చేర్చారు. జి20 సమావేశానికి దేశ రాజధాని నగరం ఢిల్లీ ముస్తాబవుతోంది. సమావేశాల్లో పాల్గొనే వివిధ దేశాల నేతలు, అధికారులకు రుచికరమైన భారతీయ స్ట్రీట్ ఫుడ్, చిరుధాన్యాలతో తయారు చేసిన తినుబండారాలను అందిచేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఢిల్లీలోని చాందినీ చౌక్‌లో లభించే నోరూరించే స్ట్రీట్ ఫుడ్ కూడా మెనూలో చేర్చారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో పండే చిరుధాన్యాలతో చేసిన వంటకాలను దేశాధినేతలకు, వారితో పాటు వచ్చే అధికార బృందాలకు రుచి చూపించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. వాతావరణానికి తగినట్లుగా, అత్యుత్తమ స్థాయి పోషక విలువలతో కూడిన డిషెస్, స్నాక్స్ సిద్ధం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, జి20 సదస్సు పది కాలాల పాటు గుర్తుండిపోయే విధంగా జి20 తోటను ఏర్పాటు చేయబోతున్నారు. ఈ సమావేశాల్లో పాల్గొనే వివిధ దేశాల నేతలు తమ తమ దేశాలకు చెందిన ఓ మొక్కను ఈ తోటలో నాటబోతున్నారు. ఈ సదస్సు జరిగే భరత మండపం ప్రాంగణంలో ఈ తోటను పెంచుతారు. ఈ సమావేశాల్లో పాల్గొనే వివిద దేశాల నేతల కుటుంబసభ్యులు భారత్ సందర్శనను మధుర జ్ఞాపకంగా గుర్తుంచుకోవడానికి వీలుగా మన దేశంలోని సుప్రసిద్ధ హస్తకళలపై ప్రదర్శనలు నిర్వహిస్తారు. అదేవిధంగా షాపింగ్ కోసం నేషనల్ గేలరీ ఆఫ్ మోడర్న్ ఆర్ట్‌కు తీసుకెళ్తారు. ప్రపంచ నేతలు బస చేసే హోటళ్లు వినూత్నమైన, సృజనాత్మకమైన పద్ధతుల్లో రకరకాల చిరుధాన్యాల వంటకాలను తయారుచేయడంలో పోటీ పడుతున్నాయి. ఈ సమావేశాల్లో పాల్గొనే వివిధ దేశాల నేతలకు, ప్రతినిధి బృందాలకు ఇవ్వబోయే బహుమతులపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ముఖ్యంగా మన దేశంలోని హస్త కళలు, టెక్స్‌టైల్, చిత్రకళ సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ బహుమతుల్లో ఆత్మీయత కనబడాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మంత్రులకు సూచించారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన సందేశం ప్రతిబింబించే విధంగా బహుమతులను ఎంపిక చేస్తున్నారు. ప్రతీ అడుగులోనూ భారతీయత ప్రతిబింబించేలా ఏర్పాట్లు, మెనూ, బహుమతులు సిద్ధం చేస్తున్నారు.

# విదేశీ ప్రతినిధులకు యుపిఐ చెల్లింపులపై అవగాహన

## జి20 ప్రతినిధుల ఖాతాల్లోకి రూ.1000 జమ

## భారత్‌లో యుపిఐ చెల్లింపులు చేసుకునేందుకు వెసులుబాటు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** జి20 సదస్సుకోసం భారత్‌కు వస్తున్న విదేశీప్రనిధుల ఖాతాల్లో వెయ్యి రూపాయలు చొప్పున ప్రభుత్వం జమచేస్తున్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఇదంతా కేవలం భారత్‌లో యుపి లావాదేవీలు ఏ తీరున జరుగుతున్నాయో అవగాహన కల్పించేందుకేనని కేంద్రం ఇలా చేస్తున్నట్లు తెలుస్తోంది. యుపిఐ చెల్లింపులతో భారత్‌లోనగదు రహిత లావాదేవీలు ఎలా జరుగుతున్నాయో వారే ఆచరణాత్మకంగా అవగాహన పెంచుకునేందుకు ఈ చర్యలుచేపట్టిందని తెలుస్తోంది. తద్వారా విదేశీప్రతినిధులు భారత్‌లో తొలిసారి యుపిఐ చెల్లింపులుచేసేలా ప్రోత్సహిస్తోంది. యుపి వ్యాలెట్‌లలో వెయ్యివరకూ సొమ్ములు డిపాజిట్‌చేయనుంది. తమ ఫోన్లనుంచి యుపిఐ ద్వారా చెల్లింపులుచేసేందుకు వెసులుబాటు కల్పించింది. యుపిఐని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఇందుకోసం రూ.10 లక్షలు కేటాయించింది. యుపిఐని భారత్ స్వయంగా అభివృద్ధిచేయగా చిల్లర చెల్లింపుల పరంగా ఎన్నో రికార్డులు సృష్టించింది. ఈక్రమంలోనే భారత్ సక్సెస్‌చేసిన యుపిఐ చెల్లింపులు ఇతర దేశాల్లోకూడా అమలవుతున్నాయి. యుపిఐ చెల్లింపులకోసం శ్రీలంక, ఫ్రాన్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్,సింగపూర్‌దేశాలు భారత్‌తో ఒప్పందంచేసుకున్నాయి. మరికొన్ని దేశాలు యుపిఐ వాడుకునేందుకు ఆసక్తిచూపిస్తున్నాయి. మరోవైపు ఈ ఏడాది తొలినాళ్లలో విదేశాలనుంచి భారత్‌కు వచ్చే పర్యాటకులకు యుపిఐ చెల్లింపులకు ఆర్థిక మంత్రిత్వశాఖ అనుమతులిచ్చింది. భారత్‌ప్రయాణాల్లో వారుయుపిఐ చెల్లింపులు చేయవచ్చని తెలిపింది. అంతేకాకుండా డిజిటల్ విప్లవాన్ని జి20 సదస్సులో కేంద్ర ప్రభుత్వంప్రదర్శిస్తోంది. యుపిఐ మాత్రమే కాకుండా హాజరయ్యే దేశాలప్రతినిధులకు ఆధార్‌కార్డులు, డిజిలాకర్ సేవలు వివరిస్తున్నారు. ప్రత్యేకంగా సిద్ధంచేసిన భాషిని ఓపెన్‌నెట్‌వర్క్ ఫర్ డిజిటల్‌కామర్స్, ఇ-సంజీవనిలను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు. భాషిణి అనేది రియల్‌టైమ్ భాషా తర్జుమాచేసే ఒక టూల్. ఇది విదేశీప్రతినిధుల అన్ని ప్రోగ్రామ్‌లను వారి స్వంత భాషలో వినేందుకు తోడ్పడుతుంది.

# 'భారత్' కోసం అభ్యర్థన వస్తే..

## దేశం పేరుపై ఐక్యరాజ్యసమితి స్పందన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' పేరిట రాష్ట్రపతి నుంచి ఆహ్వానాలు రావడంతో దేశం పేరుపై రాజకీయ వివాదం మొదలైంది. దీనిపై తాజాగా ఐక్యరాజ్యసమితి కూడా స్పందించింది. తమ పేర్ల మార్పుపై దేశాల నుంచి అభ్యర్థనలు వస్తే, ఐక్యరాజ్యసమితి వాటిని స్వీకరించి పరిగణనలోకి తీసుకుంటుందని తెలిపింది. 'ఇండియా' దేశం పేరు ఆంగ్లంలోనూ 'భారత్'గా మారనుందా? అని విలేకరులు అడిగిన ప్రశ్నపై ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ డిప్యూటీ అధికార ప్రతినిధి ఫర్హాన్ హక్ స్పందించారు. గతేడాది టర్కీ తన పేరును 'తుర్కియే'గా మార్చుకున్న విషయాన్ని ఉదహరించారు. 'తుర్కియే విషయంలో ఆ దేశ ప్రభుత్వం పంపిన అధికారిక అభ్యర్థనను మేం స్వీకరించి సానుకూలంగా స్పందించాం. అలాగే, ఏ దేశమైనా ఇలాంటి అభ్యర్థనలు పంపిస్తే వాటిని మేం పరిగణనలోకి తీసుకుంటాం' అని హక్ తెలిపారు. జీ-20 సదస్సు కోసం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పంపిన ఆహ్వాన పత్రికల్లో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ముద్రించడంతో ఈ వివాదం మొదలైంది. అంతేకాకుండా 20 మంది విదేశీ అతిథులకు పంపిణీ చేయనున్న పుస్తకాల్లోనూ ఇండియాకు బదులు భారత్ అని పేర్కొన్నారు.

ఇక ప్రధాని మోడీని కూడా 'ది ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్' అని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే ఇకపై దేశం పేరు ఆంగ్లంలోనూ 'ఇండియా' స్థానంలో 'భారత్' గా స్థిరీకరించేందుకు మోడీ ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు ఊహాగానాలు మొదలయ్యాయి. దీంతో ఈ వ్యవహారంపై వివాదం రాజుకుంది. ఈ మార్పుపై విపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించాయి. అయితే బిజెపి నేతలు మాత్రం ఈ చర్యను సమర్థించారు. రాజ్యాంగం ప్రకారం దేశం పేరు 'భారత్' అని ఉందని, అలా రాయడంలో తప్పులేదని పేర్కొన్నారు. అటు ప్రధాని మోడీ కూడా దీనిపై స్పందిస్తూ, కేంద్ర మంత్రులకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. 'భారత్' అంశంపై ఆచితూచి వ్యవహరించాలని, అనవసర వ్యాఖ్యాలను చేయొద్దని సూచించినట్లు తెలిసింది.




# విద్వేష నిర్మూలన జరిగేంత వరకూ

## నా పాదయాత్ర ఆగదు

### ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశంలో విద్వేష వాతావరణం పూర్తిగా నిర్మూలించి దేశాన్ని సమిష్టిగా ముందుకు నడిపించేంత వరకూ తన భారత్‌జోడోయాత్ర కొనసాగుతుందని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాహుల్ నిర్వహించిన తొలివిడత పాదయాత్ర వివరాలపై ఆయన తన సోషల 'మీడియా ఎక్స్ హ్యాండిల్‌పై తన అభిమతాన్ని ప్రక టించారు. కోట్లాదిప్రజలు ముందుండి సమైక్యతకు చిహ్నాంగా భారత్ జోడోయాత్రకు మద్దతిచ్చారని, విద్వేష మయం నుంచి భారత్‌ను సమైక్యస్థితికి తీసుకెళ్లేందుకు శాయ శక్తులా కృషిచేస్తానన్నారు. ఈ యాత్ర ఇలాగే కొనసాగుతుందని, విద్వేషం పూర్తిగా నిర్మూలన జరిగేంతవరకూ ఆగేది లేదన్నారు. తొలివిడత యాత్రప్రారంభించిన సెప్టెంబరు ఏడవ తేదీని తొలి వార్షికోత్సవంగా భావించిన కాంగ్రెస్ పాదయాత్రలో రాహుల్ 12 చోట్ల బహిరంగసభలు, 100 వీధికూడళ్ల సభలు, 13 మీడియా సమావేశాలునిర్వహించారు. 275కిపైగా సంచార ముఖాముఃలునిర్వహించారు. అలాగే 100కుపైగా వివిధ రంగాలవారిని సందర్శించి వారితో ముచ్చటించారు. పాదయాత్రలో ప్రముఖులందరూ పాల్గొన్నారు. కమల్ హాసన్; పూజాభట్, రియాసేన్; స్వరభాస్కర్; రష్మి దేశాయి, ఆకాంక్షపూరి, అమోల్‌పలేకర్ వంటి వంఆరితోపాటు రిటైర్డ్ ఆర్మీచీఫ్ దీపక్‌కపూర్; మాజీ నేవీచీఫ్ అడ్మిరల్ ఎల్‌రామ్‌దాస్, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్‌రాజన్, మాజీ ఆర్థిక శాఖ కార్యదర్శి అరవింద్ మాయారాం వంటివారు పాల్గొన్నారు.

# జాబిల్లిపైకి దూసుకెళ్లిన జపాన్ 'స్లిమ్'



**టోక్యో, సెప్టెంబరు 7:** జాబిల్లిపై తొలిసారి అడుగుపెట్టాలన్న కలను సాకారం చేసుకునేందుకు జపాన్ కీలక ప్రయోగం చేపట్టింది. పలుమార్లు వాయిదాపడిన ఈ రాకెట్ ప్రయోగం గురువారం ఉదయం విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరింది. నైరుతి జపాన్‌లోని తనెగాషియా అంతరిక్ష కేంద్రం నుంచి ఎక్స్-రే టెలిస్కోప్, లూనార్ ల్యాండర్‌ను తీసుకొని హెచ్-2ఎ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. జపార్ అంతరిక్ష పరిశోధనా సంస్థ జెఎఎక్స్ఎ ఈ ప్రయోగాన్ని లైవ్ స్ట్రీమింగ్ చేసింది. నింగిలోకి దూసుకెళ్లిన 13 నిమిషాల తర్వాత ఎక్స్‌ఆర్ఐఎస్ఎం (ఎక్స్-రే ఇమేజింగ్ అండ్ స్పెక్ట్రోస్కోపి మిషన్) ఉపగ్రహాన్ని హెచ్-2ఎ రాకెట్ భూకక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టినట్లు జపాన్ అంతరిక్ష పరిశోధనా సంస్థ వెల్లడించింది. గెలాక్సీల మధ్య వేగం, ఇతర పరామితులను కనుగొనేందుకు ఈ ఉపగ్రహం ప్రయోగించారు. విశ్వ రహస్యాలను ఛేదించేందుకు, ఖగోళ వస్తువులు ఎలా ఏర్పడ్డాయో తెలుసుకునేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని జపాన్ చెబుతోంది. ఇక ఇదే ప్రయోగంల జాబిల్లి రహస్యాలను తెలుసుకునేందుకు స్లిమ్ (స్మార్ట్ ల్యాండర్ ఫర్ ఇన్వెస్టిగేటింగ్ మూన్) పేరుతో ఓ తేలికపాటి లూనార్ ల్యాండర్‌ను కూడా పంపించారు. ఈ ల్యాండర్ మూడు, నాలుగు నెలల తర్వాత చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశించనుంది. అంటే వచ్చే యేడాది జనవరి-ఫిబ్రవరిలో ఈ స్లిమ్ ల్యాండర్ జాబిల్లిపై దిగనుందని ఒక నివేదిక వెల్లడించింది. జాబిల్లి, ఇతర గ్రహాలపైకి పంపించే భవిష్యత్తు ప్రయోగాల కోసం 'పిన్‌పాయింట్ ల్యాండింగ్ టెక్నాలజీ'తో స్లిమ్‌ను అభివృద్ధి చేశారు. సాధారణంగా ల్యాండర్లు నిర్దేశించిన ప్రదేశానికి 10 కిలోమీటర్లు అటుఇటూగా దిగుతుంటాయి. కానీ నిర్దేశిత ప్రాంతానికి కేవలం 100 మీటర్లు అటుటుగా ల్యాండ్ అయ్యేట్లు దీనిని డిజైన్ చేశారు. ఇటీవలే భారత్ చేపట్టిన చంద్రయాన్-3 విజయవంతంగా జాబిల్లిపై కాలుమోపిన విషయం విదితమే.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

08 శుక్రవారం, సెప్టెంబర్ 2023 



# శాస్త్రవేత్త రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకోవాలి...

## జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్...

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 7, (ప్రభాతవార్త):**

మారుమూల గ్రామంలో పుట్టి భారతదేశం గర్వించేలా శాస్త్రవేత్తగా ఎదిగి విశిష్ట సేవలు అందించిన సైంటిస్ట్ పరమట రాధాకృష్ణను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ సూచించారు. ఎల్ఆర్ డీఈ డైరెక్టర్ గా పదవీ విరమణ చేసిన శాస్త్రవేత్త పరమట రాధాకృష్ణకు స్వగ్రామం వన్నెచింతలపూడిలో గురువారం పౌర సన్మానం చేశారు. అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి హైస్కూల్లో ఏర్పాటు చేసిన రాధాకృష్ణ సన్మాన సభకు సామాజికవేత్త పచ్చిమాల బాబ్జి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. అందుకు నిలువెత్తు నిదర్శనం మారుమూల గ్రామంలో పుట్టిన రాధాకృష్ణ శాస్త్రవేత్తగా ఎదగడమేనన్నారు. శాస్త్ర పరిశోధనల్లో భారతదేశం ప్రపంచంలోనే మొదట స్థానాన్ని సంపాదించిందన్నారు. భారతదేశానికి శాస్త్రవేత్తగా రాధాకృష్ణ చేసిన సేవలు ప్రశంసనీయమని ఆమె కొనియాడారు. అటువంటి శాస్త్రవేత్త రాధాకృష్ణను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉద్బోధించారు. అనంతరం పదవీ విరమణ చేసిన శాస్త్రవేత్త రాధాకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సిహెచ్ శ్రీనివాసరావు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ గిడ్డి రవీంద్రనాథ్, తహశీల్దార్ పరమట శ్రీ పల్లవి, సర్పంచులు నక్కా రాజారత్న నాగవాణి కృష్ణ, పరమట శ్యామ్ కుమార్, ఎంపీటీసీలు పరమట నాగమణి విష్ణు ప్రసాద్, ఉడుము రామకృష్ణ, పీఎంసీ చైర్మన్ కుంచే వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పరమట మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుక..

**అంబాజీపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త..**

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంబాజీపేట మండలంలో గురువారం ఘనంగాజరుపుకున్నారు. అంబాజీపేట పెదవీధిలోని శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం సమయంలో ఉట్టిని కొట్టారు. మాచవరం దొమ్మేటివారిపాలెంలో శ్రీకృష్ణ శెట్టిబలిజ అభ్యుదయసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కృష్ణునికి పంచామృతాభిషేకాలను నిర్వహించి, భక్తులకుభారీ అన్నసమారాధన చేపట్టారు. మహిళలు, చిన్నారులచే నిర్వహించిన మురళీకోలాటం పలువురిని ఆకట్టుకుంది. అంబాజీపేట స్త్రీల ఆస్పత్రి సమీపంలోనిదొమ్మేటివారిపాలెంలో ఉన్న శ్రీకృష్ణుడి ఆలయం వద్ద గ్రామస్తులు పాల్గొని ప్రత్యేకపూజలతో పాటు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. సాయంత్ర సమయంలోకృష్ణుని ఉట్టినికొట్టే కార్యక్రమాన్ని యువకులు కోలాహల మధ్య ఘనంగా నిర్వహించారు.



# కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి

**దేవరపల్లి సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):**

విద్యుత్ షాక్ వల్ల ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం దేవరపల్లి మండలం సుబ్బరాయపురం లో చోటు చేసుకుంది . పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన రాపాక నాగేశ్వరరావు(62) సంవత్సరాలు అను వ్యక్తి అతని ఇంటి వద్ద సరిహద్దు దడి సరి చేసే క్రమంలో తన భుజంపై ఉన్న పచ్చి జామాయిల్ కర్ర ఇంటి ఎదురుగా ఉన్న ఎలక్ట్రికల్ పోల్ నుండి వెళ్తున్న సర్వీస్ వైరుకి తగులుకొని ప్రమాదవశాత్తు ఎలక్ట్రికల్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ ఐ కె. శ్రీహరిరావు తెలిపారు. దీనిపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా అది పోస్టుమార్టం లో ఎలక్ట్రికల్ షాక్ కు గురై మరణించినట్లుగా దర్యాప్తులో తేలిందని తెలిపారు .



# చిన్నారి వైద్య చికిత్స నిమిత్తం సహాయం

**– జగ్గంపేట సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

జగ్గంపేట మండలం గుర్రప్పాలెం గ్రామానికి చెందిన 9 సంవత్సరాలు చిట్టితల్లి కంచుమర్తి లీలా శ్రీరాధా శివాత్మిక పుట్టుకతోనే వెన్నుముక వద్ద కుడి, ఎడమ రెండు డిస్కులు పాడైపోయిన కారణంగా పాప నిలబడలేక కూర్చోలేక చాలా బాధపడుతున్న తరుణంలో పాప తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు ఆపరేషన్ చేయాలి చాలా క్రిటికల్ పొజిషన్లో ఉంది పాప పరిస్థితి దీనికి సంబంధించి నాలుగైదు లక్షల వరకు ఆపరేషన్ కి ఖర్చు అవుతుందని చెప్పగా తల్లిదండ్రులు పాపకి అంత మొత్తంలో ఆపరేషన్ చేయించలేని పరిస్థితిలో పాప తల్లిదండ్రులు సహాయం కోసం జగ్గంపేట నేదూరి గణేష్ సహాయం అడగటం జరిగింది, ఆయన వెంటనే స్పందించి నాయకులకు ,పెద్దలకు, ఫ్రెండ్స్ కి ఈ విషయం తెలియజేసి సహాయం అడగటం జరిగింది,అలాగే జగ్గంపేట హెల్పింగ్ హాండ్స్ గ్రూపుకి పాప యొక్క పరిస్థితిని తెలియజేసి సహాయం ఆర్థించగా వారు సోషల్ మీడియా ద్వారా సహాయం కోరారు, సహాయం చేసే వారు కొంతమంది తల్లిదండ్రులకు నేరుగా డబ్బులు ఫోన్ పే ద్వారా వేయడం జరిగింది, ఇలాగే నేదూరి గణేష్ బాధ్యత తీసుకొని కలెక్ట్ చేసిన అమౌంట్ మొత్తం సుమారు లక్ష 46వేల 51 రూపాయిలు నగదును చిన్నారి ఆపరేషన్ నిమిత్తం ఈ రోజు పెద్దలు జగ్గంపేట జడ్పిటిసి సభ్యులు ఒమ్మి రఘురామ్ ,ఎంపిటిసి గోలపల్లి శ్రీను, రుచి దాబా నాగేంద్ర ,బోండా రాజేష్.జగ్గంపేట టౌన్ ప్రెసిడెంట్ కాపవరపు ప్రసాద్, జగ్గంపేట సేవాదళ్ కన్వీనర్ కిలపర్తి వీరబాబు,జగ్గంపేట అంబేద్కర్ వాది నీలపల్లి అప్పారావు ఇతర నాయకులు చేతుల మీదుగా చిన్నారి తల్లికి ఈ మొత్తమును అందించడం జరిగింది. అలాగే పాప త్వరగా కోలుకుని ఆయురారోగ్యాలతో చిరకాలం జీవించాలని హెల్పింగ్ హాండ్స్ వారందరూ దీవెనలు అందించడం జరిగింది



# యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి..

## పి.గన్నవరం నియోజవర్గ కన్వీనర్ హరీష్ మధూర్..

**అంబాజీపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త..**

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని పి.గన్నవరం నియోజకవర్గ కన్వీనర్, అమలాపురం పార్లమెంటు ఇన్చార్జి గంటి హరీష్ మాధుర్ పిలుపునిచ్చారు. అంబాజీపేట లోని వెంకటరాజు ఆయిల్ మిల్లు ఆవరణలో పి.గన్నవరం నియోజవర్గ స్థాయి పార్టీ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ మాధుర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా కుప్పం నుండి ప్రారంభించిన యువగళం పాదయాత్ర ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 2900 కి. మీ పూర్తిచేసుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలుకు చేరుకుంటుందన్నారు. ఈనెల 8, 9 తేదీలలో రాజోలులో పాదయాత్ర చేపట్టి 9వ తేదీ రాత్రికి పి.గన్నవరం నియోజవర్గం పాసర్లపూడికి చేరుకుంటుందన్నారు. 10న పాసర్లపూడిలో పాదయాత్రను చేపట్టి బోడసకుర్రు మీదుగా అమలాపురం చేరుకుని యువగళం పాదయాత్రను నిర్వహించి రాత్రికి అక్కడే బస చేస్తారన్నారు. 11న అమలాపురం రూరల్ మండలం బండారులంక మీదుగా యువగళం పాదయాత్రను చేపట్టుకుంటూ అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్కు చేరుకుంటుందని హరీష్ మాధుర్ తెలిపారు. అంబాజీపేటలో జరిగే నారా లోకేష్ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పి. గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నియోజవర్గంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రను విచ్ఛిన్నం చేసేందుకు అధికార పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కుట్రలు పన్నారని, తెలుగుదేశం పార్టీ శ్రేణులను భయభ్రాంతులకు గురి చేసేలా కేసులు పెట్టి, కొంతమందిని అదుపులోకి తీసుకున్నారని, ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా యువగళం పాదయాత్ర జరిగి తీరుతుందన్నారు. నాలుగున్నరేళ్లుగా పి.గన్నవరం నియోజకవర్గానికి పార్టీ ఇన్చార్జి లేకపోయినా ద్వితీయ శ్రేణి నాయకులే పార్టీని నడిపించడం అభినందనీయమన్నారు. టిడిపి అధికార ప్రతినిధి మోకా ఆనంద సాగర్, నియోజకవర్గ కో- కన్వీనర్ నామన రాంబాబు,పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబులు మాట్లాడుతూ



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా అంబాజీపేటలో జరిగే టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బహిరంగ సభను విజయవంతం చేసి, పి. గన్నవరం నియోజవర్గాన్ని అగ్రభాగాన్ని నిలుపుదామని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. టిడిపి అంబాజీపేట మండల శాఖ అధ్యక్షుడు దంతులూరి శ్రీనురాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పి.గన్నవరం ఎంపీపీ అంబటి భూలక్ష్మి, పుల్లేటికుర్రు సర్పంచి జల్లి బాలరాజు, నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ, మద్దాల సుబ్బారావు, సూదా బాబ్జి, చిన్నం బాల విజయరావు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, మొల్లేటి శ్రీనివాస్, తోలేటి సత్తిబాబు, గణపతి వీరరాఘవులు, బొంతు పెదబాబు, అరిగెల బలరామమూర్తి, రవణం రాము, సంసాని పెద్దిరాజు, పెదపూడి శ్రీనివాస్, అక్కల సత్తిబాబు, కుడుపూడి బుజ్జి, నేదునూరి రమణబాబు, అంబటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రక్తం చిందిస్తూ కర్బలా అమర వీరులకు ఘన నివాళి.





**మామిడికుదురు. సెప్టెంబర్07**

**ప్రభాతవార్త.**

అర్బయిన్ కార్యక్రమాల్లో భాగంగా ముస్లిం సోదరులు హజరత్ ఇమాం హుస్సేన్ కుటుంబానికి,కర్బలా అమర వీరులకు గురువారం రక్తం చిందిస్తూ ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఉదయం నగరం లోని బడేబీబీ పంజాలో మజ్లిస్ జరిగింది. గుర్రం పై పీరును తీసి ఊరేగించారు. మంజిలే కర్బలా లో గురూహే తాజ్ దారే ఫురాత్ ఆధ్వర్యంలో మజ్లిస్ జరిగింది. ఈ మజ్లిస్ లో మత ప్రభోదకులు సయ్యద్ యూసుఫ్ అహ్మద్ మషద్ది అర్బయిన్ ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. భక్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు. షహజాదీ బీబీ జైనబ్ పీరును గుర్రం పై తీసి రక్తం చిందేలా మాతం చేస్తూ స్థానిక పన్జేషా వరకు తీసుకుని వెళ్లారు. గ్రామంలో ఊరేగించారు. అనేక మంది భక్తులు మొక్కులు చెల్లించు కున్నారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ ఖాదర్ బాషా,రాజోలు నియోజకవర్గ జనసేన నాయకుడు బొంతు రాజేశ్వరరావు,శిరిగినీడి వెంకటేశ్వరరావు తో పాటు పలువురు నాయకులు పీరును దర్శించుకున్నారు. పలు భక్త బృందాల ఆధ్వర్యంలో ప్రసాదాలను పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# జిల్లాలో గర్భిణీలు, కౌమార దశలో ఉన్న బాలికల్లో రక్త హీనత అధిగమించే ప్రయత్నం అభినందనీయం:

## కలెక్టర్ మాధవీలత ను అభినందించిన సి ఎస్

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో,**

**ప్రభాతవార్త**

సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధన పై జిల్లా కలెక్టర్ డా.కె. మాధవీలత చర్యలు అభినందనీయమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఎస్ జవహర్ రెడ్డి అభినందించారు. గురు వారం రాష్ట్ర సచివాలయం నుంచి నిర్వహించిన రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ లో సుస్థిర అభివృద్ధి తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ జిల్లాలో గర్భిణీ స్త్రీలు, కౌమార వయస్సు బాలికల్లో రక్త హీనత, సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధన పై జిల్లా కలెక్టర్ డా .కె. మాధవీలత పి. పి. టి. ప్రజెంటేషన్ ద్వారా సిఎస్ కు వివరిం చారు. ఈ సందర్భం గా మాధవీ లత మాట్లాడుతూ 15 సంవత్సరాలనుండి 49 సంవత్సరాల వయస్సు 8 ఇండికెటర్స్ లో 2 వైద్య ఆరోగ్య శాఖ సంభందించినవని తెలిపారు. 15 సంవత్సరాలనుండి 49 సంవత్సరాల వయస్సు గల గర్భిణీ స్త్రీలు, 10 సంవత్సరాలనుండి 19 సంవత్సరాల యుక్త వయస్సు బాలికలు రక్త హీనత ఎలా తగ్గించాలి అనే దానిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరికి రక్త పరీక్షలు చేసి రక్త హీనత నివారణ కొరకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసామని వివరించారు. రక్త హీనత నిర్మూలన కొరకు ప్రణాళిక సిద్ధం చేసిన విధి విధానాలను వివరించారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలో చీఫ్ సెక్రటరీ, జవహర్ రెడ్డి సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనపై హర్షం వ్యక్త పరచి, జిల్లా కలెక్టర్ డా.కె. మాధవవీలత వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి జిల్లాలో సుస్థిర ఆరోగ్య అభివృద్ధి లక్ష్య సాధనపై కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కే. మాధవీలత జిల్లాలో సుస్థిర ఆరోగ్య అభివృద్ధి లక్ష్య సాధన కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. ఆక్రమంలో జిల్లాలో గణనీయమైన అభివృద్ధి సాధించడం జరిగిందన్నారు. ఈ ఏడాది జనవరిలో రక్తహీనత వ్యాప్తి 25.1 శాతం ఉండగా, ఆగస్ట్ నెలలో 19.2 శాతం కు తగ్గించడం జరిగిందన్నారు. జిల్లాలో సమర్ధ ప్రణాళిక అమలుపరచిన జిల్లా కలెక్టర్ డా.కె. మాధవీలతకు చీఫ్ సెక్రటరీ అభినందనలు తెలిపారు. జిల్లా లో గర్భిణి స్త్రీలలో, చిన్నారుల్లో రక్త హీనత అధిగమించి ఎమ్ ఎమ్ ఆర్, ఐ ఎమ్ ఆర్ మరణాలను సమర్ధవంతంగా నివారించడం సాధ్యం అవుతుందన్నారు. గర్భిణీ స్త్రీలు, కౌమార వయస్సు గల బాలికల్లో



రక్త హీనత, సుస్థిర ఆరోగ్య అభి వృద్ధి లక్ష్య సాధన పై జిల్లా కలెక్టర్ పి.పి.టి. ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 15 సంవత్సరాల నుండి 49 సంవత్సరాల వయస్సు పిల్లల్లో ను, 15సంవత్సరాలనుండి 49 సం వత్సరాల వయస్సు గల గర్భిణీ స్త్రీలు, 10 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల కౌమార వయస్సు బాలికలు రక్త హీనత ఎలా తగ్గించాలి, ప్రతీ ఒక్కరికి రక్త పరీక్షలు చేసి రక్త హీనత నివారణ కొరకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసామని వివరించారు. రక్త హీనత నిర్మూలన కొరకు ప్రణాళిక సిద్ధం చేసిన విధి విధానాలను వివరించారు. జిల్లా కు చెందిన కార్య ప్రణాళిక పై వివరిస్తూ గర్భిణి స్త్రీలలో, కౌమార దశల్లో ఉన్న వారిలో రక్త హీనత అధిగ మించే దిశలో మార్చి 2024 నాటికి లక్ష్యం నిర్దేశించుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లా గర్భిణీ స్త్రీలలో రక్తహీనత 19.2% నుంచి 15%కి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. . ప్రస్తుతం జిల్లా కౌమార రక్తహీనత 72% ఉందని, ఆ స్థాయి రక్తహీనతను 50%కి తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. త్రైమాసిక ఆర్ సి హెచ్ నమోదులను 98% గర్భిణీ స్త్రీలకు బలోపేతం చేయడం దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కౌమర వయస్సులో ఉన్న బాలికల్లో 12.3 శాతం రక్తహీనత ను అనుబంధ శాఖల సమన్వయంతో అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు. ఫ్యామిలీ ఫిజిషి యన్ కాన్సెప్ట్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో యుక్తవయస్సుకు అను కూలమైన క్లినిక్‌లు , ఆరోగ్య విధానం పరమైన అవగాహన కలుగిస్తున్నట్లు పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు మరియు యుక్తవయస్కులతో పాటు, 10-19 వయస్సు ఉన్న వారికి 100% పరీక్షను నిర్ధారించడం జరిగిందని మాధ వీలత పేర్కొన్నారు. మండల స్థాయి ప్రత్యేక అధికారులు రక్తహీనత ప్రాబల్యం ఉన్నా సచివాలయాల పరిధిలో సమీక్ష నిర్వహిస్తున్నారని తెలిపారు.

# దేశంలో ప్రజాస్వామ్యం కనుమరుగవుతోంది ...

## ఏ.పీ.సి.సి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్.

**అమలాపురం టౌన్, సెప్టెంబరు 07**

**ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో పాదయాత్ర చేపట్టి ఏడాది అయిన సందర్భంగా డాక్టర్ భి .ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అమలాపురం పట్టణంలో భారత్ జూడో పాదయాత్ర జరిగింది. అమలాపురం పట్టణంలోని గడియార స్తంభం వద్ద మహాత్మా గాంధీ గారి విగ్రహానికి పూల దండలువేసి అక్కడి నుంచి ఈదరపల్లి వంతెన వద్ద నున్న బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ కార్యకర్తలు పాదయాత్ర చేపట్టారు. డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సభను నిర్వహించారు ..సభకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ మాట్లాడుతూ తొమ్మిది ఏళ్ల బిజెపి నరేంద్ర మోడీ పాలనలో దేశంలో విద్వేష రాజకీయాలు తారాస్థాయికి చేరాయని, ప్రజల్ని మతం పేరుతో, కులాల పేరుతో, ప్రాంతాల పేరుతో విభజిస్తూ స్వార్ధ రాజకీయాలు చేస్తుందని ఇటీవల జరిగిన మణిపూర్ దారుణాలు మానవత్వాన్ని మంట కలిపాయని విమర్శించారు. మరోవైపు దేశ సంపదలను కొద్దిమంది పెట్టుబడిదారులకు కారుచౌకగా అప్పజెప్తున్నదని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను కూడా చౌకగా అమ్మేస్తున్నదని విమర్శించారు. ఏపికి ప్రత్యేక హెూదా అమలు చేయకుండా రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేసిందని అన్నారు. రాష్ట్రంలో బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అనే విధంగా ప్రాంతీయ పార్టీలు వ్యవహరిస్తున్నాయని, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రతిపక్షాలపై సిబిఐ, ఈడి దాడులను చేస్తూ అప్రకటిత ఎమర్జెన్సీని దేశంలో అమలు చేస్తుందని, బిజెపిని ఓడించకపోతే ప్రజాస్వామ్యం కనుమరుగవుతుందని జంగా గౌతమ్ అన్నారు. ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షులు ఒంటెద్దు బాబి పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్లోని అన్ని అసెంబ్లీల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు వందలాదిగా పాల్గొన్నారు.




అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ మహమ్మద్ ఆరిఫ్, ఎఐసిసి సభ్యులు యార్లగడ్డ రవీంద్ర, పిసిసి సభ్యులు అయితా బత్తుల సుభాషిని, గోపాలకృష్ణంరాజు,ముషిని రామకృష్ణ రావు, మాచవరపు శివన్నారాయణ, సంగీత సత్యనారాయణ, సీనియర్ నాయకులు కొత్తూరు శ్రీనివాసరావు, కోట శ్రీనివాసరావు, లాయర్ బాబి, మహమ్మద్ షకిల, దేవరపల్లి రాజేంద్ర బాబు, రాయుడు రమణ, దామిశెట్టి జయ, తోపెల్ల సుబ్రహ్మణ్యం,సరళ ప్రసన్నకుమార్, దేశీ నీడి ఉదయభాస్కర్, చిలకపాటి శ్రీధర్, ఆర్డి ఖాన్, మద్దం జాకబ్ రాజు, పిల్లి అప్పన్న, నెల్లి వెంకటరమణ, పోలిశెట్టి హరిబాబు, గెడ్డం వెంకటేశ్వర రావు, ముగ్గల శ్రీను, గోడి భాస్కరరావు, జిల్లాయువజన విభాగం నాయకులు గంటి ప్రవీణ్ కుమార్. లక్ష్మణ్, బివిఎస్ బాబి, తదితరులు పాల్గొన్నారు.

## జీవిత బీమా తో కుటుంబానికి ధీమా.. ఎంపీపీ దొమ్మేటి

**అంబాజీపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త..**

జీవిత బీమా తీసుకోవడం వల్ల ఆ కుటుంబానికి ధీమాగా ఉంటుందని ఎంపీపీ దొమ్మేటివెంకటేశ్వరరావు అన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ ఐ సీ) 67వవ్యవస్థాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని అంబాజీపేట శాటిలైట్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎల్ఐసి వారోత్సవాలను పురస్కరించుకుని శాటిలైట్ ఆఫీస్ మేనేజరు కె. లలిత్‌కుమార్ ఆధ్వర్యంలో ఎల్ఐసీ పై పలు పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలనునిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ బహుమతులను ఎంపీపీ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా గురువారంఅందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయాధికారిని మాణిక్యాంబ, డవలప్మెంట్ఆఫీసర్లు ఎ.అప్పారావు, కె.కె.రాజు, డి.వీరేంద్రకుమార్, సీహెచ్. హేమలత తదతరులు పాల్గొన్నారు.




## ఈనెల 11వ తేదీ నుంచి స్కూల్ గేమ్స్

**రావులపాలెం, సెప్టెంబరు 07 (ప్రభాతవార్త) :**

ఈనెల 11, 12 ,13 వ తేదీల్లో రావులపాలెం జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల ప్రాంగణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ జరుగుతాయని ఎంఈఓలు క్రిష్టాఫర్, శ్రీనివాసరాజు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కే. లక్ష్మీ ప్రసూన తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని మండల వనరుల కేంద్రంలో వారి అధ్యక్షతన పోటీల నిర్వహణపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 విభాగాల్లో స్కూల్ గేమ్స్ పోటీలు జరుగుతాయని చెప్పారు. కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, షటిల్, త్రోబాల్, టెన్నీ కాయిట్, యోగా,అథ్లెటిక్స్ విభాగాల్లో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తామని, విజయం సాధించిన విద్యార్థులు నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని తెలిపారు .ఈ సమావేశంలో మండలంలోని తొమ్మిది జెడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రైవేట్ స్కూల్స్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జగనన్న పాలనలో ఇంటి వద్దకే పింఛన్లు... డాక్టర్ శ్రీకాంత్...

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 7, (ప్రభాతవార్త):**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇంటి వద్దకే పింఛన్లు అందిస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ పేర్కొన్నారు. భారతదేశంలోనే ఏ రాష్ట్రంలోనూ అందించని పెద్ద మొత్తంలో పింఛన్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్న అందిస్తున్నారంటూ కొనియాడారు. అలాంటి జగనన్నను నిండు మనస్సుతో మళ్లీ ఆశీర్వదించాలంటూ ప్రజలను డాక్టర్ శ్రీకాంత్ కోరారు. అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామంలో గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అంతేకాకుండా ఎంతవరకు లబ్ది పొందారో కూడా వారికి తెలియజేశారు. అదే తరుణంలో ప్రజా సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచించారు. ఏ గడపకు వెళ్లిన జగనన్న ప్రభుత్వంలో పొందుతున్న లబ్ధిపై ప్రజలు సంతృప్తి చెందారని, జగనన్నకు అండగా నిలిచేందుకు భరోసా ఇస్తున్నారన్నారు. గత ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా ఇంటి వద్దకే పింఛన్ల సౌకర్యాన్ని వైకాపా ప్రభుత్వం అమలు చేస్తుందని శ్రీకాంత్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దంగేటి డోలమణి రుద్ర, జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్, ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, గ్రామ సర్పంచ్ దాసరి అరుణా డేవిడ్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ల రమేష్ బాబు, వైకాపా రూరల్ అధ్యక్షులు బొంతు గోవింద్ శెట్టి, కార్యదర్శి సూదా గణపతి ,ఎంపిటిసిలు చొల్లంగి సుబ్రామ్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి ఆర్ఎస్ఎస్ సూరపరాజు, జేఏబిసి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి...

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 7, (ప్రభాతవార్త):**



అమలాపురం రూరల్ మండలం చిందాడగరువు కందేరివారి పేట మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నల్లా వెంకటరమణ(59) గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో ప్రాణాలు విడిచారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘంలో ఆర్థిక కార్యదర్శిగా పనిచేసి ఎనలేని సేవలు అందించారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంఘం ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. కందేరివారిపేట పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న వెంకటరమణ పాఠశాలకు వచ్చే విద్యార్థులను తన మోటార్ సైకిల్ పై స్కూల్ కు తీసుకువెళ్లి మరల పాఠశాల అనంతరం తిరిగి ఆ పిల్లలను వారింటికి తీసుకువెళ్లి అప్పగించేవారు. పిల్లలు వస్తే మనకేంటి రాకపోతే మనకేంటి మన జీతం మనకు వస్తుందిలే అనుకునే ఈ రోజుల్లో విద్యార్థులను పాఠశాలకు తీసుకువెళ్లడం తిరిగి వారింటికి అప్పగించడం చూస్తుంటే ఆయనకు వృత్తిపై ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుంది. అటువంటి మంచి వ్యక్తిత్వం గల నల్లా వెంకటరమణ మాస్టారు మృతి చెందడంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, అభిమానులు బోరున విలపిస్తున్నారు. ఆయన పనిచేస్తున్న కందేరివారిపేటలో ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. వెంకటరమణ స్వగ్రామమైన ఉప్పలగుప్తం మండలం సరిపెల్ల పుంతలో ఆయనకు పలువురు శ్రద్ధాంజలి ఘటించారు. గెడ్డం సురేష్ బాబు, పినిపే జయరాజు, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, బత్తుల నకులరాజు, గోసంగి బంగార్రాజు, నూకపెయ్యి గంగాధర్, సాధనాల సత్యనారాయణ, బివివిఆర్ ప్రసాద్, గుత్తుల సుబ్రహ్మణ్యంతో పాటు పలువురు వెంకటరమణ భౌతికాయం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.

## కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.

**ఆత్రేయపురం సెప్టెంబర్ 7( ప్రభాతవార్త )**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ క్షేత్రపాలకుడు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారికి ప్రత్యేక పూజలు సేవలు నిర్వహించారు. స్వామి వారి ఆలయం ఆవరణలో పల్లకి సేవ నిర్వహించారు. స్వామి వారి ఆలయ ఎదురుగా ఉట్టి ఏర్పాటు చేసి ఘనంగా కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. అలాగే స్వామివారి ఆలయం ఆవరణలో నిర్మించే ఒకలా మాత అన్నదాన భవనం నిర్మాణానికి భక్తులు భారీగా విరాళాలు అందించి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విజయవాడకు చెందినదాతలు ఎడ్ల పార్థసారథి శ్రీమతి స్వరూప దంపతులు 1 లక్షా 7 వేల 1 రూపాయలు, పాలకోడేరు మండలం పెన్నాడకు చెందిన ఆచంట విజయ నరేష్ శ్రీమతి మమతా శ్రావణి దంపతులు 1 లక్షా 116 రూపాయలు, ఐపోలవరం మండలం కొమరగిరికి చెందిన కే విజయలక్ష్మి 10వేల 116 రూపాయలు విరాళాలుగా అందజేశారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు సిబ్బంది స్వామి వారి ఫోటో ఆశీస్సులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది నారాయణ, రామానుజన్ కమిటీ సభ్యులు పేర్చర్ల సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, రొట్టె విజయలక్ష్మి రాజబాబు, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొని భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లకు సహాయ సహకారాలు అందించారు.



## గ్రామదేవత మారెమ్మ ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

**కొత్తపేట సెప్టెంబర్ 7 (ప్రభాత వార్త)**

కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మారెమ్మ అమ్మవారి ఆలయం పునర్నిర్మాణానికి గురువారం శంకుస్థాపన కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి స్థానిక వైసీపీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అలాగే తమ స్వగ్రామం వాడపాలెం గ్రామ దేవత శ్రీ మారెమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు. బాలాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. తమ గ్రామ దేవత, చల్లనితల్లి, గ్రామాన్ని కాచి కాపాడే తల్లి శ్రీ మారెమ్మ అమ్మవారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల.. అపూర్వ కలయిక..


**గండేపల్లి సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం లో గల ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం హైదరాబాద్ నందు ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సమ్మేళనానికి జెడ్ ఎఫ్ ఇండియా కంపెనీ మేనేజర్ సతీష్ కుమార్ రెడ్డిముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ ఆదిత్య లో విద్యను అభ్యసించడం బి.టెక్ పట్టా తో పాటు వివిధ సంస్థల నందు ఉపాధి కల్పించడం ఎంతో సంతోషదాయకం అన్నారు. ఇటువంటి సమ్మేళనాలను వ్యయ ప్రయాసలు అయినప్పటికినీ విద్యార్థులకు అనుకూలంగా వివిధ ప్రదేశాల యందు నిర్వహించుకోవడం ఎంతో అభినందనీయమని, ఆదిత్య విద్యా సంస్థ నందు విద్యను అభ్యసించడం నా పూర్వ జన్మ సుకృతమని ఆనందం వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఆదిత్య లో విద్యను అభ్యసించే విద్యార్థులు వివిధ జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థల లో ఉద్యోగాలు చేయుట మా ఆదిత్య సంస్థ కు ఎంతో గర్వకారణమని, భవిష్యత్తులో మరింత ఉత్సాహంగా విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తామని, ఇంతటి విజయాలకు కృషిసల్పిన కళాశాల అధ్యాపకుల కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమ్మేళనము నందు జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, విప్రో వంటి సంస్థలకు ఎన్నిక కాబడిన విద్యార్థులు మరియు వివిధ సంస్థల్లో పనిచేసే విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఆదిత్య యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. డోలా సంజయ్, వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం డా. జి. ఏ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.



## అత్యంత వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**అమలాపురం టౌన్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త.**



శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అమలాపురం గొల్లగూడెం బైపాస్ రోడ్ లో రామకృష్ణ వీధిలో వేంచేసి యున్న శ్రీ వేణుగోపాల కృష్ణా లయంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ 42వ వార్షికోత్సవ సందర్భంగా ఉదయం చిట్టిమేను అన్నవరం సత్యనారాయణ, రామలక్ష్మి దంపతులచే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నసమారాధన లో భక్తులు స్వామి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించరు. మధ్యాహన్నం నుండి సంస్కృతిక కార్యక్రమాలతో స్వామిని విధుల్లో ఊరేగించారు. సాయంత్రం వేణుగోపాల స్వామి వారికి సహస్రనామార్చన, సహస్ర దీపాలంకార సేవ నిర్వహించారు. రాత్రి ఉట్ల సంబరంలో యువకులు ఉత్సహంగా పాలుగోగా అనంతరం స్వామికి ఉయ్యాల సేవ జరిగింది. ఈ కార్యక్రమాలు ఆలయ కమిటీ చైర్మన్, కార్యదర్శి దండుమేను రూపేష్, కోరశిఖ చంటి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

## స్కూల్ గేమ్స్ పోటీలు సమర్ధవంతంగా నిర్వహించాలి: ఎంఈఓ వరప్రసాదరావు

**ఆత్రేయపురం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



మండల స్థాయిలో ఈనెల 11,12 తేదీల్లోజరగనున్న స్కూల్ గేమ్స్ పోటీలు సమర్థవంతంగా నిర్వహించాలని ఎంఈవో వర ప్రసాదరావు కోరారు. ఈ పోటీల నిర్వహణపై ఆయన వ్యాయామ ఉపాధ్యాయులకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అండర్ 14 , జనవరి 1, 2010 తర్వాత, మరియు, అండర్ 17 జనవరి1, 2007 తర్వాత జన్మించిన, మండలంలో అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరూ అర్హులన్నారు. ఈనెల 11న బాలురకు మరియు12న బాలికలకు పోటీలు నిర్వహించబడతాయని అర్హత, ఆశక్తి గల విద్యార్థులు తమ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులకు తమ పేర్లు ఇచ్చి నమోదు చేయించుకోవాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు కబడ్డీ, కో కో, వాలీబాల్, బాల్ బాడ్మింటన్, బాడ్మింటన్ త్రోవ బాల్, టెన్నీకాయిట్,యోగా, అథ్లెటిక్స్ లలో తమ బృందాలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నాగబాబు, శ్రీను, రవిరాజు, తదితరులు పాల్గొన్నారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్** ... విశ్వాశానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

**సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం,** డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**

**Annexure-13 (Revised SI-10 )** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: అమలాపురం (998200))** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ సూదా వెంకటేష్** వారు **తేది. 31-05-2023** నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం **అకౌంట్ నెం.లు 998200NC00000344 /హౌసింగ్ లోన్, 998200990000154 /హౌసింగ్ లోన్ పై ఓవర్ డ్రాఫ్ట్ మరియు 998200IB00000018 / టెర్మ్‌లోన్ నకు రూ. 18,12,524/-** (అక్షరాల పద్దెనిమిది లక్షల పన్నెండు వేల ఐదు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది. 01-06-2023** నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 01-06-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది **(తేది. 30-05-2023న ఎన్.పి.ఏ అయినది).**

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 05-09-2023న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది. 31-05-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 18,12,524/-** (అక్షరాల పద్దెనిమిది లక్షల పన్నెండు వేల ఐదు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది. 01-06-2023** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**

**శ్రీ సూదా వెంకటేష్ గారి పేరున గల ఆస్తి :** సమాన తనఖాలో గల అమలాపురం, కె. అగ్రహారం, బ్యాంక్ కాలనీ వీధి, ఆర్.ఎస్.నెం.441/6 లోని 800 చ॥గ॥ల మొత్తంలో 34.78 చ॥గ॥ల అవిభాజ్యపు వాటాతో మారుతి టవర్స్, 3వ అంతస్తు నందు 1051 చ॥అ॥ల విస్తీర్ణంతో గల నివాస ఫ్లాట్ నెం.టి-1 ఆస్తి. **ఫ్లాట్ హద్దులు: తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** కామన్ కారిడార్ మరియు లిఫ్ట్, **పడమర:** డక్ట్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై. **భవనం హద్దులు: తూర్పు:** మున్సిపాలిటీ సిమెంట్ రోడ్డు, **దక్షిణం :** పి. రాజ గోపాల రాజు మరియు ఇతరుల స్థలం, **పడమర :** కె. బాల కృష్ణమూర్తి మరియు ఇతరుల స్థలం, **ఉత్తరం :** టివిఎస్‌కె మోహన్ రావు మరియు ఇతరుల స్థలం.

**తేది : 05-09-2023** సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

ప్రదేశం: విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్


Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



## ఉస్తాద్ భగత్‌సింగ్ యాక్షన్ షెడ్యూల్

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్, హరీష్ శంకర్ సక్సెస్‌ఫుల్‌కాంబినేషన్‌లోవస్తున్న క్రేజీ ప్రాజెక్టు ఉస్తాద్ భగత్ సింగ్ . మాస్‌ను మెప్పించే బిగ్గెస్ట్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండనుంది.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని,వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఈచిత్రంలో హీరో ఉపయోగించే ఆయుధాలన్నింటినీ రివీల్ చేస్తూ ఇటీవల దర్శకుడు హరీష్‌శంకర్ పోస్టర్‌ను షేర్ చేశారు. పవన్ కల్యాణ్ గురువారం షూట్‌లో జాయిన్ అయ్యారు.కొత్త షెడ్యూల్ యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రారంభమైంది.. ఈసందర్భంగా మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. పవన్ కల్యాణ్ ఖాకీ డ్రెస్‌లోషేడ్స్‌తో స్టైలిష్‌గా కన్పిస్తున్నారు. ఈ షెడ్యూల్ కోసం ప్రొడక్షన్ డిజైనర్ ఆనంద్ సాయి అండ్ టీమ్ మాసీవ్ సెట్‌ని రూపొందించారు.. మాస్‌పల్స్ తెలిసిన దర్శకుడు హరీష్ శంకర్ మరోసారి మాస్‌ను మెప్పించే సబ్జెక్టును ఎంచుకున్నారు. పవన్‌కల్యాణ్ ను మునుపెన్నడూ చూడని విధంగా మాస్‌అవతార్‌లో టెర్రిఫిక్ పోలీసు ఆఫీసర్‌గా ప్రజెంట్‌చేయనున్నారు. పవన్ సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటించింది. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

## పాన్‌ఇండియా మూవీగా 'స్వయంభూ'
# నెలరోజులపాటు నిఖిల్ కఠిన శిక్షణ



హీరో నిఖిల్ సిద్ధార్థ్ సినిమాల కోసం తన బెస్ట్ ఇవ్వటానికి ప్రయత్నిస్తారు. కంఫర్ట్‌జోన్‌లో కాకుండా ఛాలెంజింగ్ పాత్రలను పోషించటానికి ఇష్టపడతారు. తన తదుపరి పాన్‌ఇండియా చిత్రం 'స్వయంభూ' కోసం కఠినమైన శిక్షణను పొందనున్నారు. యుద్ధం నేపథ్యంలో ఉండే చిత్రాల కోసం ఒక నటుడు పూర్తి ప్రొఫెషనల్‌గా ఉండాలి. అన్నిరకాల పోరాట నైపుణ్యాన్ని నేర్చుకోవాలి... స్వయంభూ లో ఒక యోధునిగా కన్పించ టానికి నిఖిల్ ఒక నెల రోజులపాటు కఠినమైన శిక్షణ కోసం వియత్నాం వెళ్లారు. ఆయుధాలు, మార్షల్ ఆర్ట్లస్, గుర్రపుస్వారీలో శిక్షణ తీసుకుంటున్నారు. నిఖిల్ సైగాన్‌లోని కొంతమంది బిగ్గెస్ట్ స్టంట్ మాస్టర్లు, టీమ్స్, యూనిట్‌లో భాగంగా ఉండి, స్వయంభూ యాక్షన్ సీక్వెన్స్‌ల కోసం నిఖిల్‌కు శిక్షణ ఇస్తారు. అలాగే నిఖిల్‌ఫిజికల్ మేకోవర్ కూడ అవుతున్నారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ లో ఒక లెజండరీ యోధుని గా కన్పించారు. ఇప్పటి వరకు నిఖిల్‌కు ఇదిచాలా ఛాలెంజింగ్ రోల్.. భరత్ కృష్ణమాచారి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నిఖిల్‌కు ఇది మైల్‌స్టోన్ 20వ చిత్రం ,తన కెరీర్‌లో మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ మూవీ. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ పతాకంపై భువన్,శ్రీకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

# 'ప్రజాకవి కాళోజీ' బయోపిక్

తెలంగాణకు చెందిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు జీవితాన్ని వెండితెరపై బయోపిక్‌గా ప్రభాకర్ జైనీ రూపొందిస్తున్నారు..రెండేళ్లపాటు రీసెర్చ్ చేసి అనంతరం జైనీ క్రియేషన్స్ పతాకంపై శ్రీమతి విజయలక్ష్మి జైనీ నిర్మాణంలోఈచిత్రం రూపొందుతోంది.. కాళోజీగా మూలవిరాట్, కాళోజీ



భార్యగా పద్మ, కొడుకుగా రాజ్‌కుమార్, కోడలుగా స్వప్న తదితరులునటిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకుంది. .సెన్సార్‌కు వెళ్లబో తోంది.. ఈసందర్భంగా ఈచిత్రం లోని పాటలను ప్రదర్శించారు.. ప్రము ఖ నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, సాయి వెంకట్‌తోపాటుయూనిట్ సభ్యులు పాల్గొన్నారు. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, ఎంతోసంకల్పంతో రాత్రిపగలు కష్టపడి ఈసినిమా తీర్చిదిద్దటం జరిగిందన్నారు. తుమ్మలపల్లి మా చిత్రాన్ని చూసి రిలీజ్ చేస్తామని చెప్పటం ఆనందంతో పాటు ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. వారికి మా ధన్యవాదాలు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత విజయలక్ష్మిజైనీ, సంగీత దర్శకుడు శ్రీధర్, నటుడు మూలవిరాట్ తదితరులు మాట్లాడారు.

## డిసెంబర్‌లో రానున్న 'తొలికిరణం'



తొలికిరణం చిత్రం దర్శక, నిర్మాత జె.జాన్‌బాబు పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఫిల్మ్‌నగర్‌లో జరిగిన కార్య క్రమంలో అభిమానుల సమక్షంలో ఆయన మాట్లాడారు. సెన్సార్ పూర్తిచేసుకున్న తొలికిరణం చిత్రం డిసెంబర్ 14న విడుదల కానుందని తెలిపారు. క్రిస్మస్ కానుకగా విడుదల అవుతుందని, తప్పకుండా అందరినీ మెప్పిస్తుందని అన్నారు. అలాగే ఏవిఎం ఆర్ట్స్ బ్యానర్ లో మరో ప్రేమ కథా చిత్రాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు.. వాటి వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు.ఆర్పీ పట్నాయక్ సంగీతం అందిస్తున్నారు. ఎంఆర్‌సి నాయుడు నిర్మాతగా, బి.సాయి కిరణ్‌రెడ్డి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



న్యూ ఫొటోలుక్: ప్రియాంక చోప్రా

# 'అలా నిన్ను చేరి' టైటిల్ సాంగ్

నేటితరం మెచ్చే కంటెంట్ తీసుకుని అలా నిన్ను చేరి సినిమాను పూర్తిచేస్తున్నారు. ఈసినిమాతో ఆడియెన్స్‌లో ఓ డిఫరెంట్ అనుభూతి తీసుకురావాలని టార్గెట్ పెట్టుకున్నారు. విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో తెరకెక్కుతోంది.. ఈ మూవీలో దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణ నటిస్తున్నారు. మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.



కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈచిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.. ప్రమోషన్స్ కూడ స్టార్ట్‌చేశారు. ఇందులో భాగంగా టైటిల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు.ప్రముఖ దర్శకుడు క్రిష్ చేతులమీదుగా ఈపాట ఆవిష్కరణ జరిగింది.. అనంతం యూనిట్‌ను క్రిష్ అభినందించారు. సాంగ్ చాలా నచ్చిందని, ఆడియెన్స్‌కు టేస్ట్‌కు తగ్గట్టు అద్భుతమైన విజువల్స్ షూట్ చేసిన ఈ పాటకు మంచి స్పందన వస్తుందన్నారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రాన్ని మేకర్స్ రూపొందించారు. ఈచిత్రంలోని పాటను ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ రాశారు..సుభాష్ ఆనంద్ సంగీతం అందిస్తున్నారు. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపారు.

# నివేదా పేతురాజ్ క్రైమ్ థ్రిల్లర్ 'కాలా'



నివేదా పేతురాజ్, రిత్విక్ ముఖర్జీ అవినాష్ తివారీ తదితరులు నటించిన క్రైమ్‌థ్రిల్లర్ కాలా.. వెబ్ సిరీస్ డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో రాబోతోంది.. హాట్‌స్టార్ స్పెషల్స్ కాలా లాంగ్‌ఫారమ్ స్టోరీ టెల్లింగ్ లోకి టి సిరీస్ మొదటి వెంచర్‌ను సూచిస్తుంది..దీన్ని బిజోయ్ నంబియార్ రూపొం దించారు. మరియు దర్శకత్వం వహించారు. సెప్టెంబర్ 15నుంచి డిస్నీప్లస్ హాట్‌లో ప్రసారం అవుతుందని తెలిపారు.. ట్రైలర్ ఇప్పటికే ఆకట్టుకుంటుంది.. బిజోయ్ నంబియార్ మాట్లాడారు. సెప్టెంబర్ 15న విడుదల కానుందని తెలిపారు.

## రాజ్‌తరుణ్ 'తిరగబడరసామీ'

యంగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ కెఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం తిరగబడరసామీ... సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. మేకర్స్ గతంలో విడుదల చేసిన ఈ సినిమా



ఫస్ట్‌లుక్, టీజర్ పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇపుడు తిరగబడరసామీ మ్యూజికల్ జర్నీ మొదలైంది.. ఈచిత్రంలోని చాలా బాగుందే.. పాటను విడుదల చేశారు. మనసుని హత్తుకునే హార్ట్ ఫుల్ లైవ్లీ మెలొడీగా ఈ పాటను జెబి కంపోజ్ చేశారు. ఈపాటలో లీడ్‌పెయిర్ కెమిస్ట్రీ బ్యూటిఫుల్ అండ్ లవ్లీగా ఉంది. రాజ్‌తరుణ్, మాల్వీ మల్హోత్రా, మన్నారాచోప్రా తదితరులు నటిస్తున్నారు.

# సుధీర్‌బాబు త్రిపాత్రాభినయం...

నైట్రో స్టార్ సుధీర్‌బాబు క్రేజీ ప్రాజెక్టు మామా మశ్చీంద్రలో త్రిపాత్రాభిన యంతో అలరించబోతున్నారు.. యాక్టర్ ఫిల్మ్ మేకర్ హర్షవర ఓధన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని శ్రీవెంక టేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పిపై నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావు నిర్మించారు. ఇందులో దుర్గ, స్థూలకాయుడు, పరశురామ్-ఓల్డ్‌డాన్,డిజె ఇలా మూడు భిన్నమైన పాత్రల్లో కన్పించబో తున్నారు. గురువారం మేకర్స్ రిలీజ్ డేట్‌ను ప్రకటిం చారు.. అక్టోబర్6న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో దుర్గ-ఓల్డ్ డాన్, డిజె ఈ మూడు లుక్స్‌లో ఆకట్టుకున్నారు. ఇప్పటికే ఈచిత్రం ప్రమో షనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చిం ది. టీజర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది.. మిర్నాళిని రవి, ఈషా రెబ్బా, హీరోయిన్లుగా నటిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. తెలు గు, హిందీ భాషల్లో రూపొందిన ఈ చిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారంగ్, సృష్టి సమర్పిస్తున్నారు.



# 'హిట్ మ్యాన్' టీజర్ రిలీజ్

గాయాలతో బాధపడుతున్న హీరో అద్దంలో తనని తాను చూసుకుని దీర్ఘంగా ఆలోచిస్తుంటాడు.. మనసులో దేవి గురించో బాధపడుతుంటాడు. కానీ దాన్ని బయటకు కన్పించనీయడు..ఏదో గుర్తుకు రావటంతో స్టైలిష్‌గా తయారై తన గదిలోకి వెళతాడు.. అక్కడున్న ఆయుధాల్లో విల్లుని ఎంపిక చేసుకుంటాడు.. వెనక్కి చూసి లక్ష్యాన్ని గురిపెట్టిచేధిస్తాడు.. ఈ లక్ష్యం ఏంటనేది తెలియాలంటే నవంబర్‌లో విడుదల కానున్న హిట్‌మ్యాన్‌ను చూడాల్సిందే అని మేకర్స్ అంటున్నారు.. 99 సినిమాస్ బ్యానర్‌పై బిష్ణు అధికారి, ఆదితి శర్మ, అంచల్ శర్మ హీరోహీరోయిన్లుగా బిష్ణు దర్శకత్వంలో దీపక్‌అధికారి నిర్మిస్తున్న స్పై థ్రిల్లర్ మూవీ హిట్ మ్యాన్.. ఈసినిమా నవంబర్‌లోరిలీజ్ కానుంది..



టీజర్‌ను ప్రముఖ నిర్మాత ఎంఎం రత్నం విడుదల చేశారు.. యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. హీరో, దర్శకుడు బిష్ణు అధికారి మాట్లాడుతూ, ఇది ఒక స్పై థ్రిల్లర్ మూవీ అన్నారు. దీనికి స్క్రిప్టు తానే రాసి డైరెక్టు చేశానని అన్నారు. విదేశాల్లో సినిమాను చిత్రీకరించినట్టు తెలిపారు. మూడు భాగాలుగా తీస్తున్నామని, చాప్టర్ 1 నవంబర్‌లో రిలీజ్ కానుందని తెలిపారు. దీనికి సంబంధించిన షూటింగ్ పూర్తయిందని తెలిపారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులుజరుగుతున్నాయన్నారు. కొత్త టెక్నాలజీని ఉపయోగిస్తున్నామన్నారు. తెలుగు, కన్నడ, తమిళ,మలయాళ భాషల్లోసినిమాను విడుదల చేయ టానికి ప్లాన్‌చేస్తున్నామన్నారు. త్వరలో ట్రైలర్ రిలీజ్ డేట్, చిత్రం రిలీజ్ డేట్స్‌ను ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత ఎంఎం రత్నం, దర్శకుడు సముద్ర, మంత్ర ఆనంద్, కో ప్రొడ్యూసర్ సిప్రా మిశ్రా మాట్లాడారు.

## 'రుద్రకోట' రిలీజ్‌కు రెడీ



సీనియర్ నటి జయలలిత సమర్పకులుగా వ్యవహరిస్తూ ఓ కీలకపాత్రలో నటిస్తున్న చిత్రం రుద్రం కోట.. ఏఆర్‌కె విజువల్స్ పతాకంపై రాము కోన దర్శకత్వంలోఅనిల్ ఆర్కా కండవల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిల్, విభీష, రియా హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇటీవల సెన్సార్ పూర్తిచేసుకుంది.. ఈనెల 22న ఈచిత్రం స్క్రీన్ మాక్స్ పిక్చర్స్ ద్వారా వరల్డ్‌వైడ్‌గా విడుదల కానుంది.. హీరో ,నిర్మాత మాట్లాడుతూ, శ్మశాన వాటికలో పెరిగిన పెద్దైన ఓ



యువకుడి ప్రేమకథా చిత్రమన్నారు. భద్రాచలం వద్ద రుద్రంకోట అనే ఊరి నేపథ్యంలో కథ నడుస్తుందని, ఇప్పటి వరకు ఎవరూ చూపించని అంశాలుమా చిత్రంలో ఉంటాయన్నారు. అన్నివర్గాలప్రేక్షకులను ఆకుట్టుకునే రీతిలో ఉం టుందన్నారు. సీనియర్ నటి జయలలితగారు సమర్పకులుగా వ్యవహరిస్తూ ఈచిత్రంలో ఓ కీలక పాత్రలో నటించారని తెలిపారు. ఈనెల 22న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిపారు. జయలలిత, అలేఖ్య, బాచి, రమ్య తదితరులు నటిస్తున్నారు.

# 'రామన్న యూత్' ట్రైలర్

అభయ్ నవీన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన సినిమా రామన్నయూత్.. ఎంటర్‌టైనింగ్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతోంది.. ఈచిత్రానిన ఫైరర్ ఫ్లై ఆర్ట్స్ సంస్థ నిర్మించింది.. ఈ చిత్రం ఈనెల15న విడుదలకు సిద్ధమైంది..తాజాగా ట్రైలర్‌ను హీరో సిద్ధార్థ్ విడుదల చేశారు. విలేజ్



బ్యాక్‌డ్రాప్‌లో రూపొందింది.. ట్రైలర్ బాగుందని సిద్ధార్థ్ అభినందించారు..యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. కార్యక్రమంలో హీరో, దర్శకుడు అభయ్ నవీన్ తదితరులు మాట్లాడారు.



# లక్ష్మీదేవికి కాసుల మాల

**కాసును అమ్మవారి ప్రతిరూపంగా కొలవడం మనకు ఆనవాయితీ! అందులో భాగంగానే కొందరు రూపాయి నాణేల మాలని పూజలో ఉంచుతారు. లేదా అమ్మవారికి అలంకరణగా మెడలో వేస్తారు. దాన్ని సులువుగా మీరే తయారు చేసుకోవచ్చిలా..**

అమ్మవారి పటం లేదా విగ్రహానికి సరిపడా మాల తయారీకి కావాల్సినన్ని రూపాయి, అయిదు పది రూపాయల నాణేలను సేకరించాలి. వీటిని శుభ్రపరిచి, మెత్తని వస్త్రంతో తడి లేకుండా తుడిచి ఆరబెట్టాలి. బ్లవుజులకు వేసే లేసుల్లో మందంగా, అందమైన డిజైన్ ఉన్నాదాన్ని ఎంచుకోవాలి. లక్ష్మీదేవి ఫొటోకు సరిపోయేటంత కత్తిరించి పక్కన పెట్టుకోవాలి. సేకరించిన వాటిలో అన్నీ బంగారు వర్ణమున్నవే అయితే వాటితోనే చేయొచ్చు. లేకపోతే స్టీలు వాటిలో వీటిని మధ్యమధ్యలో వేసుకున్నా అందంగానే ఉంటాయి. ముందు ఒక శుభ్రమైన పొడి వస్త్రంపై నాణేలన్నింటినీ వరసగా సర్దాలి. వీటన్నింటి పైన ఒ వైపు జిగురును చుక్కల్లా పెట్టాలి. ఆపై వాటిపై లేసును అంటించుకుంటూ వెళ్లాలి. ఒకసారి చేత్తో మదువుగా అద్దితే చాలు. లేసుకు నాణేలన్నీ అంటుకుంటాయి. కాసేపు అలా వదిలేస్తే జిగురు గట్టిపడుతుంది. ప్రతి నాణేనికి మధ్యలో గంధం అద్ది, దానిపూ కుంకుమ బొట్టు పెట్టుకోవాలి. లేసు చివర్లలో రెండువైపులా ముడివేస్తే చాలు. అమ్మవారి ఫొటోకు తగిలించడానికి కాసుల మా సిద్ధమైనట్లే. అలాగే మాలకు సరిపడా ప్లాస్టర్‌ను తీసుకొని దానిపై వరుసగా నాణేలను అంటించి కూడా తయారు చేయొచ్చు. ఇలా చేసిన కాసుల మాలను లక్ష్మీదేవికి అలంకరించి చూడండి. కళకళలాడుతూ.. అమ్మవారు మన నట్టింట కూర్చున్నట్లే అనిపించడం ఖాయం. ❑

# మానవ వాక్కుల కోసం పోరాటం..

**కుటుంబ పెద్దగా.. అండగా ఉండాల్సిన తండ్రే నడి వీధిలో వదిలేస్తే.. చిన్న వయసులో కుటుంబ భారాన్ని నెత్తికెత్తుకున్నారామె. తనకూ, తల్లికి పట్టిన గతి మరొక స్త్రీకి రాకూడదనుకున్నారు. సైకిల్‌పై మసాలాలు అమ్ముతూనే.. లా చదివి, మానవ హక్కుల కోసం పోరాటం మొదలు పెట్టారు. లలితా నటరాజన్. అందుకోసం జీవితాన్నే పణంగా పెట్టారామె. తాజాగా అమెరికా ప్రభుత్వం నుంచి ప్రతిష్మాతక 'ఇక్బాల్ మసీహ్' పురస్కారాన్ని అందుకున్న ఆమె అనుభవాలు తెలుసుకుందాం.**



ఎంతోమంది స్త్రీలు, పిల్లలు హక్కుల కోసం పోరాడుతున్నానంటే అందుకు స్ఫూర్తి నా జీవితమే. తమిళనాడులోని తిరుచ్చి మా సొంతూరు. మధ్య తరగతి కుటుంబం. నాన్న చేతిలో అమ్మ పడని కష్టంలేదు. ఆయన మాతో సరిగా ఉండేవాడు కాదు. నెమ్మదిగా ఇంటికి రావడం మానేశాడు. మేమెలా బతుకుతామని ఆలోచించేవాడే కాదు. నాకు ఊహ తెలిసినప్పట్నుంచి ఇవే కష్టాలు. కన్నీళ్లు. అందుకే ప్లస్‌టూ చదువుతున్నప్పుడే కుటుంబ బాధ్యత తీసుకున్నా. నేను చుట్టుపక్కల ఇళ్ల నుంచి బట్టలు తెస్తే అమ్మ వాటిని ఇస్త్రీ చేసేది. ఆమె సాంబార్, రసం, మసాలా పొడర్లను చేసిస్తే.. సైకిల్‌మీద వెళ్లి హోటళ్లకు వేసేదాన్ని. అలా దాచిన డబ్బుతో ఇంట్లోనే మెస్ పెట్టుకున్నాం. తరచి చూసే మాలాంటి వాళ్లు చాలామంది కనిపించారు. పరిస్థితులపై కోపం వచ్చినా.. పరిష్కారం అది కాదుగా అనిపించింది. అందుకే నా మనసు న్యాయవిద్య వైపు మళ్లింది.

**వాళ్లలో అమ్మ కనిపించేది....** ఓ పక్క లా చదువుతూనే.. మరోవైపు మహిళలు, పిల్లల హక్కుల కోసం పోరాడే ఎన్జీవోలతో పని చేసేదాన్ని. ఓ ఎన్జీవో ఆర్థికంగా వెన్ను తట్టడంతో పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ నుంచి మానవహక్కుల అంశంపై పిజి చేశా. బాగా చదివి బంగారు పతకం సాధించా. మహిళలపై వేధింపులు, బాలకార్మిక సమస్యలు, బాల్య వివాహాలు, పిల్లల హక్కులకు భంగంలాంటి వాటి గురించి లోతుగా ఆలోచించా. పిల్లల మనస్తత్వం, హక్కుల రక్షణపై మద్రాస్ యూనివర్సిటీలో కొన్ని డిప్లొమా కోర్సులు చేశా. మొదట్లో తిరుచ్చి, పెరంబదూరు, కరూర్, మధురై జిల్లాల ఎన్జీవోలతో పనిచేసి అక్కడి పేదలకు న్యాయసాయం అందించా. అనుభవం వచ్చాక చెన్నై వచ్చేశా. ఓ పక్క మద్రాస్ హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తూనే.. మహిళలు, పిల్లలకు అండగా ఉండేందుకు 'ట్రస్ట్ ఫర్ సోషల్ సెన్సింగ్ సంస్థను స్థాపించా. వాళ్లలో చాలామంది దగ్గర కోర్టు ఫీజుకూ డబ్బుండేది కాదు. వేధింపులు తట్టుకోలేక ఇంటిక్కూడా వెళ్లేవారు కాదు. తెలిసిన ఎన్జీవోలతో మాట్లాడి వారికి అసరా కల్పించేదాన్ని. క్వారీల్లో, మిల్లుల్లో, పరిశ్రమల్లో ఉన్న బాల కార్మికులకి విముక్తి కలిగించినప్పుడూ, మహిళలకు న్యాయం దొరికినప్పుడూ వాళ్ల ఆనందంలో నాకు అమ్మే కనిపించేది. మాకే న్యాయం జరిగిందన్నంతగా సంబరపడేదాన్ని.

**మెచ్చుకున్నారు ... కానీ...** ఓ స్కూలు వ్యాన్ ప్రమాదంలో 3 ఏళ్ల పిల్లాడు చనిపోయాడు. ఆ కేసు వాదించేటప్పుడు యజమాన్యం నుంచి చాలా ఒత్తిడి ఎదురైంది. నేను లెక్క చేయలేదు. ఆ ధైర్యానికి జడ్జే మెచ్చుకున్నారు. 2006లో ఓ యాసిడ్ పరిశ్రమలో పనిచేస్తున్న 15 ఏళ్ల బాలుడు గాయపడ్డప్పుడూ.. ఇదే పరిస్థితి. యాజమాన్యం పట్టించుకోలేకపోతే ఆసుపత్రిలో చేర్పించి న్యాయ పోరాటం చేశా. కోర్టు రూ.7 లక్షల నష్టపరిహారం అందేట్టు చేసింది. ఇప్పుడతను విదేశాల్లో ఉద్యోగం చేస్తున్నాడు. చెన్నై వచ్చినప్పుడల్లా. అక్కా నీ వల్లే నాకీ జీవితం అంటుంటాడు. ఇలా ఎంతోమంది చిన్నారులిప్పుడు చక్కగా చదువుకొనేలా చేస్తున్నాం. నా సేవల్ని గుర్తించి తమిళనాడు ప్రభుత్వం 2021లో రాష్ట్ర బాలల సంక్షేమ కమిటీలోకి తీసుకుంది. వేధింపుల కేసులు వచ్చినప్పుడు ఎలా వ్యవహరించాలి. వారికెలా న్యాయం చేయాలనే కోణంలో పోలీసులకు అధికారులకూ చట్టాల మీద అవగాహన కల్పిస్తున్నా. ఈ మధ్యే యూఎస్ ప్రభుత్వం పిల్లల హక్కుల కోసం కృషి చేసే వారికిచ్చే ప్రతిష్టాత్మక 'ఇక్బాల్ మసీహ్ అవార్డు' అందించింది. దీన్ని ప్రదానం చేస్తూ, మీరే అసలైన విజేత అంటూ చెన్నైలోని యూఎస్ కాన్సులేట్ జనరల్ జుడిత్ రవిన్ అభినందించడం సంతోషంగా అనిపించింది. ❑

# పంటినొప్పికి జామాకులు !



ఈ కాలంలో జామ కాయలు భలేగా దొరకుతాయి. ఇవి ఆరోగ్యానికి ఉపయోగపడినట్టే. వీటి ఆకులూ బోలెడు ప్రయోజనాలను ంఅదిస్తాయంటారు పోషకాహార నిపుణులు.

1. రోజూ నాలుగు జామాకులను నీళ్లల్లో మరగబెట్టి, కాస్త యాలకులపొడి, కొంచెం తేనె చేర్చి వేడివేడిగా తాగి చూడండి. మధుమేహం నియంత్రణలోకి వస్తుంది. ఇవి కార్బొహైడ్రేట్లు చక్కెరగా మారే ప్రక్రియను నియంత్రిస్తాయి. దీంతో చెడు కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఫలితంగా బరువూ తగ్గొచ్చు. ఉండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.


2. వంటి నొప్పీ, చిగుళ్లలో వాపూ, పుచ్చు పళ్ల వంటి సమస్యలున్నవారు శుభ్రం చేసిన జామ ఆకులని నమలడం వల్ల ఫలితం ఉంటుంది. వీటికి ఉండే యాంటీ బ్యాక్టీరియల్, మైక్రోబియల్ లక్షణాలు ఇన్‌ఫెక్షన్లను అడ్డుకుంటాయి.

3. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు జామ చిగుళ్లను మెత్తగా నూరి కాస్త ఉప్పు, వాము వేసి రోజూ ఓ ముద్ద అన్నంలో కలిపి తినండి. విటమిన్ సి పుష్కలంగా అందుతుంది.

4. జామ ఆకుల్లో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ రసాన్ని రాసుకోవడం వల్ల రుతుక్రమ సంబంధిత నొప్పులు తగ్గుతాయి.

# పోషకాల నైవేద్యాలు..

**పూజలంటే.. ప్రసాదాలూ తప్పనిసరే. నేడు క్షీరాన్నం, పులిహోర, కుడుములు, గారెలు.. వంటివి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తాం. వీటిలో రుచే కాదు ఇంటిల్లిపాదికీ మేలు చేసే పోషకాల గని దాగుందని తెలుసా?**



**క్షీరాన్నం ..** లక్ష్మీదేవికి ఇది ప్రీతిపాత్రమైనది. ఆవుపాలల్లో ఎ,డి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిలో ఉండే క్యాల్షియం ఎముకలనీ, కండరాలనీ దృఢంగా చేస్తుంది. బెల్లంలోని ఐరన్, ఫోలేట్‌లు రక్తాన్ని శుద్ధి చేయడమే కాదు. ఎర్రరక్త కణాల వృద్ధికీ తోడ్పడతాయి. ఇతర పోషకాలు ఎండార్ఫిన్లను విడుదల చేసి మానసిక ఉల్లాసాన్నిస్తాయి. దగ్గు జలుబు వంటి సీజనల్ వ్యాధులకీ చెక్ పెడతాయి.

**మినప గారెలు...** మినపప్పులో కార్బోహైడ్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, క్యాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇందులోని పీచు జీర్ణక్రియను మెరుగు పరచడమే కాదు.. ఇతర పదార్థాలు నుంచి పోషకాలను గ్రహించేలానూ చేస్తుంది. తద్వారా అనారోగ్యాల్నీ దూరంగా ఉంచుతుంది.

**శనగలు ..** ముత్తయి దువుకి వాయనంగా, అమ్మవారికి ప్రసాదంగా సమర్పిస్తాం. శరీరానికి తోడ్పడే ప్రొటీన్లు, పీచుపదార్థాలు వీటిలో పుష్కలంగా ఉంటాయి. కొవ్వును తగ్గించి, బరువుని నియంత్రణలో ఉంచడానికి సాయపడతాయి. పీచు రక్తంలోని చక్కెర స్థాయుల్ని అదుపులో ఉంచుతుంది.

**కుడుములు..** ఆవిరి మీద ఉడికించే వీటిలో ఉపయోగించే కొబ్బరి, శనగపప్పు అన్నీ పోషకాలమయమే! కొబ్బరిలోని విటమిన్ ఎ,బిసి, థయమిన్‌లు అవయవాలను చురుగ్గా పని చేసేలా చేస్తాయి. మెదడు సంబంధిత వ్యాధులని, అల్జీమర్స్‌ని దరి చేరనీయవు.

**పులిహోర..** చింతపండు గుజ్జు, పసుపు, ఇంటువ వేసి పోపు వేస్తాం. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌ని తొలగిస్తాయి. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగు పరుస్తుంది. ఇంగువ లేనిదే రుచే లేదు. దీనిలోని క్యాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, విటమిన్ బి జీర్ణప్రక్రియను మెరుగు పరుస్తాయి. పోపుదినుసుల నుంచి శరీరానికి కావాల్సిన కార్బోహైడ్రేట్లు లభిస్తాయి. ❑

# హాడావుడి లేకుండా..



మహిళలు ఉదయం పూట త్వరత్వరగా పనులు ముగించడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. పొయ్యి దగ్గర వేడి ఉన్న పాత్రను పట్టుకొని చేయి కాల్చుకుంటారు. నిండుగా ఉన్న సాంబారు గిన్నెను జారవిడుస్తారు. ఇలా హాడా వుడిగా పనులు చేస్తే ఏదీ సవ్యంగా పూర్తికాదని, ప్రణాళికగా పూర్తిచేస్తేనే మంచిదంటున్నారు నిపుణులు.

వంటపని, పిల్లలను స్కూల్‌కు పంపడం, ఆఫీసుకెళ్లడం వంటివన్నీ కంగారును పట్టిస్తాయి. సకాలంలో పనులు పూర్తవుతాయా లేదా అనే అనుమానం మరింత వేగంగా పరుగుపెట్టేలా చేస్తాయి. ఇదంతా మెదడుపై చెడు ప్రభావాన్ని పడేలా చేస్తుంది. మరుసటి రోజు చేయాల్సిన వంటకాల కోసం కూరగాయలు, ఆకుకూరలను వీలైతే రాత్రే కోసి ఫ్రిజ్‌లో ఉంచుకోవాలి. ఉదయం పిల్లలకు కావాల్సిన యూనిఫాం, లంచ్ బాక్సులు వంటివన్నీ ఒకచోట ఉంచితే కావాల్సినప్పుడు ఎదురుగా కనిపిస్తాయి. ముఖ్యంగా వేకువ జామున నిద్రలేస్తే మనసు ఆహ్లాదగా ఉంటుంది. ప్రశాంతంగా పనులు పూర్తిచేసుకొనే అవకాశం ఉంటుంది.

**తీసిన చోటే..** ఇంట్లో వస్తువు తీసిన చోటే ఉంచే అలవాటును ప్రతి ఒక్కరికీ నేర్పాలి. పిల్లలకు బాల్యం నుంచి దీన్ని అలవాటు చేయాలి. టూత్‌బ్రష్, పేస్టు నుంచి తువ్వాలు, దువ్వెన, పౌడర్, పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్, సూది, దారం, టివి రిమోట్, బండి తాళాలు, ఇంటి లాక్‌కు వాటికంటూ ప్రత్యేకంగా స్థానాల్ని కేటాయించాలి. వాటిని అవసరార్థం తీసినా తిరిగి యథాస్థానాల్లో ఉంచడం పెద్దవాళ్లు ముందుగా పాటిస్తే క్రమేపీ పిల్లలూ పేర్చుకుంటారు. అత్యవసరానికి వస్తువులను వెతకడంలో సమయం వృథా కాదు. హాడావుడి లేకుండా అనుకున్నవన్నీ పూర్తిచేయొచ్చు.

**వంటకు..** కూరల్లో వేసే మసాలాలు, వేపుల్లలో వేసే పొడర్లను నెలకొకసారి తయారు చేసుకొని పొడి సీసాలో భద్రపరుచుకోవచ్చు. వెల్లుల్లి పాయలను విడదీసి గాజు సీసాలో నింపి ఫ్రిజ్ డోర్‌లో ఉంచొచ్చు. అరకేసజీ చింతపండునుశుభ్రపరిచి నీటిని కలిపి చిక్కగా ఉడికించి చల్లార్చి భద్రపరిస్తే నెలకుసరిపోతుంది. ❑

## చెలిచిట్కా



కళ్ల కింద నలుపు పోవాలంటే గులాబీ నీళ్లలో నలుపు దనాన్ని తగ్గించే గుణాలున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మపు కణాలను గట్టిగా ఉంచడమే కాక, చర్మానికి నిగారింపునూ ఇస్తాయి. అందుకే రోజూ గులాబీ నీళ్ల కళ్ల చుట్టూ రాస్తూ ఉండాలి. ఇలా రోజుకు రెండుసార్లు చేస్తే సరిపోతుంది. ❑

# గొంతునొప్పి సమస్యకు..

గొంతు వాపు, నొప్పికి కొన్ని ఇంటి చిట్కాలు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. వర్షాకాలం కారణంగా గొంతులో జలుబు, ఫ్లూ, నొప్పి, వాపు సాధారణం. వీటి నుండి బయట పడటం కోసం హోం రెమెడీ. తేనె, అల్లం మిశ్రమం క్రిమి, అంటు వైరస్‌తో పోరాడటం, గొంతువాపును తగ్గించడంలో అల్లం మంచి ఫలితాన్నిస్తుంది. రోగనిరోధక లక్షణాలు ఉన్న తేనె, కుంకుమ పువ్వు కఫం, గొంతులోని చికాకును కలిగించే అంశాలను తొలగిస్తుంది. తేనె పసుపుని కలిపి, దానికి తురిమిన అల్లాన్ని జోడించి, అందులో రెండు మూడు చుక్కల ఆలివ్ నూనె వేయాలి. దీనిలో ఒక పలుచని వస్త్రాని తడిపి ఛాతీపై పట్టిలా వేసుకోవాలి. రాత్రి పడుకునే ముందు ఇలా వేసుకుంటే చర్మాన్ని రక్షిస్తుంది.



గొంతువాపుకు వేడి నీటితో పుక్కిలించడం చేస్తే కూడా మంచిది. వేడి నీటిలో ఉప్పు వేసుకుని పుక్కిలించాలంటారు. ఇలా చేయడం వల్ల గొంతువాపును, గొంతులోని చికాకును తగ్గిస్తుంది. ఇది హై డ్రేటెడ్‌గా ఉండటానికి మంచి మార్గం. అందువల్ల జలుబు, దగ్గు, ఇతర ఇన్ఫెక్షన్ల సమస్యను నివారిస్తుంది. ఉప్పు కలిపిన నీటితో గార్గిలింగ్ చేస్తే గొంతునొప్పి తగ్గుతుంది. అయితే ఆ నీటిని మింగకూడదు. ములాటిని చాలా ఆయుర్వేద చికిత్సల్లో ఉపయోగి స్తారు. ఇన్ఫెక్షన్లు తగ్గించడానికి దీన్ని టీతో పాటు తీసుకోవచ్చు. ఇది వ్యాధి కలిగించే వ్యాధికారక క్రిములను నశించచేయడమే కాకుండా వాపును కూడా తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్ రోగనిరోధక శక్తిని దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది. ఆపిల్ సెడార్ వెనిగర్ ఆల్కలీన్ లక్షణాలతో రోగనిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. జలుబు, దగ్గు నుండి ఉపశమనానికి ఉపయోగించే సాంప్రదాయ ఆక్సిమెల్స్‌లో దీనిని ఉపయోగిస్తారు. దానిలోని బ్యాక్టీరియా, తాపజనక బ్యాక్టీరియా, ఆమ్ల లక్షణాలను తొలగించడం ద్వారా గొంతు వాపును తొలగిస్తుంది. ❑

**చిన్నారులు ఎవరితో మాట్లాడకుండా.. ఒంటరిగా ఉంటున్నారా? స్కూలుకి వెళ్లడం నచ్చక అలా చేస్తున్నారులే! కొద్ది రోజులకు వాళ్లే సర్దుకుంటారు. అని వదిలేయొద్దు. ఇది పిల్లల మానసిక పరిస్థితిపై ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు. అలా కాకుండా వారి సమస్యను తెలుసుకునే ప్రయత్నం చేయమంటున్నారు.**

# ముభావంగా ఉంటోంటే..



సమస్యేంటి... రోజు మొత్తంలో పిల్లలు ఎక్కువ సమయం గడిపేది స్కూలులోనే! మన కంటే పిల్లలను ఎక్కువగా ఉపాధ్యాయులే గమనిస్తుంటారు. కాబట్టి, ఓసారి వారిని కలిసి తరగతిలో ఎలా ఉంటున్నారో తెలుసుకోండి. అలాగే పిల్లడినీ టీచర్లు తమతో ఎలా ఉంటున్నారు. ఎలా ప్రవర్తిస్తున్నారనేది కనుక్కోవాలి. దీన్ని తెలుసుకోవడమూ ముఖ్యమే. టీచర్ల వల్ల సమస్య అన్నాడనుకోండి వారిని నిలదీయొద్దు. మిగతా పిల్లలతోనూ ఓసారి మాట్లాడండి. స్కూలు వాతావరణాన్ని గమనించి.. ఇబ్బంది ఎక్కడో తెలుసుకొనే ప్రయత్నం చేయండి.


▶. భరోసా కల్పించండి.. సమస్య పిల్లాడివైపు ఉంటే.. తల్లిదండ్రులుగా మీ నుంచి పిల్లాడికి ఏం అవసరమో చూడండి. పాఠశాలలో ఏదైనా ఇబ్బంది అయితే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. మొత్తంగా తమ బాధ, వేదన అమ్మానాన్నలతో పంచుకోవచ్చు. సమస్య ఏదైనా వాళ్లు తోడుగా ఉంటారన్న భావన వారికి కలగాలి. ఆ భరోసాని వారికి ఇవ్వగలగాలి. అలాగని ప్రతిదానికీ వెనకేసుకొని రావొద్దు. తన తప్పు ఉంటే దాన్నీ నెమ్మదిగా వివరించాలి. ఎలా నడుచుకోఆలో చెప్పాలి. అప్పుడే బలమైన వ్యక్తిత్వం వారి సొంతమవుతుంది.

▶. ప్రవర్తన నేర్పించాలి. కొందరు పిల్లలే సహజంగా బిడియంతో ఉంటారు. వీళ్ల తీరు వల్లా మిగతావాళ్లు కలుపుకోరు. దీన్నీ మార్చాలి. మిగతావారితో కలిసేలా చూడాలి. అవసరమైతే మీరే చొరవ తీసుకొని కొన్ని రోజులు వెంట ఉంటే.. తర్వాత్తర్వాత వాళ్లే నలుగురిలో కలుస్తారు. ❑



# లక్ష్మీస్వరూపం

శ్రావణ **శుక్రవారం** లక్ష్మి అంటే ధనం, పొలం లాంటివే కాదు శుభప్రదమైన ప్రతిదీ సంపదే. పూజలూ వ్రతాలూ చేయడం, ఇల్లూ వాకిలీ చక్కబెట్టడం, ఇంటిల్లిపాదినీ ఆదరించి అక్కున చేర్చుకోవడం ద్వారా ప్రతి మహిళా ఇంటికి శుభం కలగాలనే ఆశిస్తుంది. అందుకే ఆమెను వరప్రసాదం, లక్ష్మీస్వరూపంగా చెబుతారు. ఇంటికి ఐశ్వర్యం ఇల్లాలే. ఇల్లు చక్కదిద్దడంలో, ఇంటికొచ్చిన అతితులను ఆదరించడంలో, కుటుంబ ప్రేమలో, వంశవృద్ధిలో, పిల్లలకు ప్రేమానురాగాలు పంచడంలో స్త్రీలకు స్త్రీలే సాటి. అని పెద్ద ఊరికే అనలేదు. కుటుంబ సంక్షేమంలో కుల,మతాల ప్రసక్తి లేదు. ఇల్లాలికే పెద్ద పీట. అందుకే ఇల్లాలిని జీవనజ్యోతి అంటారు. ఏదైనా సాధించగలమనే చొరవ, తెగువ, ఉత్సాహం.. లాంటివన్నీ లక్ష్మీ కటాక్షమే. ఆ సంపదలను కుటుంబానికి పంచేది ఇంటి ఇల్లాలు. అందుకే కుటుంబ హారానికి స్త్రీ సూత్రం. అన్నారు. సూత్రం లేకుంటే హారం అస్తవ్యస్తమే మరి. సీతను రాముడికి అప్పజెబుతూ జనకమహారాజు, శకుంతలనుఅత్తవారింటికి పంపుతై కణ్వమహర్షి, అభిమన్యుడితో పెళ్లి ప్రస్తావనలో ఉత్తర గురించి విరాట మహారాజు.. వారి వ్యక్తిత్వాలను ప్రశంసించారు. భీష్మక మహారాజుకు ఐదుగురు మగబిడ్డలున్నా కలగని ఆనందం రుక్మిణి పుట్టినప్పుడు ప్రదర్శించాడు. తూర్పు కొండల్లో చంద్రోదయం అయినట్లుగా మనసులో పొంగిపోయాడట. ఇలా ఆడపిల్ల పట్ల వాత్సల్యాన్ని, గౌరవాన్ని చూపిస్తూ లక్ష్మీస్వరూపంగా భావించడం అనాదిగా ఉన్నది. సంపదలు సమకూర్చేది లక్ష్మి. ఆ దేవిని ప్రసన్నం చేసుకునే పూజే వరలక్ష్మి వ్రతం. సంపదంటే ధనురాశులే కాదు. ఆపదలో ధైర్యం, కష్టాల్లో ఓర్పు, ఆవేశంలో మృదుభాషణం, నలుగురితో మాట్లాడేతీరు, కార్యసాధనలో నేర్పు కూడా. ఆయా సందర్భాల్లో అవసరమైన తెగువ, ధైర్యం, జీవితం మీద అనురక్తి కూడా సిరులే. అవి చిరకాలం నిలవాలని, సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలని కోరు కోవడమే దీని ఉద్దేశం.



ఆధ్యాత్మికం

# వర్సిటీ నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సత్కారం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు7, ప్రభాతవార్త:** వర్సిటీ నుంచి స్టేట్ బెస్ట్ టీచర్స్‌గా అవార్డుపొందిన ఆచార్యులు ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ కె.మధుబాబు, డాక్టర్ కె.వి.శాంతిశ్రీలను వీసి ఆచార్య పి.రాజశేఖర్ గురువారం అభినందించారు. ఈనెల 5న విశాఖపట్నంలోని ఆంధ్రాయూనివర్సిటీలో జరిగిన బెస్ట్ టీచర్స్ అవార్డు ప్రధానోత్సవంలో ఏఎన్‌యు నుంచి ముగ్గురు అధ్యాపకులు బెస్ట్ టీచర్స్‌గా అవార్డులు పొందిన విషయం తెలిసిందే. అవార్డులు పొందిన ముగ్గురు అధ్యాపకులు వీసి రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వర్సిటీ ఖ్యాతిని పెంచేలా బోదన, పరిశోధన చేస్తుందన్నందుకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపుఇచ్చిందని ఆ గుర్తింపును మరింతరెట్టింపుతో విధులు నిర్వహించాలన్నారు. వర్సిటీ పేరు ప్రతిష్టలు ఇనుమడింపచేసేలా నూతన పరిశోధనలు చేయాలని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, సైన్స్, ఆర్ట్స్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య గంగాధరరావు, ఆచార్య స్వరూపరాణి, నూటా అధ్యక్షుడు డాక్టర్ బి.నాగరాజు, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఉదయకుమార్‌లు వెంకటేశ్వర్లు, మధుబాబు, శాంతిశ్రీలను అభినందించారు. బెస్ట్ టీచర్స్‌గా అవార్డులు పొందిన ఆచార్య వి.వెంకటేశ్వర్లును సోషియాలజీ అండ్ సోషల్‌వర్క్ విభాగం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు సన్మానించారు. ఎకనామిక్స్ విభాగం నుంచి అవార్డు పొందిన ఆచార్య కె.మధుబాబును విభాగం అతిథి అధ్యాపకులు, సిబ్బంది పరిశోధకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అలాగే ఫుడ్ సైన్స్ విభాగంకు చెందిన డాక్టర్ కె.వి.శాంతిశ్రీని ఆవిభాగం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, మహిళా అధ్యయన కేంద్రంలో సిబ్బంది, పరిశోధకులు సన్మానించారు. ఈసందర్భంగా ఆయా విభాగాల్లో కేక్‌లు కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు.


అవార్డులు పొందిన వారిని అభినందిస్తున్న వీసి ఆచార్య రాజశేఖర్


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

# రాష్ట్రంలో రైతు బతకాలంటే వైఎస్ జగన్ గద్దె దిగాలి

## - రైతు భరోసా కేంద్రాలు దగా కేంద్రాలుగా మారాయి
## - టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

**అనంతపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు బ్రతకాలంటే వైఎస్.జగన్ గద్దె దిగాలి. ఈ వాస్తవాన్ని ప్రతి రైతు గుర్తుంచుకోవాలి. రైతుల కష్టాలు, బాధలు గమనించే అన్నదాత పథకం తీసుకురావాలనుకున్నాను. అధికారంలోకి రాగానే ప్రతి రైతుకి ఏటా రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తాను. దేవుని దయతో రాష్ట్రానికి ఆదాయం పెరిగితే రైతులకు ఇంకా మంచి సాయం చేస్తాను. ప్రతి ఎకరాకు నీళ్ల అందిస్తానని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వెల్లడించారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో వ్యవసాయ సంక్షోభంపై ప్రజా వేదిక కార్యక్రమంలో గురువారం టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మాట్లాడారు. రైతులు వ్యవసాయ రంగ నిపుణులతో ముఖాముఃి నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ.. రైతులు సంతోషంగా ఉంటేనే సమాజం బాగుపడుతుంది. జగన్‌రెడ్డి సాగును చంపేసి రైతును ముంచేశాడని, పోలవారాన్ని గోదాట్లో ముంచేసి రాష్ట్రానికి ద్రోహం చేశారు. పొలాల ముఖం చూడని ముఖ్యమంత్రికి రైతుల కష్టాలు ఎలా తెలుస్తాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని భూములు అనంతపురం జిల్లాలో ఉన్నాయని వేరుశనగ పంట ఈ సంవత్సరం దెబ్బతినిందని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా చూడాలన్నదే టీడీపీ ధ్యేయం అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 5.77 లక్షల సాగు భూమి ఉంటే 3 లక్షల ఎకరాల్లో కూడా పంటలు వేయలేదన్నారు. ఈ ఏడాది వేరుశనగపరిస్థితి సరిగా లేదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతుల సమస్యలపై ముఖ్యమంత్రి ఏనాడూ సమీక్ష చేయలేదని, చేసినా అతనికి అవగాహన ఉండదని, తెలియకపోతే తెలుసుకునే ప్రయత్నం చేయడని సీఎం మూర్ఖత్వంతో రాష్ట్ర రైతాంగం మునిగిపోయే పరిస్థితి ఏర్పడిందని చంద్రబాబునాయుడు ధ్వజమెత్తారు. టిడిపి ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశ పెట్టామన్నారు. టీడీపీ ఐదేళ్ల హయాంలో 41,194 కోట్లు వ్యవసాయానికి కేటాయించామన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయానికి నిధులు బాగా తగ్గించింది. సీఎం పొలాల్లోకి వెళ్లి రైతులతో మాట్లాడితే వారి సమస్యలు తెలుస్తాయి, ఆ పనిమాత్రం చేయడు, రైతు భరోసా కేంద్రాలు రైతు దగా కేంద్రాలుగా మారాయి. వ్యవస్థలపేర్లు మారిస్తే సరిపోదు వాటితో సక్రమంగా పని చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం జగన్ ఏటా ప్రతిరైతుకు 12,500 ఇస్తానన్నారు. ఇస్తున్నది మాత్రం 7500 మాత్రమే. పంటల భీమా, ఇన్‌పుట్ సబ్సిడి, గిట్టుబాటు ధర లేకుండా చేశారు. రైతులు తీసుకునే రుణాలపై ఏడు శాతం వడ్డీ వేస్తున్నారు. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోయినట్లుగా చేశాడని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ మీటర్లను బిగించమని చెబుతుంటే ఏపిలో మాత్రం మీటర్లు బిగిస్తామంటున్నారు. రైతులన్నా, వ్యవసాయం అన్నా ఈ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చులకన అని ఆయన ధ్వజమెత్తారు. సాగునీటి ప్రాజెక్టులపై టీడీపీ హయాంలో 69వేల కోట్లు ఖర్చు పెడితే వైసీపీ ప్రభుత్వం వచ్చాక 12వేల కోట్లు మాత్రమే పెట్టింది. ఎంత వ్యత్యాసమో రైతులు గమనించాలి. టీడీపీ ప్రభుత్వం రాగానే గతంలో అనంతపురం జిల్లాలో ప్రారంభించిన అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు, తాగునీరు అందిస్తామన్నారు. ఏపిలో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే..గోదావరి నీటిని అమరావతి సమీపంలోని వైకుంఠం పురం రిజర్వాయర్‌లో నిల్వ చేసి అక్కడి నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువకు తరలించి సాగర్‌లోని నీటిని శ్రీశైలంలో పొదుపు చేసి రాయలసీమలోని ఒక్కో జిల్లాకు 60-70 టీఎంసీలు ఇచ్చే వారమన్నారు. ఇలాంటి ఆలోచనలతో టీడీపీ ప్రభుత్వం తయారు చేసిన ప్రణాళికలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విధ్వంసం చేశారని నేను అనుకున్నది జరగాలంటే రైతులు కూడా చైతన్య వంతులుకావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు టీడీపీ జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, టిడిపి నేతలు బికె.పార్థసారధి, ప్రభాకర్‌చౌదరి, శ్రీధర్‌చౌదరి, ఉమా మహేశ్వరనాయుడు, ఉన్నం హనుమంతరాయ చౌదరి, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# తపాలా కార్యాలయానికి స్థలం తీసుకున్నారు! నిర్మాణం మరిచారు!!

## యేళ్ల తరబడి అద్దెభవనాల్లో నిర్వహణ

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 7 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వ అధికారుల తీరు రోజు రోజుకు తీసికట్టుగా మారుతుంది. వ్యవస్థను పటిష్టపరచుటకు సంబంధించి స్పందించే అధికారులు కరువయ్యారు.వివరణ అడిగితే సమాధానం చెప్పె ఓపిక కూడా లేని అధికారి ప్రస్తుతం ఉండటం గమనార్హం.శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దశాబ్దాలుగా తపాలా కార్యాలయం అద్దెభవనాల్లో నిర్వహించటం ఆనవాయితీ.సుమారు 20సంవత్సరాల క్రితం తపాలా కార్యాలయానికి అయ్యలనాడు చెరువులో కోట్లరూపాయలు విలువ చేసే స్థలాన్ని కేటాయించగా నిర్మాణాలు చేపట్టుటకు ప్రయత్నించాల్సిన తపాలా అధికారులు స్పందించకపోవటం పైగా ఇక్కడి యూనియన్ నాయకులు అద్దెభవనాలకే ప్రాధాన్యత ఇవ్వటం గమనించదగ్గ విషయం. శ్రీకాళహస్తి పట్టణంలో అయ్యలనాడు చెరువు కేంద్రబిందువు. ఇక్కడ ఆర్టీసి బస్టాండ్, ఏరియా ఆసుపత్రి, తుడా భవనాలు,జూనియర్ కళాశాల, ఆర్అండ్‌బి భవనాలు,అతిథి గృహాలు, తెలుగుదేశం పార్టీ కార్యాలయం పలు సంఘాల కార్యాలయాలు ఉన్నాయి.20 సంవత్సరాల క్రితం ఇక్కడి నగరిపేటలోని ఓ అద్దెభవనంలో ఏళ్ళ తరబడి నిర్వహిస్తున్న తపాలా కార్యాలయాన్ని ఖాళీ చేయాలని భవన యజమానులు కోరగా అప్పటి అధికారులు అప్పటి పాలకులు మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డిని ఒప్పించి ఆర్అండ్‌బి భవనం తెలుగుదేశం పార్టీ కార్యాలయ భవనాల మధ్య తపాల కార్యాలయంకు స్థలం కేటాయించారు. అయితే ఇక్కడ సొంత భవనాల నిర్మాణానికి సంబంధించి పట్టించుకునే దిక్కులేదు. ప్రస్తుతం పట్టణానికి ఓ మూల వీఎంసి సర్కిల్ వద్ద అద్దెభవనాల్లో చాలి చాలని భవనంలో తపాలా ప్రధాన కార్యాలయం నిర్వహిస్తున్నారు.

# జాతీయ స్వచ్ఛవాయు సర్వేక్షణ్‌లో గుంటూరుకు 3వ ర్యాంకు


అవార్డు అందుకుంటున్న గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, కమిషనర్ చేకూరి కీర్తి

**గుంటూరు నగరపాలక సంస్థ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్.క్యాప్) చేపట్టిన స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లో గుంటూరు నగరానికి జాతీయస్థాయిలో 3వ ర్యాంక్ దక్కింది.దక్షిణ భారతదేశంలో కేవలం గుంటూరు నగరానికే దక్కిన అవార్డును గురువారం కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్,మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్ చౌహాన్ చేతుల మీదుగా రూ.25లక్షల నగదు అవార్డు,జ్ఞాపిక,ప్రశంసా పత్రాన్ని నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు, కమిషనర్ చేకూరి కీర్తి అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఎన్విరాన్‌మెంట్,ఫారెస్ట్ మరియు క్లైమేట్ చేంజ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ చేపట్టిన స్వచ్ఛవాయు సర్వేక్షణ్ పోటీల్లో జాతీయస్థాయిలో 131నగరాలు పోటీపడ్డాయని,అందులో 10లక్షల లోపు జనాభా కేటగిరిలో గుంటూరు నగరానికి 3వ ర్యాంక్ దక్కిందన్నారు.దక్షిణభారతదేశంలో ఈ అవార్డు ఒక్క గుంటూరు నగరానికే దక్కడం గర్వకారణమన్నారు.జాతీయ కాలుష్య నియంత్రణ మండలి 131 నగరాల్లో స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ అంశాల్లో పరిశీలించి,2023-24 ఆర్థిక ఏడాదికి ఉత్తమ నగరాలను సిఫార్స్ చేసిందన్నారు.గతంలో కూడా సిటిజన్ పర్సెప్షన్ సర్వేలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్థానాన్ని గుంటూరు నగరపాలక సంస్థ సాధించిందన్నారు.గతంలో పారిశుద్ధ్య నిర్వహణపై స్థానిక ప్రజా ప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సంయుక్తంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని తెలిపారు.10లక్షల్లోపు జనాభా కేటగిరిలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన అమరావతి(మహారాష్ట్ర)కి రూ.75లక్షలు,మొరాదాబాద్(ఉత్తరప్రదేశ్)కు రూ.50లక్షలు,గుంటూరు నగరానికి రూ.25లక్షలు నగదు బహుమతులు అందాయని తెలిపారు.నగరానికి జాతీయస్థాయిలో ర్యాంక్ రావడంలో నగర ప్రజలు,ప్రజాప్రతినిధులు,అధికారుల కృషి ఉందని,ఈ అవార్డు జాతీయస్థాయిలో గుంటూరు ఖ్యాతి చాటడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి నగరపాలక సంస్థ తరుపున ప్రత్యేకాభినందనలు తెలుపుతున్నామన్నారు.

# 11న ఆచార్య నాగార్జున వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు7, ప్రభాతవార్త:** ఏఎన్‌యు 46, 47వ వ్యవస్థాపక దినోత్సవాల వేడుకలు ఈనెల 11న నిర్వహిస్తున్నట్లు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ వెల్లడించారు. ఈ వ్యవస్థాపక దినోత్సవంలో 11మంది చొప్పునవిశిష్ట వ్యక్తులను ఎంపిక చేసి ఏఎన్‌యు ప్రతిభా పురస్కారాలు అందించనున్నా మన్నారు. ఈమేరకు గురువారం ఆయా కమిటీ సభ్యులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఆగస్ట్ 29న నిర్వహించిన వర్సిటీ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించామని అందుకు అందరు ఎంతో కృషిచేశారన్నారు. ఆవిధంగానే వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను విజయవంతంగా చేయాలన్నారు. ప్రతీ ఒక్కరు తమవంతు బాధ్యతగా ఈ వేడుకలను దిగ్విజయం చేయాలని సూచించారు. ఈ సమీక్షలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, నూటా అధ్యక్షులు డాక్టర్ బి.నాగరాజు, సిడిసి డీన్ ఆచార్య కె.మధుబాబు, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణ బిజెపిలో జోడోయాత్రతో ఝలక్ మొదలైంది!

## - పాదయాత్రలో మాజీ ఎంపి పొన్నం,మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి

**హుస్నాబాద్,సెప్టెంబరు7,ప్రభాతవార** దేశసమైక్యత కోసం కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్ జోడోయాత్ర తెలంగాణ రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీలో ఝలక్ పుట్టించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్,హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలు వ్యాఖ్యానించారు.గురువారం నాడు హుస్నాబాద్ శాసనసభనియోజకవర్గ కేంద్రమైన హుస్నాబాద్ పట్టణకేంద్రంలో రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్రకు సంఘీభావంగా పాదయాత్ర నిర్వహించారు.పాదయాత్ర సందర్భంగా మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని ప్రజాస్వామిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజల మధ్య విద్వేశాలను కలిగిస్తుంటే ఈ దేశాన్ని రక్షించుకోవాలని ఐక్యమత్యంతో ప్రజలను చైతన్య వంతులను చేయానలి బిజెపికి వ్యతిరేకంగా నఫ్రత్ చోడో భారత్ జోడో అనే నినాదంతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్ర నేటికి సంవత్సరం అయిందని గుర్తు చేశారు.బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి ఆ పార్టీ వాట్సప్ యూనివర్సిటీ రాహుల్ గాంధీఅసమర్థునిగా చూపించే ప్రయత్నం చేస్తోందని రాహుల్ గాంధీ తండ్రి నాయనమ్మలు ఈ దేశం కోసం ప్రాణాలు అర్పిస్తే బిజెపి వారి చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.నరేంద్రమోడీ,అమిషా అనే ఇద్దరు గుజరాతీయులు ఆదానీ,అంబానీ అనే మరో ఇద్దరు గుజరాతీయులకు ఈ దేశాన్ని దోచిపెడుతున్నారని ఆరోపించారు.


హుస్నాబాద్ నియోజకవర్గకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ జోడోయాత్రకు సంఘీభావంగా పాదయాత్రలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

# జనప్రభంజనంలో సైకో జగన్ కొట్టుకుపోవడం ఖాయం

## మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**గుత్తి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా టిడిపికి వస్తున్న ఆదరణలో జన ప్రభంజనంలో సైకో జగన్ కొట్టుకపోవడం, వైకాపా తుడిచిపెట్టుకపోవడం ఖాయమని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జోస్యం చెప్పారు. యువగళం కాస్తా ప్రజాగళమైందన్నారు. అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో గురువారం బాబు గ్యారంటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం మేరకు భారీ బహిరంగసభ నిర్వహించారు. పట్టణ శివారు నుండి రాజీవ్‌సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంసకరపాలన సాగుతోందన్నారు. వైకాపా ఇసుకాసురులకు నిరసనగా ప్రజల కోసం ఇసుక సత్యాగ్రహాలు చేసే పరిస్థితి దాపురించిందన్నారు. జిల్లా రైతుల కోసం గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మించి హంద్రీనీవా జలాలను తమ ప్రభుత్వ హయాంలో తరలిస్తే ప్రస్తుత ప్రభుత్వం కేటాయించిన నీటిని విడుదల చేయడంలో విఫలమైందని విమర్శించారు. డీజల్ ధర అధికంగా వుండడంతో ఆటో డ్రైవర్లు సగటున ఏడాదికి 20 వేల రూపాయల చొప్పున ఐదేళ్లకు లక్ష రూపాయలు నష్టపోతున్నారన్నారు. అధ్వాన్నమైన రోడ్లతో ఆటోలు మరమ్మతుకు వాహనమిత్ర కింద ఇచ్చే పది వేలు ఏ మూలకు సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. 42 కోట్లు ఖర్చు పెట్టి కూతురును చూసేందుకు ప్రత్యేక విమానంలో వెళ్లిన నిరుపేద సిఎం జగనేనని ఎద్దేవా చేశారు. 173 కోట్లతో గుత్తి, పామిడిలకు మిడ్‌పెన్నార్ ప్రాజెక్ట్ తమ హయాంలో ప్రారంభిస్తే ఈ నాలుగేళ్ల పరిధిలో 25 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదని విమర్శించారు. అక్కడ ఆయన సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంపద సృష్టించి తద్వారా పేదలను లక్షాధికారులను చేస్తామని హామి ఇచ్చారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్నారు. తమ హయాంలో 16 లక్షల కోట్ల పెట్టుబడులు తెప్పించి 6 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించామని గుర్తు చేశారు. నూతన విద్యుత్ విధానాన్ని రూపొందిస్తామన్నారు. ఏడాదికి 3 సిలిండర్లు, మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం, పిల్లల చదువుకు 18 వేల చొప్పున, నిరుద్యోగులకు 3 వేల భృతి ఇస్తామన్నారు. గతంలో తాము ఇసుకను ఉచితంగా ఇస్తే ప్రస్తుతం వైకాపా నేతలు ఇసుకను దోచుకుంటున్నారని విమర్శించారు. జిల్లాలో ప్రతి చెరువుకు ప్రతి ఎకరాకు నీరు అందిస్తామన్నారు. 90 శాతం రాయితీతో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపడితే ప్రస్తుతం దానిని అటకెక్కించారన్నారు.

# సనాతన ధర్మంపై దాడి జరుగుతోంది

## - రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి



**అమరావతి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుతం సనాతన ధర్మంపై దాడి జరుగుతోందని, సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర భాజపా అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు..అన్ని ప్రాంతాల్లోకృష్ణాష్టమి వేడుకలను జరుపుకోవాలని, మన ప్రాంతంలో ఇలాంటి వేడుకలు జరగటం మన అందరి అదృష్టమని అన్నారు. గురువారం గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల సందర్భంగా రుక్మిణి శ్రీకృష్ణుల కళ్యాణాన్నిఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో పురందేశ్వరి పాల్గొన్నారు. అనంతరం భాజపా జాతీయ కార్యదర్శి సత్యకుమార్ మాట్లాడుతూ, ధర్మరక్షణ కోసం భగవంతుడు శ్రీకృష్ణుడు పాటుపడ్డారన్నారు. ధర్మరక్షణ కోసం ఎందరో అసురులను సంహరించారన్నారు. గతంలో దేశ వ్యతిరేక శక్తులు దేశాన్ని అంధకారంలోకి నెట్టాయని, రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన సాగుతోందని అన్నారు. అంతేకాకుండా ప్రశ్నించిన వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ప్రజల్లోచైతన్యం రావాల్సిన తరుణమన్నారు. ప్రజాకంటక పాటన సాగిస్తున్న వైకాపాను రాజకీయంగా సంహరించేందుకు ప్రజలు ముందుకు రావాలన్నారు. అభివృద్ధి పక్కనపెట్టి అవినీతిలో ఏపిని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. భారత్ అంటే నిరంతరం జ్ఞానం కోసం అన్వేషించటమని, పేరు మార్చటం ఏమీ నేరం కాదన్నారు. గతంలో చాలా దేశాలు మార్చాయన్నారు. భారత్ అనేది నిషేధించిన పదం కాదని చెప్పారు. కార్యక్రమలోభాజపా జిల్లా అధ్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ, రాష్ట్రమీడియా ఇన్‌చార్జి పాతూరి నాగభూషణం, సీనియర్‌నేతలు జూపూడి రంగరాజు, వనమా పూర్ణచంద్రరావు, యడ్లపాటి స్వరూపరాణి, పాలపాటి రవికుమార్, సురేష్ జైన్, రాచుమల్లు భాస్కర్, అప్పిశెట్టి రంగ, ఈదర శ్రీనివాసరెడ్డి, వనమా నరేంద్ర, పాండురంగ విఠల్, అనుమోలు ఏడుకొండు, కొక్కెర శ్రీనివాస్, వెలగలేటి గంగాధర్, ఏలూరి లక్ష్మి,దర్శనం శ్రీనివాస, జితేంద్ర గుప్తా, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయ ధ్వజస్తంభ ఉత్సవం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో సుమారు 3.80 కోట్ల వ్యయ అంచనాతో నిర్మించ తలపెట్టిన రాతి యాగశాల నిర్మాణానికి యనమలకుదురుకు చెందిన దాత, రాష్ట్ర ధార్మిక పరిషత్ సభ్యులు సంగా నరసింగారావు సహకారంతో ఉదయం 11.30 గంటల సుముహూర్తములో శంకుస్థాపన మహోత్సవం, శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ధ్వజస్థంభం ఏర్పాటు పనులు నిర్వహించడమైనది. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, దాత సంగా నరసింగారావు, నగర తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, ఏఈ పి.గురుప్రసాద్, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, చింకా శ్రీనివాసులు, చింతా సింహాచలం, నంబూరి రవి, బచ్చు మాధవీ కృష్ణ, ఆలయ ఈఈ'లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి మరియు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# 'ఐటి' అంటే చంద్రబాబే.. సైకో పాలన పోవాలి..సైకిల్ పాలన రావాలి

## -టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్


జగ్గయ్యపేటలో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటి పర్యటన చేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు.

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపే పట్టణంలోని ఐదవ వార్డులో గురువారం జరిగిన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాల్ ఇంటింటికి తిరిగి జగన్మోహనరెడ్డి ప్రజావ్యతిరేక విధానాల గురించి, చంద్రబాబు పరిపాలనాదక్షత గురించి అవగాహన కలిగిస్తూ ముందుకు సాగిపోయారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారన్నారు. రాష్ట్రాభివృద్ధి కూడా టిడిపి పరిపాలనతోనే సాధ్యమవుతుందని, ప్రజలు సంపూర్ణంగా మద్దతిస్తూ ముందుకు వస్తున్న పరిస్థితులు రాష్ట్రానికి మంచి జరిగే సూచనలు కన్పిస్తున్నాయని అన్నారు. 2014లో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు విశాఖను ఐటి హబ్‌గా ప్రకటించి ఐటి కంపెనీలను తీసుకువచ్చారన్నారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ అసమర్థత కారణంగా ఐటి కంపెనీలు అన్నీ వెళ్ళిపోయాయని విమర్శించారు. ఆంధ్రా ప్రాంత ఐటి నిపుణులు అందరూ హైదరాబాద్, బెంగ్లూర్ వంటి నగరాలకు వెళ్ళి ఉద్యోగాలుచేసే పరిస్థితి వచ్చిందన్నారు. 2024లో తిరిగి టిడిపి అధికారంలోకి తీసుకురావటం ద్వారా మాత్రమే చంద్రబాబు మన రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురాగలరన్నారు. నారా లోకేష్ ఈరాష్ట్ర యువతకు ఉజ్వల భవిష్యత్‌ను కల్పించగలరని ధీమా వ్యక్తంచేశారు. కాగా కార్యక్రమంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ టోర్నీలో ఏపి-విఐటి కి స్వర్ణం



**మంగళగిరి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ఇంటర్ యూనివర్సిటీ ఇన్విటేషన్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో విఐటి-ఏపి విశ్వవిద్యాలయ పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు బంగారు పతకాన్ని కైవశం చేసుకుంది.జాతీయ క్రీడా దినోత్సవం సందరభంగా ఆగస్టు 29న నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ ఇన్విటేషనల్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో విఐటి ఏపి విశ్వవిద్యాలయ పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు విజేతగా నిలిచింది.విజ్ఞాన్ యూనివరిస్సిటీ నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ ఇన్విటేషనల్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో విఐటి-ఏపి విశ్వ విద్యాలయ పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు కెఎల్ యూనివర్సిటీ, ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ,ఎంబి యూనివర్సిటీ, విజ్ఞాన్ యూనివర్సిటి,విజ్ఞాన్ లారాలను ఓడించి 11మంది క్రీడాకారుల జట్టు బంగారు పతకాలు,సర్టిఫికేట్‌లతో ఛాంపియన్‌షిప్ ట్రోఫితో పాటు రూ.10వేల నగదు బహుమతి గెలుచుకొంది.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి విజేతలను అభినందించారు.

# జగ్గయ్యపేటలో ఎస్‌ఎఫ్‌ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సంఘర్షణ సైకిల్ యాత్ర దిగ్విజయంగా జరిగింది. విద్యారంగ అభివృద్ధిని కాంక్షిస్తూ పట్టణంలోని పలు హైస్కూళ్ళు, హాస్టళ్ళ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఎస్ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈసైకిల్ యాత్రను ఐద్వా జిల్లా నాయకురాలు సోమోజు నాగమణి ప్రారంభించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ సైకిల్ యాత్రను అడ్డుకుంటూ నిర్బంధించే చర్యలు తగవని సిపిఎం మండల కమిటి ఖండించింది. పోలీసుల తీరు ఏమాత్రం బాగాలేదని, శాంతియుతంగా జరుగుతున్న యాత్రలను అడ్డుకుంటూ సంఘర్షణ వాతావరణం సృష్టించటం విచిత్రంగా ఉందన్నారు.

# ఆళ్లగడ్డలో అర్థరాత్రి ఎన్‌ఐఏ అధికారులు సోదాలు

**నంద్యాల,సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో నేషనల్ ఇన్విస్టిగేషన్ ఏజెన్సీ(ఎన్ఐఏ) అధి కారుల సోదాలు కలకలం రేపాయి. జిల్లా పరిధిలోని ఆళ్లగడ్డ పట్టణంలో అర్థరాత్రి సోదాలు నిర్వహించారు. నాలుగు నెలల క్రితం నంద్యాలకు చెందిన యూనస్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇతనికి టెర్రరిస్టు గ్రూపులతో సంబంధాలు ఉన్నాయన్న కారణంతో యూసుఫ్‌ను అధికారులు అదుపులోకి తీసుకొని తరలించారు. అతన్ని పూర్తిగా పరిశీలించి తెలుసుకున్న సమాచారం మేరకు అతని భార్య బంధువులు ఆళ్లగడ్డ పట్టణంలో ఉన్నారని తెలుసుకున్నారు. పట్టణంలోని యూసుఫ్ అఫ్రిన్ ఇంట్లో సోదాలు నిర్వహించారు.

# అధికారం కోసం మతాల మధ్య చిచ్చు

## సిఎల్పీ నేత భట్టి విక్రమార్క
## ఆర్కేపురంలో కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర



కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, మధుయాష్కి గౌడ్

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ఓట్ల కోసం, అధికారం కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతుందని కాంగ్రెస్ సిఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర నిర్వహించి ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం సరూర్‌నగర్, ఆర్కెపురం డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్, రాజీవ్‌గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని భారతీయులందరూ తారతమ్య భేదాలు లేకుండా ఉండాలని కాంగ్రెస్ ఆకాంక్షిస్తుందన్నారు. దేశాన్ని ఐక్యం చేయడమే రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు. స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సరైన న్యాయం చేస్తుందన్నారు దేశంలోని వనరులు అందరికీ అందకుండా బహుళ జాతి సంస్థలకు ముట్ట చెబుతున్నారని ఆరోపించారు.

**బహుజనులకు కాంగ్రెస్ అండ: మధుయాష్కి**

టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల చెమట రక్తంతో గెలిచిన నాయకులు సొంత ప్రయోజనాల కోసం పార్టీ మారిన వారిని బొంద పెట్టాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం నిరుపేదల భూములు లాక్కుంటుందని, బహుజనులకు కాంగ్రెస్ అండగా నిలుస్తుంది అన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మోసగాడని కాంగ్రెస్ పార్టీని దగా చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మినీ తెలంగాణగా పేరు ఉన్న ఎల్బీనగర్ను డ్రగ్స్ నగర్‌గా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్బీనగర్లో భూకబ్జాదారుల ఆగడాలకు అంతులేకుండా పోయిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారి అవినీతి బట్టబయలు చేస్తామన్నారు. కర్ణాటక మాదిరిగానే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమన్నారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన ఎల్బీనగర్ మహేశ్వరం నియోజకవర్గాల ఎమ్మెల్యేలను ఈసారి ఎన్నికలలో ఓడించాలని అన్నారు. కెసిఆర్ దోపిడిని అరికట్టాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజక వర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాతనరసింహారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, యేలేటి అమరేందర్‌రెడ్డి, కొత్త మనోహర్‌రెడ్డి, ఎనుగు జంగారెడ్డి, బంగారు బాబు, బండి మధు, పున్న గణేశ్, కాకి ఈశ్వర్, సామిడి గోపాల్‌రెడ్డి, గట్ల రవీంద్ర, నల్లెంకి ధనరాజ్‌గౌడ్, తలాటి రమేష్, బొడ్డుపల్లి మహేందర్, జ్ఞానేశ్వర్‌యాదవ్, శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సుల్లో ఇక ఉచిత వైఫై

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే స్మార్ట్ ఫోన్ ప్రయాణీకులకు సంస్థ యాజమాన్యం శుభవార్త చెప్పింది. ఇక నుండి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా వైఫై సదుపాయం కల్పిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఆర్టీసీ ఎండి సజ్జనర్ బస్సుల్లో వైఫై సదుపాయం అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. టిఎస్ఆర్టీసీ పేరుతో ఉండే వైఫైకు టిఎస్ఆర్టీసీ123 పాస్‌వర్డ్‌గా ఉంటుందని ట్విట్టర్‌లో వెల్లడించారు.

## హిందీ ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో విద్యార్థిపై డిబార్ ఎత్తివేత

### హారీశ్ పరీక్షా ఫలితాలను ప్రకటించాలని హైకోర్టు తీర్పు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చిలో జరిగిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో హిందీ ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో విద్యార్థి హారీష్‌ను డీబార్ చేసిన విషయం తెలిసిందే. అయితే డీబార్ అంశంపై విద్యార్థి హైకోర్టును ఆశ్రయించగా.. విద్యార్థిని పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని అప్పుడే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. దీంతో విద్యార్థి పరీక్షలను రాశాడు. వరంగల్ జిల్లా కమలాపూర్ పరీక్ష కేంద్రంలో ఈ ఘటన జరిగింది. నప్రశ్నాపత్రం లీకేజీలో విద్యార్థిని బాధ్యున్ని చేస్తూ డీఈవో డీబార్ చేశారు. అనంతరం హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో హారీష్ పరీక్షలకు హాజరయ్యాడు. అయితే కేసు కోర్టులో ఉన్నందున విద్యార్థి పరీక్షలను రాసినప్పటికీ ఫలితాలను ప్రకటించకుండా విత్‌హెల్డ్‌లో పెట్టారు. దీంతో గురువారం కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. హారీష్ ఉన్న డీబార్ ఉత్తర్వులను కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. హైకోర్టు కేసును కొట్టివేస్తూ వెంటనే విద్యార్థి ఫలితాలను ప్రకటించాలని హైకోర్టు ఆదేశించింది.

## మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలి

### రాజ్యసభసభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా 21న నిర్వహించే చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ త్వరలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లు పెట్టాలని ప్రతిపాదించారని అయితే ఆ బిల్లులో బిసి, ఎస్సీ, ఎస్టీ మహిళలకు సబ్‌కోటా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 21న జాతీయ బిసి మహిళా సంఘం అధ్వర్యంలో నిర్వహించే నిరసన సభను మహిళలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బిసి మహిళా సంఘం జాతీయ కన్వీనర్‌గా జి.రమాదేవికి కృష్ణయ్య నియామకపత్రం అందజేశారు.

## ఖరీఫ్‌లో 521.27 లక్షల టన్నుల బియ్యం సేకరణ

### తెలంగాణ కోటా 50 లక్షల టన్నులు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ప్రస్తుత ఖరీఫ్ సీజనులో దేశ వ్యాప్తంగా సాగైన వరి పంట నుండి మొత్తంగా 521.27 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించాలని భారత ఆహార సంస్థ ఎఫ్‌సిఐ ప్రాధమికంగా నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణ నుండి 50 లక్షల టన్నులను సేకరించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్రంలో వానాకాలం సీజనులో సాగైన వరి ధాన్యాన్ని బియ్యం కింద మార్చి ఇవ్వనుంది. ఈ వానాకాలం సీజనులో తెలంగాణలో వరి ధాన్యం దిగుబడి పెరుగుతుందని, దీంతో 67 లక్షల టన్నులమే మేర బియ్యం సేకరించాలని రాష్ట్ర సర్కార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అయితే ఇందులో 50 లక్షల టన్నుల మేర బియ్యం తీసుకునేందుకు కేంద్రం అంగీకరించింది. మరోపక్క ఈ ఏడాది నిర్దేశించుకున్న 521.27 లక్షల టన్నుల సేకరణ లక్ష్యంలో పంజాబ్ రాష్ట్రం నుండి 122 లక్షల మెట్రిక్ టన్నులు, చత్తీస్‌గడ్ నుండి 61 లక్షల మెట్రిక్ టన్నులు, తెలంగాణ నుండి 50 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని నిర్ణయించుకుంది. అలాగే ఒడిశా నుండి 44.28 లక్షల మెట్రిక్ టన్నులు, ఉత్తరప్రదేశ్ నుండి 44 లక్షల మెట్రిక్ టన్నులు, హర్యానా నుండి 40 లక్షల మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్ నుండి 34 లక్షల మెట్రిక్ టన్నులు, బీహార్ నుండి 30 లక్షల మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్ నుండి 25 లక్షల మెట్రిక్ టన్నులు, పశ్చిమబెంగాల్ నుండి 24 లక్షల మెట్రిక్ టన్నులు, తమిళనాడు నుండి 15 లక్షల మెట్రిక్ టన్నుల మేర బియ్యాన్ని ఈ ఖరీఫ్ సీజనులో భారత ఆహార సంస్థ సేకరించనుంది.

## ముదిరాజ్‌లకు సీట్లు కేటాయించని బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి : ఎమ్మెల్యే ఈటల

**హైదరాబాద్ (కంటోన్మెంట్), సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** గజ్వేల్‌లో ముదిరాజ్ ఓట్లతో గెలిచిన కేసిఆర్, మదిరాజ్ తల్లిపాలు తాగిన అని చెప్పే కెసిఆర్ ముదిరాజ్‌లకు ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా ఇవ్వకుండా అవమానించారని, వచ్చే ఎన్నికల్లో కెసిఆర్‌కు తగిన గుణపాఠం చెప్పి కెసిఆర్‌ను గద్దె దించేందుకు ముదిరాజ్‌లంతా ఏకం కావాలని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలిపారు. గురువారం సికిందరాబాద్ జెబిఎస్ వద్ద నిర్వహించిన కొర్వి కృష్ణ స్వామి వేడుకలకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ముదిరాజ్ జాతిని ఐక్యం చేసిన మహనీయుడు కొర్వి కృష్ణస్వామి అన్నారు. మన హక్కుల కోసం సంఘటితంగా ఉద్యమించాలన్నారు. కృష్ణస్వామి అందించిన చైతన్యంతో జాతీయ ఐక్యత, పురోగతికి కృషి చేయాలన్నారు. బలహీన వర్గాలను, ముదిరాజ్ జాతిని అవమానిస్తున్న సిఎం కెసిఆర్‌కు ఈ ఎన్నికల్లో ముదిరాజ్‌ల సత్తా చూపిస్తామని హెచ్చరించారు.

## రికార్డు స్థాయిలో పెసల ధరలు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెసలకు రికార్డు స్థాయిలో ధరలు పలుకుతున్నాయి. రాష్ట్రంలోని సూర్యాపేట్ జిల్లా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డుకు 81 మంది రైతులు 204 క్వింటాళ్ల పెసలను అమ్మకానికి తీసుకొచ్చారు. అయితే ఇక్కడి వ్యాపారులు పోటీపడి మరీ వాటిని అధిక ధరలకు కొనుగోలు చేశారు. ఈ నేపధ్యంలో క్వింటా పెసలకు 9,039 రూపాయల చొప్పున ధర పలికింది. కనిష్ట ధర 8,019 రూపాయలు, మధ్య రకం ధర 8,589 రూపాయల చొప్పున రేట్లకు కొనుగోలు చేశారు. ఇంత అత్యధికంగా రావడం ఇదే ప్రధమమని రైతులు చెబుతున్నారు. గతంలో ఎన్నడూ ఇంత ధర రాలేదని వ్యవసాయ మార్కెట్ యార్డు అధికారులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దేశాన్ని విశ్వగురువుగా మార్చడమే ధ్యేయం

### బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి కె. లక్ష్మణ్
### ఇంటింటికి తిరుగుతూ మట్టి సేకరించిన నాయకులు

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** భారతదేశం కోసం అసువులు బాసిన అమరుల కోసం దేశం నలుమూలల నుంచి మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో అమృతవాటికను నిర్మించడానికి కార్యక్రమాన్ని చేపట్టామని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే.లక్ష్మణ్ పేర్కొన్నారు. మేరామిట్టి, మేరాదేశ్ స్వతంత్ర సమరయోధుల స్మృతివనం నిర్మాణంలో భాగంగా గురువారం రాత్రి మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్లో మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జి శ్రీరాములుయాదవ్, అసెంబ్లీ కన్వీనర్ ధీరజ్‌రెడ్డి ఆధ్వర్యంలో సరస్వతి దేవాలయంలో పూజలు నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మణ్ మాట్లాడుతూ దేశాన్ని అగ్రభాగాన నిలపడానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ విశ్వగురువు దిశగా దేశాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నారని అన్నారు.

ప్రపంచ నేతలు ప్రధాని మోడీని కొనియాడుతుంటే మన ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. దేశంలో రాష్ట్రంలో వారి కుటుంబాల కోసమే నాయకులు తాపత్రయ పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్యాంగాన్ని మారుస్తామని తమ చరిత్రను ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నాలు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. దేశం కోసం ప్రాంతం కోసం పాటుపడి ప్రాణాలర్పించిన వారి చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యతను బిజెపి తీసుకొని మేరీమిట్టి మేరీదేశ్ కార్యక్రమాన్ని పల్లె, పట్టణ ప్రాంతాలలో నిర్వహిస్తుందన్నారు.

సేకరించిన మట్టిని ఢిల్లీ రాజధానికి తీసుకువెళ్లి మరో 20 సంవత్సరాలు విశ్వగురువుగా దేశాన్ని ఆదర్శంగా నిలుపుతామన్నారు. ధర్మం, దేశం పట్ల దాడులను ఎదుర్కోవడానికి కులం, మతం పేరిట జరుగుతున్న వాటిని ఎదుర్కోవటానికి దేశ ప్రజలు అప్రమత్తం కావాలన్నారు. 100 కోట్ల మంది దేశ ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే మతోన్మాదుల పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. అప్పటి నిజాం భారతదేశంలో తెలంగాణను విలీనం కావాలని కోరితే మొండికేశారని అనేకమంది పోరాటయోధుల ఫలితంగా తెలంగాణ సహకారమైందని, అనేకమంది అసువులు భాషారని వారి చరిత్రను భావితరాలకు అందించాలన్నారు.



మట్టిని సేకరిస్తున్న బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి కె.లక్ష్మణ్, శ్రీరాములుయాదవ్, ధీరజ్‌రెడ్డి

దేశం కోసం, ప్రాంతం కోసం పోరాటం చేసిన పలువురిని ఈ సందర్భంగా భారీ గజమాలలు వేసి, శాలువాతో సత్కరించారు. డప్పు వాయిద్యాలు ఆటపాటల మధ్య వేలాదిమంది బిజెపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి, ఆర్కేపురం కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, బాణాల ప్రవీణ్‌కుమార్, సిద్దుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ అభివృద్ధి

### వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పధకానికి నిర్ణయం

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు గాను వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పధకాన్ని అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ పధకంలో భాగంగా మూలధన వ్యయంలో 40 శాతం వరకూ ఆర్థిక సహాయాన్ని వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ రూపంలో బడ్జెటరీ సపోర్టుగా అందచేయనుంది. తద్వారా 4000 మెగావాట్లు పర్ అవర్‌తో కూడిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను 2030-31 నాటాకి అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు దీనికి సంబంధించి మంత్రివర్గ ఉప సంఘం సైతం గ్రీన్‌సిగ్గ్ ఇచ్చినట్లు తెలిపింది. తద్వారా బ్యాటరీ నిల్వ వ్యవస్థలకు అయ్యే వ్యయాన్ని తగ్గించడంతో పాటు, వాటి లాభదాయకతను పెంచుతుందని వెల్లడించింది.

ప్రధానంగా సౌర, పవన విద్యుత్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవడం కోసం రూపొందించిన ఈ పథకం ద్వారా వినియోగదారులకు తక్కువ ఖర్చుతో కూడిన విద్యుత్‌ను అందచేయడమే ధ్యేయమని వివరించింది. ఇందుకు 3,760 కోట్ల రూపాయల మేరకు బడ్జెటరీ సపోర్టు సహా 9,400 కోట్ల రూపాయల ప్రారంభ పెట్టుబడితో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృ చేయనున్నట్లు పేర్కొంది.

## నిషేధిత ఇ-సిగరెట్లు విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

### రూ. 3 లక్షల విలువైన సరకు స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** నగరంలో అక్రమంగా నిషేధిత ఇ-సిగరెట్లు విక్రయిస్తున్న ఇద్దరు విద్యార్థులను అరెస్టుచేసి వారి నుంచి 22 ఇ-సిగరేట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరిని విచారించగా విస్తుపోయే విషయాలు బయటకు వచ్చాయి. వాట్సాప్‌లలో ఆర్డర్‌లు పెట్టి, కొరియర్ సంస్థల ద్వారా సిగరెట్లను తెప్పించుకొని నగరంలో విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు విక్రయిస్తున్నారు. రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని బేగంపేటకు చెందిన భారతం రాధా మాధవ్(19) శంకర్‌పల్లిలోని ఐబిఎస్ కళాశాలలో చదువుకుంటున్నాడు. మాధవ్ గతంలో ఇ-సిగరేట్‌ను ఆన్‌లైన్‌లో కొనుగోలుచేసి దాన్నే వ్యాపారంగా మల్చుకున్నాడు. కోల్‌కతాకు చెందిన దీపక్, యష్, ముంబయికి చెందిన తేజ్‌లకు వాట్సాప్‌లో ఆర్డర్‌లు పెడుతుండగా, వారు కొరియర్ సంస్థల ద్వారా మాధవ్‌కు ఇ-సిగరేట్లను పంపిస్తున్నారు. వాటిని నగరంలోని పంజాగుట్ట ఆమ్టీ కళాశాల, శంకర్‌పల్లి ఇక్ఫాయ్ కళాశాల, బాచుపల్లి మహీంద్రా కళాశాల, కొండాపూర్ సంస్కృతి కళాశాల, షేక్‌పేట అకాశ్ ఇనిస్టిట్యూట్, పటాన్‌చెరు గీతం కళాశాల విద్యార్థులతో కలిపి మొత్తం 63 మందికి విక్రయించాడు. మాధవ్ వద్ద ఇ-సిగరేట్లను కొనుగోలు చేసిన పంజాగుట్ట ఆమ్టీ బిజినెస్ స్కూల్‌కు చెందిన విద్యార్థి అచ్యుత గౌతంరాకేశ్(21) సైతం ఇ-సిగరెట్లను పలువురికి విక్రయించసాగాడు. మాధవ్ ద్వారా దీపక్, యష్, తేజలను సంప్రదించి భారీఎత్తున ఇ-సిగరేట్లను తెప్పించి నగరంలోని 71మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, విద్యార్థులకు విక్రయించాడు. ఇ-సిగరేట్ల వ్యాపారంపై విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్ఓటి మాదాపూర్ పోలీసులు, రాయదుర్గం పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మాధవ్, రాకేశ్‌లు పట్టుబడగా, వారి నుంచి 3లక్షల విలువైన 22 ఇ-సిగరేట్లను స్వాధీనం చేసుకున్నారు. వీరికి ఇ-సిగరెట్లను సరఫరా చేసిన దీపక్, యష్, తేజలు పరా రీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## అక్టోబరు 28 నుండి 30 వరకూ సంత్ నిరంకారీ 76వ వార్షికోత్సవం



**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** సంత్ నిరంకారీ మిషన్ 76వ వార్షికోత్సం అక్టోబరు 28 నుండి 30వ తేదీ వరకూ జరుగనుంది. వార్షికోత్సవ సమయాగం ఇతివృత్తం ది పీస్ ఇన్ ది ఇయర్స్ ద్వారా పూర్తవు తుందని పేర్కొంది. దేశ, విదేశాల్లోని స్పీకర్లు, పాటల రచయితలు, కవులు, ప్రముఖులు తమ అభిప్రయాలను వెల్లడించనున్నారు. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం ఒక ప్రకటనలో సార్వత్రిక సోదర భావం ప్రత్యేకత ఇందులో కన్పిస్తుందని తెలిపింది. ఈ అధ్యాత్మిక కార్యక్రమంలో సద్గురు మాతా సుదిక్ష జీ మహారాజ్ నేతృత్వంలో లక్షల మంది భక్తులు పాల్గొంటారు. దేశంతో పాటు, విదేశాల్లో సైతం ఈ పవిత్రమైన శాంతి సాధనలో పాల్గొంటారు. మాతాజీ పుణ్య దర్శనం, సద్గురు ఆశీస్తులు తీసుకుంటారని వెల్లడించింది. ఆ ఆధ్యాత్మిక సమావేశాల్లో సత్యం, ప్రేమ, దైవిక సందేశాన్ని తెలియచేయడమే ప్రధాన ఉద్దేశ్యం. ఇది ప్రపంచ వ్యాప్తంగా సమానత్వం, సామరస్యం, ప్రేమ తత్వాన్ని బోధిస్తుంది. ప్రస్తుత కాలంలో ఆధ్యాత్మిక అవగాహన ఎంతో అవసరం. ఇదే సమయంలో వివిధ కవులు, స్పీకర్లు, రచయితలు వివిధ ప్రాంతీయ భాషలు, వారి సంప్రదాయ భాషల్లో తమ సందేశాలను ఇస్తారు. 1948లో పహార్ గంజ్‌లో సంత్ నిరంకారి మిషన్ మొదటి వార్షికోత్సవం జరిగింది. సహనం, వినియం వంటి మానవ విలువల బోధనల బ్రహ్మజ్ఞానాన్ని వ్యాప్తి చేయడంలో హార్దేవ్ సింగ్ ముఖ్య పాత్ర పోషించారు. కాగా అంతర్జాతీయ స్థాయిలో సంత్ మిషన్ సుమారుగా 3,485 ప్రాంతాల్లో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా శాఖల ద్వారా ప్రజలకు ఆధ్యాత్మికంగా దారి చూపే ప్రయత్నాలు జరుగుతున్నాయని సంత్ నిరంకారీ మిషన్ వెల్లడించింది.

## ఐ సెట్ కౌన్సెలింగ్‌కు 16,716 మంది దరఖాస్తు

### నేటి నుంచి 12 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్
### 13 వరకు వెబ్‌ఆప్షన్లు.. 17న సీట్ల కేటాయింపు
### సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఐసెట్-2023 కౌన్సెలింగ్‌కు సంబంధించి ఇప్పటి వరకు 16,716 మంది దరఖాస్తు చేసుకున్నారు. కౌన్సెలింగ్‌కు సంబంధించి ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవడం బుధవారం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ నెల 11 వరకు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ ప్రకటించారు. నేటి(శుక్రవారం) నుంచి 12 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు చేపట్టనున్నారు. వెబ్ ఆప్షన్లకు నేటి(సెప్టెంబర్ 8) నుంచి 13 వరకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి సెప్టెంబర్ 17న సీట్ల కేటాయింపు చేయనున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఎంబీఏ కాలేజీలు 27 ఉండగా వాటిలో 1735 సీట్లు ఉన్నాయి. ఇక ప్రైవేటు కాలేజీలు 218 ఉండగా వాటిలో కన్వీనర్ కోటా సీట్లు 21,108 సీట్లు ఉన్నాయి. మొత్తంగా 245 కాలేజీల్లో 22,843 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. ఇక ఎంసీఏ కాలేజీలకు సంబంధించి 16 ప్రభుత్వ ఎంసీఏ కాలేజీల్లో 990 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక 31 ప్రైవేటు ఎంసీఏ కాలేజీల్లో 2052 సీట్లు కన్వీనక్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. మొత్తంగా 47 ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 3042 ఎంసీఏ సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయని అధికారులు ప్రకటించారు.

## నిర్మాణంలో ఉన్న భవనం గోడకూలి ముగ్గురు కూలీలు మృతి

● మరో ఇద్దరికి తీవ్రగాయాలు

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** భవనం ఆరవ అంతస్తులో పని చేస్తుండగా ఒక్కసారిగా గోడ కూలిపోవడంతో ముగ్గురు కూలీలు కిందపడి మృతి చెందిన సంఘటన కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని అడ్డగుట్ట సొసైటీలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అడ్డగుట్ట సర్వే నెంబర్ 176పి, 177పి, 182పిలోని 668 చదరపు గజాలలో దాసరి సంతోష్, దాసరి శ్రీరామ్ అనే వ్యక్తులు ఐదు అంతస్తుల అనుమతి తీసుకొని, అదనంగా మరో అంతస్తు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారు. గురువారం ఉదయం భవనం ఐదవ అంతస్తుపై కూలీలు పనిచేస్తూ పిట్టగోడ నిర్మిస్తున్నారు. ఒక్కసారిగా పిట్టగోడ కూలిపోవడంతో అదే అంతస్తులో సెంట్రింగ్ పని చేస్తున్న కూలీలపూ పడింది. గోవా కట్టెలపై పని చేస్తుండగా ప్రమాదం సంభవించి కూలడంతో పై నుండి ఐదుగురు కూలీలు కిందపడ్డారు. అందులో ముగ్గురు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికీ తీవ్రగాయాలు అవ్వటంతో, వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. కూలీలుగా పని చేస్తున్న వారంతా కూడా ఒడిసా రాష్ట్రానికి చెందిన వారని, వారిలో సాన్య వదనాయక్ (21), సామా బదనాయక్ (22), సానియా బదనాయక్ (20)లు మృతి చెందారని, బిదా బదనాయక్, బిస్రం బదనాయక్‌లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతిచెందిన వారి బంధువులకు పోలీసులు ఒడిస్సాకు ఫోన్ చేసి వివరాలు అందించినట్లు తెలిపారు.



నిర్మాణంలో ఉన్న భవనం గోడ కూలిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

సంఘటన జరిగిన సమయంలో ఒక్కసారిగా గోడకూలిన శబ్దం రావడంతో స్థానికులు భయభ్రాంతులకు గురైనట్లు తెలిపారు. నిర్మాణ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోక పోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## త్వరలో నిజామాబాద్‌కు పసుపు బోర్డు!

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** దశాబ్దాల రైతుల కల అయిన పసుపు బోర్డు నిజామాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలియవచ్చింది. వచ్చే నెలలో ఈ పసుపు బోర్డును ఏర్పాటు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించి అక్టోబరు నెలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటన నేపధ్యంలో అదే సమయంలో పసుపు బోర్డును ప్రారంభించే అవకాశం ఉందని కేంద్ర మంత్రిత్వ శాఖ ద్వారా తెలుస్తోంది. ఈనెల 17న ప్రకటన చేయడంతో పాటు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో దీనికి సంబంధించి బిల్లు పెట్టే అవకాశం ఉందని సమాచారం. కాగా గత కొన్ని సంవత్సరాలుగా నిజామాబాద్‌లో పసుపు బోర్డు గూర్చి రైతులు పోరాటం చేస్తునే ఉన్నారు. అయితే పసుపు బోర్డు ఏర్పాటు విషయమై కేంద్రం ఇంత వరకూ అంతగా సుముఖత కనపరచ లేదు. బిజెపి ఎంపీ ధర్మపురి అర్వింద్ సైతం తాను ఎన్నికైతే పసుపు బోర్డును తీసుకొస్తానని బాండు పేపరుపై మరీ రైతులకు రాసిచ్చినా, దాన్ని ఇంతవరకూ నెరవేర్చ లేకపోయారనే అపవాదు ఉంది.




# వన్డే ప్రపంచకప్‌కు మరో నాలుగు లక్షల టికెట్లు

## క్రికెట్ ఫ్యాన్స్‌కు బిసిసిఐ గుడ్‌న్యూస్

**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌లనుమైదానంలో వీక్షించాలనుకునే ఫ్యాన్స్‌కు మలిదశలో నాలుగు లక్షల టికెట్లను విక్రయించనున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. ఫ్యాన్స్ ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్‌చేసుకునేందుకు గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రపంచకప్ టికెట్లకు డిమాండ్ ఎక్కువగా ఉందని బిసిసిఐ తన ప్రకటనలో వివరించింది. పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా మరో నాలుగు లక్షల టికెట్లను విక్రయించనున్నట్లుప్రకటించింది. బుక్‌మైషోద్వారా ఆన్‌లైన్‌లో వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్‌ల టికెట్లను బుక్‌చేసుకోవచ్చు. తాజాగా బిసిసిఐ విడుదలచేసిన నాలుగు లక్షల టికెట్లు ఈనెల 8వ తేదీ అంటేశుక్రవారం రాత్రినుంచి అందుబాటులో ఉంటాయి. ఇందులో అన్ని మ్యాచ్‌ల టికెట్లు కూడా ఉంటాయి. రెండోదశ టికెట్‌బుకింగ్‌మాత్రమే. ఈ ప్రక్రియ ముగిసాక మూడోదశ టికెట్ బుకింగ్‌కూడా ఉంది. అది ఎప్పుడనేది త్వరలోనే తెలియజేస్తామని బిసిసిఐ తెలిపింది. టికెట్లు కావాలనుకునేవారు వెబ్‌సైట్‌లోకి వెళ్లి కొనుగోలుచేయాలి. అయితే ఈ టికెట్ల అమ్మకం తీరుపై ఫ్యాన్స్ అసహనంతో ఉన్నారు. భారత్ పాక్ టిక్ట్ ధరలు రూ.57 లక్షలుగా ఉందని సోషల్‌మీడియాలో ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తున్నారు. ఈబారీ రేట్లతో మ్యాచ్ ఎలా చూస్తారని ప్రశ్నిస్తున్నారు. దీనితో మ్యాచ్‌లు నిర్వహిస్తున్న రాష్ట్రాల సంఘాలతో బిసిసిఐ సమావేశం అయింది. అందువల్లనే నాలుగు లక్షల టికెట్లు అమ్మకానికి ఉంచుతున్నట్లు ప్రకటించింది. అక్టోబరు ఐదవ తేదీ వన్డే ప్రపంచకప్ ప్రారంభం అవుతుంది. న్యూజిలాండ్, ఇంగ్లండ్‌మధ్య తొలి మ్యాచ్‌జరగనుంది. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌లో భారత జట్టు తన ప్రస్థానాన్ని ప్రారంభించనుంది. అక్టోబరు 14న భారత్ పాక్‌పోరు జరగనుంది. మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్‌నవంబరు 19వ తేదీ అహ్మదాబాద్‌లోని మోడీస్టేడియంలోజరుగుతుంది.




# అల్కరాజ్ మ్యాచ్‌లోప్రేక్షకుడిగా ఎంఎస్‌ధోనీ

**న్యూయార్క్:** గ్రాండ్‌స్లామ్ టోర్నీ యుఎస్ ఓపెన్‌లో టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ సందడిచేసాడు. వరల్డ్‌నంబర్‌వన్ కార్లోస్ అల్కరాజ్ క్వార్టర్‌ఫైనల్‌మ్యాచ్‌కు ధోనీ తన స్నేహితులతోకలిసి హాజరయ్యాడు. ఓసాధారణ ప్రేక్షకుడిగా మ్యాచ్‌ను వీక్షించాడు. ఆటమధ్యలో అల్కరాజ్ కాసేపు విశ్రాంతి తీసుకుని డ్రింక్స్ తాగుతుండగా ఆతని వెనుకవైపు ప్రేక్షకుల సీట్లలోకూర్చుని ఉన్న ధోనీ తన ఫ్రెండ్స్‌తో ముచ్చటిస్తూ కనిపించాడు. కాగాగురువారం జరిగినపురుషుల క్వార్టర్‌ఫైనల్‌లో టాప్‌సీడ్ అల్కలరాజ్ 6-3, 6-2, 6-4 తేడాతో 12వ సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌ను ఓడించాడు. ఈ విజయంతో సెమీఫైనల్‌లోకి వెళ్లాడు. 2.30 గంటలపాటుజరిగిన ఈపోరులో అల్కరాజ్ ఆరంభంనుంచే ఆధిపత్యం చెలాయించాడు. గత ఏడాది యుఎస్ ఓపెన్ టైటిల్ గెలిచిన అల్కరాజ్ ఈసారి అదేజోరును కొనసాగిస్తున్నాడు. అయితే ఈసారి ఆతనికి నొవాక్ జకోవిచ్‌నుంచి గట్టిపోటీ ఎదురవుతుంది. వ్యాక్సిన్ వేయించుకోని కారణంగా గత ఏడాది నొవాక్ జకోవిచ్‌ను ఈటోర్నీ ఆడేందుకు అనుమలతించలేదు. దానితో అల్కరాజ్ ఛాంపియన్‌గా వచ్చాడు. సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్‌కూడా సెమీఫైనల్‌చేరాడు. పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్‌లో జకోవిచ్ 2.35 గంటల్లో 6-1, 6-4,6-4తో తొమ్మిదో సీడ్ టేలర్ ఫ్రిట్జ్ అమెరికా ఆటగాడిపై గెలిచాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన దోనీ ఐపిఎల్‌మాత్రమే ఆడుతున్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్ సారధిగా కొనసాగుతున్నాడు. ఐపిఎల్ 2023లో చెన్నయి సూపర్‌కింగ్స్‌ను విజేతగా నిలిపాడు. అనంతరం మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుని కోలుకున్నాడు. ప్రస్తుతం తన ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో ఖాళీ సమయం ఎంజాయ్‌చేస్తున్నాడు.

# కాంస్యంతోనే టేబుల్ టెన్నిస్ టీమ్ సరి!

**ప్యాంగ్‌చియాంగ్(కొరియా):** ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషుల జట్టు కాంస్యంతో సరిపెట్టుకుంది. సెమీఫైనల్‌పోరులో తడబడిన భారత పురుషులజట్టు చైనీస్ తైపీ టీమ్‌చేతిలో ఓటమి పాలయింది. దీనితో మూడోస్థానానికే భారత జట్టు పరిమితం అయింది. మంచి స్టార్లు ఉన్నప్పటికీ యంగ్‌ప్లేయర్‌లకు కూడా ఈసారి టేబుల్‌టెన్నిస్ టీమ్‌లో చోటు లభించింది. దీనితో అంచనాలుకూడా పెరిగాయి. టీమ్‌లో శరత్‌కమల్, హర్మీద్‌దేశాయి, సాథియాన్ జ్ఞానశేఖరన్‌ముగ్గురూ ఓడిపోవడంతో చైనీస్ తైపీచేతిలో 3-0తో భారత జట్టు ఓటమి చవిచూసింది.
రెండు సెమీఫైనల్ మ్యాచ్‌ల్లో ఓడిన జట్లకు కాంస్య పతకాలను అందించారు. ఈమ్యాచ్‌లో కామన్‌వెల్త్‌గేమ్స్ ఛాంపియన్ శరత్‌కమల్ తొలిగేమ్ ఆడాడు. కానీచ ఐనా ప్లేయర్ చాంగ్‌చియువాన్‌చేతిలో 3-0తేడాతో శరత్ ఓడిపోయాడు. రెండోగేమ్‌లో సాథియాన్ జ్ఞానశేఖరన్‌కూడా అదే స్కోరు తేడాతో ఓడిపోయాడు. టోక్యో ఒలింపిక్స్ డబుల్స్‌లో కాంస్యం నెగ్గిన లిన్‌యూన్‌జూ ఓడించాడు. ఇక మూడో గేమ్‌లో హర్మీత్‌దేశాయి గట్టిపోటీ ఇచ్చినా కవాఓచెంగ్‌జూపై హర్మీత్ గెలవలేకపోయాడు. 3-1తేడాతో ఓటమి చెఓందాడు. చివరకు కాంస్యపతకంతోనే భారత టిటీ టీమ్ సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

# పాకిస్థాన్‌లో అపూర్వ ఆదరణ

## బిసిసిఐ చీఫ్ రోజర్ బిన్నీ



**అమృత్‌సర్:** పాకిస్తాన్‌క్రికెట్‌బోర్డు ఆహ్వానంమేరకు ఆదేశ పర్యటనలో లభిం చిన అప్యాయత, స్నేహపూర్వక ఆదరణ తమకు ఆనందం కలిగించిం దని బిసిసిఐ చీఫ్ రోజర్‌బిన్నీ అన్నాడు. రెండుదేశాలమధ్య క్రికెట్ వార ధిగా నిలుస్తుందని బిసిసిఐ ఉపాధ్య క్షుడు రాజీవ్‌శుక్లా ఆశాభావం వ్యక్తం చేసారు. పిసిబి ఆహ్వానంమేరకు ఆసి యాకప్ మ్యాచ్‌లు చూసేందుకువెళ్లిన బిన్నీ శుక్లా బుధవారం ఆటారి వాఘా సరిహద్దు ద్వారా భారత్‌కు తిరిగి వచ్చారు. ఇద్దరు బిసిసపిఐ కార్యవర్గ సభ్యులు పాక్‌లోపర్యటించడం గత 17 ఏళ్లలో ఇదే మొదటిసారి. పాక్‌లో మంచి ఆతిథ్యం లభించింది. వాళ్లు మమ్మల్ని ఎంతో బాగాచూసుకున్నారు. క్రికెట్‌మ్యాచ్‌లు చూడటం, వివిధ విషయాలు చర్చించడమే ప్రధాన అజెండా. మొత్తంగా ఇదొక మంచి పర్యటన అని రోజర్‌బిన్నీ అన్నాడు. పిసిబి మమ్మల్ని చాలాబాగాచూసుకుంది. భద్రత దుర్భేధ్యంగా ఉంది. ఏర్పాట్లుకూడా చక్కగా ఉన్నాయని శుక్లా చెప్పాడు.




# వన్డే ప్రపంచకప్‌కు నెదర్లాండ్స్ జట్టురెడీ

**న్యూఢిల్లీ:** వన్డేప్రపంచకప్ 2023 టోర్నీలో బరిలోకి దిగుతున్న నెదర్లాండ్స్ జట్టును ఆదేశక్రికెట్ బోర్డుప్రకటించింది. 15 మంది సభ్యులతోకూడిన జట్టు వివరాలు విడుదలచేసింది. మరో ఇద్దరు రిజర్వుప్లేయర్లుగా ఎంపికచేసింది. ఈజట్టులో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన అనిల్‌తేజ కూడా ఎంపికయ్యాడు. జట్టును వికెట్‌కీపర్‌కమ్ బ్యాటర్ స్కాట్ ఎడ్వర్డ్స్ డచ్ నడిపిస్తున్నాడు. జింబాబ్వే వేదికగాజరిగిన ప్రపంచకప్‌క్వాలిఫయర్స్‌లో నెదర్లాండ్స్ సంచలన విజయంతో మెగా టోర్నీకి అర్హత సాధించింది. అర్హత సాధించాలంటే స్కాట్‌లాండ్‌తో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో మంచి ప్రదర్శన చూపించిన నెదర్లాండ్స్ సంచలన విజయంతో ప్రపంచకప్ బెర్త్‌ను సొంతంచేసుకుంది. ఈమ్యాచ్‌లోనే వెస్టిండీస్‌పై సెంచరీబాది జట్టు విజయంలో కీలకపాత్రపోషించాడు. ఈ విజయంతో నెదర్లాండ్స్ అర్హత సాధించగా తొలిసారి వెస్టిండీస్ ప్రపంచకప్ బెర్త్ సాధించుకోలేకపోయింది. నెదర్లాండ్స్ తమ తొలిమ్యాచ్‌ను హైదరాబాద్‌లోని ఉప్పల్ వేదికగా పాకిస్థాన్‌తో ఆడుతుంది. నవంబరు 11న బెంగళూరు వేదికగా భారత్‌తో నెదర్లాండ్స్ పోటీపడుతుంది. ఇక జట్టులో స్కాట్ ఎడ్వర్డ్స్, కొలిన్ అకెర్మాన్, షరీజ్ అహ్మద్, వెస్లీ బారెసి, లోగాన్ వాన్‌బీక్,ఆర్యన్‌దత్, ఎస్ఎ ఎంజెల్స్‌బ్రెచ్, ర్యాన్‌క్లెయిన్, బాస్ డి లీడే, పాల్‌వాన్ మీకెరెన్, రోలోఫ్‌వాన్‌డెర్ మెర్వే, తేజ నిడమానూరు, మాక్స్ ఓ డాడ్, విక్రమ్‌సింగ్; సాకిబ్ జుల్ఫికర్‌లు ఉన్నారు.


# టీమిండియా హెడ్‌కోచ్‌పదవిపై ఆసక్తిలేదు!

## గుజరాత్ టైటాన్స్ కోచ్ ఆశిష్ నెహ్రా




**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో కోచ్‌గా ఎంట్రీ ఇచ్చిన టీమిండియా మాజీ పేసర్ ఆశిష్‌నెహ్రాతనకు హెడ్‌కోచ్‌పదవిపై ఆశల్లేవని ప్రకటించాడు. అరంగేట్రం సీజన్‌లోనే గుజరాత్‌టైటాన్స్‌ను విన్నర్‌గా నిలిపాడు.మలిప్రయత్నంలో కూడా నెహ్రా టీమ్ రన్నరప్‌గా నిలిచింది. నెహ్రూా కోచింగ్‌నైపుణ్యానికి ఫిదా అయిన హర్భజన్‌సింగ్ వంటి మాజీలు భవిష్యత్తులో టీమిండియా కోచింగ్ బాధ్యతలు ఇస్తే బావుటుందని అన్నా రు. ఇంగ్లండ్‌క్రికెట్ బోర్డు తరహాలోనే వేర్వేరు ఫార్మాట్లకు వేర్వేరు కోచ్‌లనునియమిస్తే ప్రయోజనకరమని సూచించారు. ఈక్రమంలో టీ20 ఫార్మాట్‌లో ద్రవిడ్‌కంటే ఎక్కువ అనుభవం ఉన్న నెహ్రాను పరిమిత ఓవర్లకోచ్‌గా నియమిం చాలని భజ్జీ గతంలో సూచించాడు. ఇపుడు వన్డే వరల్డ్‌కప్ తర్వాత టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌పదవీకాలం ముగుస్తుంది. ఈక్రమంలోనే నెహ్రాపేరు తెరపైకి వచ్చింది. అయితే నెహ్రా మాత్రం తన సన్నిహితులవద్ద తాను టీమిండియా హెడ్‌కోచ్‌పదవిపై ఆసక్తిగా లేనని చెప్పాడని తెలుస్తోంది. గుజరాత్ టైటాన్స్‌తో 2025వరకూ ఉన్న ఒప్పందం కారణంగా బిసిసిఐ పదవిని నెహ్రా తిరస్కరించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే వన్డే ప్రపంచకప్ తర్వాత ద్రవిడ్ పదవీకాలం ముగుస్తుంది. అయితే కోచ్‌గా ఆయన్నే కొనసాగిస్తారా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఈలోపు నెహ్రా పేరు అనూహ్యంగా తెరపైకి వచ్చింది.


# ఐఫోన్లు వాడకంపై చైనా బ్యాన్!




**చైనా, సెప్టెంబరు 7:** చైనా ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులు ఐఫోన్ల వాడకంపై పలు ఆంక్షలు విధించింది. ప్రభుత్వ ఉద్యోగులు ఆఫీస్ పనుల కోసం ఐఫోన్ వాడటంపై బ్యాన్ విధించింది. ఆఫీస్ పనుల కోసం ప్రభుత్వ ఉద్యోగులెవరూ ఐఫోన్లు వాడవద్దని ఆదేశాలు జారీచేసింది. ఐఫోన్లతో పాటు ఇతర విదేశీ బ్రాండ్లను ఆఫీస్ పనుల కోసం ఉపయోగించవద్దని, అంతే కాకుండా ఆఫీసులకు కూడా తీసుకురావొద్దంటూ నిషేధం అమల్లోకి తెచ్చింది. వచ్చే వారంలో ఆపిల్ ఈవెంట్ జరగనుంది. ఈ సందర్భంగా కొత్త ఐఫోన్లను విడుదల చేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో చైనా ఆంక్షలు అమల్లోకి తీసుకురావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. భద్రతాపరమైన కారణాల వల్ల చైనా ఐఫోన్లపై ఆంక్షలు విధించినట్లు చెబుతున్నారు. అయితే అమెరికాతో జరుగుతున్న వాణిజ్య యుద్ధంలో భాగంగానే చైనా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. ఇటీవల చైనాకు చెందిన టిక్‌టాక్, హువాయి ఫోన్లపై అమెరికా నిషేధం విధించింది. ఈ క్రమంలోనే ఐఫోన్ల వాడకంపై చైనా ఆంక్షలు విధిస్తున్నట్లు చెబుతున్నారు. చైనాలో ఆపిల్ ఐఫోన్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఇప్పుడు ఇలాంటి ఆంక్షలు విధించడం వల్ల ఐఫోన్ల వినియోగం తగ్గే అవకాశముందని, దీనివల్ల ఆపిల్ కంపెనీకి నష్టం జరుగుతుందని అంటున్నారు. ఇప్పటివరకు చైనా నిర్ణయంపై ఇంకా ఆపిల్ కంపెనీ స్పందించలేదు. మరికొంత మంది మాత్రం స్వదేశీ బ్రాండ్స్‌ను ప్రోత్సహించేందుకు చైనా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు.

# యుఎస్ ఉత్పత్తులపై అదనపు సుంకం ఎత్తివేత..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దాదాపు అరడజను అమెరికా ఉత్పత్తులపై భారత్ అదనపు సుంకాలను ఎత్తివేసింది. వీటిలో శెనగలు, ఉలవలు, ఆపిల్స్, వాల్ నట్స్, బాదం ఉన్నాయి. 2019లో భారత ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై అమెరికా టారిఫ్‌లను పెంచింది. దీనికి బదులుగా పలు ఉత్పత్తులపై భారత్ కూడా అదనపు సుంకాలు విధించింది. వాటిలో కొన్నింటికి తాజాగా మినహాయింపునిచ్చింది. జి20 శిఖరాగ్ర సదస్సుకు అగ్రరాజ్య అధ్యక్షుడు బైడెన్ హాజరుకానున్న విషయం విదితమే. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఈ నేపథ్యంలో భారత్ తాజా నిర్ణయానికి ప్రాధాన్యం ఏర్పడింది. ప్రధాని మోడీ జూన్‌లో అమెరికా పర్యటనకు వెళ్లిన విషయం విదితమే. ఆ సమయంలో దాదాపు ఆరు అంశాల్లో నెలకొన్న వాణిజ్య వివాదాలను పరిష్కరించుకునేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి. అందులో తాజాగా రద్దు చేసిన అదనపు సుంకాల అంశం కూడా ఉంది. మరోవైపు అమెరికా బాదం, వాల్‌నట్స్, శెనగలు, ఉలవలు, ఆపిళ్లు, వైద్య పరీక్షల రీఏజెంట్లు, బోరిక్ యాసిడ్‌పై విధించిన అదనపు సుంకాలను ఎత్తివేయనున్నామని జులైలో రాజ్యసభలో కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్ తెలిపారు. దీనివల్ల భారత్‌కు ఎలాంటి నష్టం ఉండబోదని స్పష్టం చేశారు. భారత్‌కు అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. 2022-23లో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సరుకుల వాణిజ్యం 128.8 బిలియన్ డాలర్లకు చేరింది.




# టిసిఎస్‌తో జెఎల్‌ఆర్ టైఅప్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశంలోని అతి పెద్ద సాఫ్ట్‌వేర్ సేవల సంస్థ టిసిఎస్ జాగ్వార్ ల్యాండ్ రోవర్ (జెఎల్‌ఆర్) డిజిటల్ యూనిట్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. జాగ్వార్ ల్యాండ్ రోవర్ టాటా మోటార్స్ అనుబంధ సంస్థ. అయితే ఆటోమేకర్‌కు వ్యూహాత్మక సాంకేతిక నిర్మాణాన్ని రూపొందించేందుకు సహాయపడడంతో తాజా డీల్ దోహదపడుతుందని కంపెనీ వెల్లడించింది. దీనికి ముందు దశాబ్దకాలంగా టిసిఎస్ జెఎల్‌ఆర్ మధ్య దీర్ఘకాలిక రిలేషన్ ఉంది. లగ్జరీ కార్ల తయారీ సంస్థను ఆప్టిమైజ్ చేయడంతో పాటు దాని వృద్ధి ఎజెండాను కొనసాగించడంలో ప్రస్తుత డీల్ సహాయపడుతుంది. రానున్న ఐదేళ్ల కోసం రూ.8,300 కోట్ల కొత్త భాగస్వామ్య డీల్ జరిగినట్లు టిసిఎస్ స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. కొత్త భాగస్వామ్యంలో భాగంగా టిసిఎస్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ అండ్ మెయింటెనెన్స్, ఎంటర్‌ప్రైజ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్, క్లౌడ్ మైగ్రేషన్, సైబర్ సెక్యూరిటీ, డేటా సర్వీసెస్‌లో విస్తృత శ్రేణి సేవలను అందించనుంది. ప్రధాన ఐటి కార్యకలాపాలను మార్చడానికి కొత్త సాంకేతికతలను ఉపయోగించడం ద్వారా సరఫరాదారులతో సినర్జీలు, ఆర్థిక వ్యవస్థలను మెరుగుపరచనుంది. తాజా భాగస్వామ్యం రాబోయే ఐదేళ్లలో జెఎల్‌ఆర్ కోసం గణనీయమైన పొదుపులను అందిస్తూ, భవిష్యత్తులో తిరిగి పెట్టుబడి పెట్టడానికి అవసరమైన ఉచిత నగదు ప్రవాహాన్ని అన్‌లాక్ చేస్తుందని తెలిపింది.


# మళ్లీ ఆధార్ ఉచిత అప్‌డేట్ గడువు పెంపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** ఆధార్ వెబ్‌సైట్‌లో డాక్యుమెంట్ వివరాలను ఉచితంగా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడిఎఐ) మరోసారి పొడిగించింది. సెప్టెంబరు 14తో ఈ గడువు ముగియాల్సి ఉండగా, మరో మూడు నెలలు గడువు పొడిగించింది. అంటే 2023 డిసెంబరు 14 వరకు ఉచితంగా ఆధార్ వివరాలను అప్‌డేట్ చేసుకోవచ్చు. గడువు తర్వాత ఆధార్ డాక్యుమెంట్లను అప్‌డేట్ చేసుకోవాలంటే ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. 'ఆధార్ పోర్టల్‌లో డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌డేట్ చేసుకొనేలా ప్రజలను ప్రోత్సహించే ఉద్దేశంతో గడువు పొడిగింపు నిర్ణయం తీసుకున్నాం. సెప్టెంబరు 14తో గడువు ముగియాల్సి ఉండగా, ప్రజల సానుకూల స్పందన వస్తుండడంతో గడువు పెంపు నిర్ణయం తీసుకున్నాం. మైఆధార్ పోర్టల్ ద్వారా 2023 డిసెంబరు 14 వరకు డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు' అని యుఐడిఎఐ ఆఫీసు మెమోరాండంలోపేర్కొంది. ఆధార్‌ను వివరాలు నమోదు చేసుకోవడంలో భాగంగా పేరు, జెండర్, పుట్టిన తేదీ, అడ్రస్ వివరాలను నిర్దేశిత గడువు వరకు ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. అలానే ఆధార్ తీసుకుని 10యేళ్లు పూర్తయిన వారూ తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేసుకోవాలని యుఐడిఎఐ సూచిస్తోంది. యుఐడిఎఐ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయినప్పుడు గడచిన పదేళ్లలో ఒక్కసారి కూడా వివరాలు అప్‌డేట్ చేయని వారు దీనిని వినియోగించుకోవాలని సూచిస్తోంది. ఐడెంటీప్రూఫ్, అడ్రస్ ప్రూఫ్ డాక్యుమెంట్లను అప్‌లోడ్‌చేయాల్సి ఉంటుంది.



# తొలిరోజే ఇన్వెస్టర్లకు రెట్టింపు రిటర్నులు

**ముంబై, సెప్టెంబరు 7:** మార్కెట్లో ప్రతిరోజూ ఐపిఒల సందడి కనిపిస్తోంది. అదే విధంగా గురువారం లిస్టింగ్ ద్వారా స్టాక్ ఎక్స్ఛేంజీల్లోకి అడుగుపెట్టిన సిపిఎస్ పేపర్స్ అద్భుతమైన లిస్టింగ్‌ను నమోదు చేసింది. కంపెనీ ఒక్కో షేరును రూ.185 రేటుకు విక్రయించగా, 148 శాతం ప్రీమియంతో ఒక్కో షేరు రూ.450 చొప్పున లిస్ట్ అయ్యాయి. దీంతో స్టాక్ ఎస్ఎంఇ కంపెనీల ప్లాట్‌ఫామ్ అయిన ఎన్ఎస్ఇ ఎమర్జ్‌లో జాబితా చేయబడింది. సిపిఎస్ పేపర్స్ అనేది స్త్రీ, పురుషులకు షేప్‌వేర్ తయారీ వ్యాపారంలో ఉంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.11.1 కోట్లను మార్కెట్ల నుంచి సమీకరించే ఉద్దేశ్యంతో వచ్చింది. ఆగస్టు 29 నుంచి 31 వరకు తెరవబడిన ఐపిఒ పూర్తిగా తాజా ఈక్విటీలను ఇష్యూ చేసింది. ఇందులో ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ లేదు. ఇన్వెస్టర్ల నుంచి బలమైన సబ్‌స్క్రిప్షన్ పొందడంతో సూపర్ ప్రీమియం రేటుకు మార్కెట్లో జాబితా చేయబడింది. ఐపిఒ మొత్తం 253.97 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఇది రిటైల్ విభాగంలో 301.03 సార్లు, ఇతర విభాగంలో 198.17 సార్లు దరఖాస్తులను పొందింది. ఐపిఒ ద్వారా వచ్చిన ఆదాయాన్ని కంపెనీ తన రిజిస్టర్డ్ ఆఫీసులో ఐటి సాఫ్ట్‌వేర్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి, ప్రస్తుత తయారీ సౌకర్యానికి అవసరమైన ప్లాంట్ అండ్ మెషినరీ అప్‌గ్రేడ్ చేయడానికి వినియోగించాలని నిర్ణయించింది. వాణిజ్య వాహన కొనుగోలు, సోలార్ ఎనర్జీ సిస్టమ్ కొనుగోలు కోసం తీసుకున్న ఖర్చులు, రుణాలను కంపెనీ పూర్తిగా లేదా పాక్షికంగా తిరిగి చెల్లింపుకు ఈ మొత్తాన్ని వినియోగించనుంది.




# ఎల్ అండ్‌టికి సౌదీ అరామ్‌కో భారీ ఆర్డర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** అతిపెద్దఇంజినీరింగ్, నిర్మాణ సంస్థ లార్సెన్ అండ్ టూబ్రో భారీ ఆర్డర్‌ను దక్కించుకుంది. సౌదీ అరామ్‌కో భాగస్వామ్యంలో గ్యాస్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కోసం కంపెనీ ఈ ఆర్డర్‌ను అందుకున్నట్లు పలు నివేదికలు వెల్లడించాయి. ఈ ఒప్పందం విలువ 2.9 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.24 వేల కోట్లు కావడం విశేషం. దీంతో పాటు గ్యాస్ కంప్రెషన్ యూనిట్ల నిర్మాణానికి కూడా మరో ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. దీని విలువ ఒక బిలియన్ డాలర్లు అంటే రూ.8,318 కోట్లు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఎల్‌అండ్‌టి సంస్థ గ్యాస్ ప్రాసెసింగ్ ప్లాంటుతో పాటు ప్రధాన ప్రాసెస్ యూనిట్లను నిర్మించనుంది. సౌదీ అరామ్‌కో ఆ దేశంలోని తూర్పు ప్రావిన్స్‌లో 110 బిలియన్ డాలర్ల విలువైన అతిపెద్ద జఫురా గ్యాస్ ప్రాజెక్టును చేపడుతున్న విషయం విదితమే. సౌదీ సున్నా ఉద్గారాల లక్ష్యాన్ని సాధించేందుకు ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే భారత్ నుంచి ఎల్‌అండ్‌టి సంస్థ రెండు ముఖ్యమైన యూనిట్ల నిర్మాణానికి ఆర్డర్లను పొందింది. ఈ ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణం 2025 నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అతిపెద్ద గ్యాస్ ప్రాజెక్టు కోసం ఆర్డర్ పొందిన నేపథ్యంలో ఎల్‌అండ్‌టి షేరు ధర గురువారం ట్రేడింగ్‌లో 4.29శాతం మేర పెరిగి రూ.2,847 వద్దకు చేరింది.

# వాణిజ్యం

## ఐదోరోజూ లాభాలే..

**ముంబై, సెప్టెంబరు 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా లాభాల్లోనే ముగిసాయి. దీంతో వరుసగా ఐదు రోజులుగా లాభాలను పంచుకున్నట్లయింది. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ, దేశీయ సూచీలు రాణిస్తుండడం విశేషం. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం వరకు తీవ్ర ఒడుదుడుకుల మధ్య రాణించాయి. క్రమంగా కొనుగోళ్ల అండతో ఇంట్రాడే గరిష్టాల వద్ద సూచీలు ట్రేడింగ్‌ను ముగించాయి. చివరికి సెన్సెక్స్ 385.04 పాయింట్లు లాభపడి 66,265.56 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 116 పాయింట్లు పెరిగి 19,727.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.22 వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్



మహీంద్రా, ఎస్‌బిఐ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, యాక్సిస్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐటిసి, నెస్లే ఇండియా, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. భారీ ఆర్డర్ లభించిన నేపథ్యంలో రెస్పాన్సివ్ ఇండస్ట్రీస్ షేర్లు గురువారం 17శాతం పెరిగాయి. చివరికి రూ.298 వద్ద నిలిచింది. కొచ్చిన షిప్‌యార్డ్ 20శాతంపెరిగి రూ.1,146వద్ద అప్పర్‌సర్క్యూట్‌కి చేరి రికార్డు గరిష్టానికి చేరింది. టైగర్ లాజిస్టిక్స్‌కు భారత్ ఎర్త్ మూవర్స్ నుంచి భారీ ఆర్డర్ లభించింది. దీంతో కంపెనీ షేరు గురువారం 8.43 శాతం పెరిగి రూ.391.05 వద్ద నిలిచింది. జమ్మూకశ్మీర్‌లో పర్యాటక, వ్యవసాయ, చిరు వ్యాపారాలు పుంజుకుంటున్న నేపథ్యంలో జెఅండ్‌కె బ్యాంకు షేరు రాణిస్తోంది. గత నెల రోజుల వ్యవధిలో ఈ షేరు 47శాతం పెరిగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.